ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 52 పేజీలు: 10+4 వెల: 6.50


ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పురస్కారం

ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు

5లో

## ● ఢిల్లీ లిక్కర్ స్కాం..

# కేజ్రీవాల్‌కు ఆరు రోజుల ఇడి కస్టడీ



శుక్రవారం న్యూఢిల్లీలో ఇడి కార్యాలయానికి కేజ్రీవాల్‌ను తరలిస్తున్న అధికారులు

### వెంటనే కార్యాలయానికి తరలింపు

### జైల్లో వున్నా నా జీవితం ప్రజలకే అంకితం: కేజ్రీవాల్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ నెల 28 వ తేదీ వరకు ఇడి కస్టడీ ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేసింది. కేజ్రీవాల్ కస్టడీ గురించి శుక్రవారం మధ్యాహ్నంనుంచి సాయంత్రం వరకు అటు ఇడి తరపు న్యాయవాదులు ఇటు కేజ్రీవాల్ తరపు న్యాయవాదుల మధ్య హోరా హోరీగా వాదనలు జరిగిన తరువాత రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో రౌస్ అవెన్యూ కోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే ఇడి అధికారులు కేజ్రీవాల్‌ను ఇడి ప్రధాన కార్యాలయానికి భారీ భద్రత మధ్య తరలించారు. మరోవైపు ఇడి కస్టడీలో వున్న కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా ఎక్కడ వున్నా తన జీవితం ప్రజలకే అంకితమని తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను శుక్రవారం మధ్యాహ్నం ఇడి అధికారులు భారీ బందోబస్తు మధ్య రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఇడి తరపు న్యాయవాదులు కేజ్రీవాల్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. లిక్కర్ స్కాం వంద కోట్ల రూపాయలకే పరిమితం కాలేదని, ఇది 600 కోట్ల రూపాయలకు మించి పోయిందని వారు కోర్టులో వాదించారు. ఈ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సౌత్ గ్రూప్ తరపున రాగా ఈ మొత్తం వ్యవహారం కేజివాల్ అండదండలతో నడిచిందని ఇడి తరపు న్యాయ వాదులు పేర్కొన్నారు. గత గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థు తరపున ఖర్చు చేసేందుకు వాడిన 45 కోట్ల రూపాయల సొమ్ము ఢిల్లీ లిక్కర్ నుంచి వచ్చినవేని వారు వాదించారు. దీనికి సంబంధించిన ఫోన్ సమాచారం తాలూకు రికార్డులు ఇడి వద్ద వున్నాయని, ఢిల్లీ లిక్కర్ పాలసీలో కేజ్రీవాల్ కీలక కుట్రదారుడుగా వున్నారని వారు వాదించారు. సౌత్ గ్రూప్ తరపున కొందరి నుంచి కేజ్రీవాల్ వంద కోట్ల రూపాయలను డిమాండ్ చేశారని ఇడి తరపున వాదించిన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. లిక్కర్ స్కాంలో ఇడి అధికారులపై ఆప్ అధినేత కేజ్రీవాల్ నిఘా వుంచి, వారి రాకపోకలపై వివరాలను ముందుగానే సేకరించినట్లు తమకు ఆధారాలు లభించాయని ఆయన కోర్టుకు విన్నవించారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ పాత్రపై ఇప్పటికే అరెస్టయిన నిందితులు అప్రూవర్లుగా మారి వాంగ్మూలం ఇచ్చారని, వీటన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే కోర్టు అనుమతితో ఆయన్ను అరెస్టు చేశామని, ఈ సందర్భంగా ఎక్కడా చట్టాన్ని ఉల్లంఘించలేదని, కేజ్రీవాల్ అరెస్టుపై కుటుంబ సభ్యులకు 28 పేజీలతో కూడిన రాతపూర్వక సమాచారం అందించామని అదన పు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కేజ్రీవాల్‌ను విచారించేందుకు వరుసగా తొమ్మిదిసార్లు సమన్లు జారీచేసినా విచారణకు రాలేదని, >>2



## సిఎం రేవంత్ టార్గెట్

# 14 ఎంపి సీట్లు

### పార్లమెంటు, అసెంబ్లీ, బూత్ స్థాయిల్లో సమన్వయ కమిటీలు

### మిగిలిన 8 స్థానాలకోసం కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి22:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లు టార్గెట్ వ్యూహ రచన చేస్తుంది. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లను గెలిచి తీరాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుని వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగా అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్యనేతలతో టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికలయ్యేంత వరకు ముఖ్యనేతలందరూ కలిసికట్టుగా బాధ్యతలను పంచుకోవాలని కార్యకర్తలకు వెన్నంటి ఉండాలని సిఎం సూచించారు. గతంలో విజయం తెచ్చిపెట్టిన మల్కాజ్‌గిరి ఎన్నికల మోడల్‌ను రాష్ట్రమంతటా అనుసరించాలని ఇప్పటికే పార్టీ ముఖ్యులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా ఒకటి,రెండు రోజుల్లోనే అన్ని నియోజకవర్గాల్లోనే సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ స్థాయి,అసెంబ్లీ,బూత్ స్థాయిల్లో మూడంచెలుగా పార్టీ సమన్వయ కమిటీలను నియమిస్తారు. పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కమిటీలో ఎఐసిసి పరిశీలకులతో పాటు అక్కడి పార్టీ ముఖ్యులు సభ్యులుగా ఉంటారు. ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుంటాయి. నియోజకవర్గ స్థాయి కమిటీల్లో ఎమ్మెల్యే లేదా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌తో,ప్రతి మండలం నుంచి ముఖ్యనేతలు ఉంటారు. బూత్ స్థాయి కమిటీల్లో ఆ పరిధిలోని చురుకైన పార్టీ సభ్యులకు ఐదుగురికి అవకాశం కల్పిస్తారు.

బూత్ కమిటీలో ఉండే అయిదుగురే ఈసారి ఎన్నికల్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తారు. ఈ ఎన్నికలకు వీరే సైనికులుగా నిలబడతారని సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. పార్టీ అభ్యర్థికి ఆ బూత్‌లో వచ్చిన ఓట్లసంఖ్య బూత్ కమిటీ సభ్యుల పనితీరుకు ప్రాతిపదికగా ఉంటుందని అన్నారు. బూత్ కమిటీల్లో ఉన్న సభ్యులకు భవిష్యత్తులో తగిన గుర్తింపు నిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ముఖ్య నేతలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. పనితీరును బట్టి త్వరలో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్దిదారుల ఎంపికను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వహించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే >>2

## ఎన్నికల పిటీషన్లపై వివరణ కోరుతూ ఆరుగురు ఎమ్మెల్యేలకు

# హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి22:** ఎన్నికల పిటీషన్లపై వివరణ ఇవ్వాలంటూ ఐదురుగు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గెలుపొందిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలంటూ హైకోర్టులో పిటీషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల ఆఫిడవిట్‌లో తప్పుడు సమాచారం దాఖలు చేశారని కొన్ని డబ్బులు పంచి ఓటర్లను ప్రలోభ పెట్టారని, చట్ట ప్రకారం నేరమని పిటీషన్ల తరఫున లాయర్లు పేర్కొన్నారు. ఎన్నికల పిటీషన్లపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎన్నికల అఫిడవిట్‌లో అవకతవకలు,ఓటర్లకు డబ్బులు పంచారన్న ఆరోపణలపై నోటీసులు ఇచ్చింది. నోటీసులు అందుకున్న వారిలో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు. వారితో పాటు ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు కూడా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యే ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన ఎన్నికల పిటీషన్లపై వివరణ ఇవ్వాలంటూ ఉన్నత న్యాయస్థానం వారిని ఆదేశించింది. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికల అఫిడవిట్‌ను సవాల్ చేస్తూ శ్రీనివాస్‌గౌడ్, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఎన్నికల అఫిడవిట్‌పై ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన పిటీషన్‌పై కోర్టు విచారణ చేపట్టింది.

శ్రీనివాస్‌రెడ్డి,మధుసూదన్‌రెడ్డికి నోటీసులు జారీ చేస్తూ విచారణ ఏప్రిల్ 19కి వాయిదా వేశారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి ఎన్నికల అఫిడవిట్‌పై ఆజ్మీరా శ్యాం,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అఫిడవిట్‌పై అజారుద్దీన్, నవీన్ యాదవ్, కూనంనేని సాంబశివరావు ఎన్నికల అఫిడవిట్‌పై నందులాల్ అగర్వాల్ దాఖలు చేసిన పిటీషన్లపై న్యాయ స్థానం విచారణ చేపట్టింది. కోవాలక్ష్మి, గోపీనాథ్,కూనంనేనిలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే నెల 16కి వాయిదా వేశారు. దానం నాగేందర్‌పై పోటీ చేసి ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఎన్నికల సమయంలో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ డబ్బులు పంచిపెట్టారని పిటీసనర్ తరఫు న్యాయవాది సుంకర నరేష్ కోర్టుకు తెలిపారు. డబ్బుల పంపకానికి సంబంధించి పలు పోలీస్ స్టేషన్లలో కేసులు కూడా నమోదు అయ్యాయని కోర్టుకు తెలిపారు. ప్రజాప్రాతినిధ్య >>2

## మేడిగడ్డపై విజిలెన్స్ డిజితో

# ఎన్‌డిఎస్‌ఎ కమిటీ భేటీ



### కాంట్రాక్టర్లు, అధికారులతో రాతపూర్వక సమాధాలు కోరిన చంద్రశేఖర్

### కాంట్రాక్టర్లకు 41, అధికారులకు 36 ప్రశ్నలు

### రెండు రోజుల్లో సమాధానాలు ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** మేడిగడ్డ ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ ఏర్పాటుచేసిన నిపుణుల కమిటిని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి రాజీవ్‌రతన్ శుక్రవారం కలిశారు. మూడు బ్యారేజిల ఒరిజనల్ డిజైన్లు సమర్పించలేమని అవి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల వద్ద ఉన్నాయని అశక్తత వ్యక్తం చేయడంతో ఎన్‌డిఎస్‌ఎ ఏర్పాటు చేసిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని నిపుణుల కమిటి రాజీవ్‌రతన్‌తో సమావేశం కావాల్సి వచ్చింది. మేడిగడ్డపై విజిలెన్స్ కమిటీ రూపొందించిన నివేదికను కూడా ఎన్‌డిఎస్‌ఎ అధికారులకు ఇచ్చారు. ఈ నివేదిక గతంలోనే తెలంగాణ ప్రభుత్వంకు విజిలెన్స్ అధికారులు ఇచ్చారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ఆనకట్టల విషయమై మూడోరోజు విచారణలో ఆనకట్టల డిజైన్ నిర్మాణం నాణ్యత నిర్వహణ అంశాలపై అధికారులకు 36 ప్రశ్నలతో ప్రశ్నావళిని అందజేసింది రెండు రోజుల్లో రాత పూర్వకంగా వాటిని అందజేయాలని ఆదేశించింది. అదే విధంగా గురువారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేష్ కాంట్రాక్టు ఏజెన్సీలతో మౌఖికంగా జవాబులు రాబట్టలేకపోవడంతో వారికి కూడా శుక్రవారం 41 ప్రశ్నలతో రూపొందించిన ప్రశ్నావళిని అందజేసి రాతపూర్వకంగా వివరణ కోరింది. ఇంజనీర్లు, నిర్మాణ సంస్థలు మౌఖికంగా ఇచ్చిన అస్పష్టసమాచారంతో రాష్ట్రస్థాయి ఆనకట్టభద్రత ప్రాధికార సంస్థ (ఎస్‌డిఎస్‌ఎ) అధికారులతో కూడా సమీక్ష శుక్రవారం సాయంత్రం వరకు కొనసాగించారు. ఎన్‌డిఎస్‌ఎ అధికారులు అక్కడ నుంచి రాజేంద్రనగర్‌లోని వాలంతరి,తెలంగాణ ఇంజనీర్ రిసెర్చ్ లాబరేటరీకి వెళ్ళి అక్కడ మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి తదుపరి కార్యచరణ ఎలా ఉండాలి మరమ్మతులు పునరుద్ధరణకు చేపట్టాల్సిన అంశాలను చర్చించారు. ఈ మూడు ప్రాజెక్టు కార్యాచరణ నమూనాలను కమిటి పరిశీలించింది.

కార్యచరణ నమూనాల కోసం అంచనాలు సామర్థ్యం తదితరాలను కమిటీ అధ్యయనం చేసింది. మేడిగడ్డతోపాటు అన్నారం సుందిళ్ల అనకట్టల నిర్మాణానికి సంబందించిన డిజైన్లు, నాణ్యత,నిర్వహణ అంశాలపై చంద్రశేఖర్ కమిటీ ప్రధానంగా దృష్టి సారించింది. ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ విభాగం నుంచి తొమ్మిది ముఖ్యమైన అంశాలపై రూపొందించిన ప్రశ్నావళిని కూడా అందజేసి సమాచారం రాతపూర్వకంగా స్వీకరించాడానికి నిర్ణయం తీసుకున్నారు. జలసౌధ ఆరవ అంతస్తులలో 2019 నుంచి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కు ఉత్పన్నమైన సమస్యలు తీసుకున్న చర్యలు చేపట్టిన తనిఖీలు స్పష్టంగా ఇవ్వాలని అందులో రూపొందించిన ప్రశ్నల సారంశం అని తెలిసింది, అన్నారం వద్ద లీకేజిని గుర్తించి కెమికల్ ట్రీట్‌మెంట్ చేసిన రీతిలో మేడిగడ్డ ఎందుకు >>2



ప్రవీణ్ కుమార్



వెంకట్రామిరెడ్డి

## బిఆర్ఎస్‌కు మరో ఇద్దరు

# ఎంపి అభ్యర్థులు

### నాగర్‌కర్నూల్-రిటైర్డ్ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

### మెదక్- ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి22:** లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ మరో ఇద్దరు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నూల్ ఎంపి అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్(రిటైర్డ్ ఐపిఎస్),మెదక్ లోక్‌సభ స్థానా నికి రిటైర్డ్ ఐఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి (ఎమ్మెల్సీ) పోటీ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే చేవెళ్ల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,వరంగల్ నుంచి డాక్టర్ కడియం కావ్య, జహీరాబాద్ నుంచి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్దన్, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్,పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత,మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మల్కాజ్‌గిరినుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటి వరకు 13 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది.

## మే 7 నుంచి 11 వరకు ఇఎపి సెట్-2024

### జూన్ 5, 6 తేదిల్లో ఐసెట్

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి


**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** దేశంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ తేదిల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. మే నెల 13న తెలంగాణతోపాటు ఎపిలోనూ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్న ఇఎపి సెట్-2024 తేదిల్లో స్వల్ప మార్పులు చేశారు. మొదట ప్రకటించినట్టుగా మే 9నుంచి 12 వరకు కాకుండా మే 7నుంచి 11వరకు నిర్వహిం చనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. అయితే గతంలో ప్రకటించినట్టుగా ముందుగా ఇంజనీరింగ్ పరీక్షలను కాకుండా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను నిర్వహించనున్నారు. మే 7,8 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను కూడా రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే ఇఎపి సెట్- >>2

## కాంగ్రెస్‌కు బిజెపి

# ఎంపి కంపెనీ విరాళం!

### రెండు విడతలుగా రూ. 45 కోట్ల బాండ్లు కొనుగోలు

**చెన్నై, మార్చి 21:** రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలపై నడుస్తున్న వివాదం వేళ బిజెపి రాజ్యసభ సభ్యుడు సిఎంరమేష్ కుటుంబ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. బిజెపి తరపున ఎంపిగా కొనసాగుతున్న సిఎం రమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకి రెండు విడతలుగా రూ.45 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను అందచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లో 1098 కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సున్నీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును ఇపిసి పద్ధతిలో కాంట్రాక్టు పొందిన వెంటనే ఐదు కోట్ల విలువైన బాండ్లను కొనుగోలుచేసింది. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజులముందే ఈ బాండ్లను కొనుగోలుచేసారని, తిరిగి మళ్లీ రెండునెలల తర్వాత 40 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను సిఎం రమేష్ కంపెనీ కాంగ్రెస్ పార్టీకోసం కొనుగోలుచేసిందని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన విరాళాల జాబితాలో తేలింది. హిమాచల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఎంపిగా బిజెపినుంచి కొనసాగుతున్నా ఆయన కంపెనీ పరంగా కాంగ్రెస్ పార్టీకి భారీ మొత్తం బాండ్లరూపంలో విరాళం ఇచ్చింది. రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేటు లిస్టెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగాపనిచేస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో 382 మెగావాట్ల సున్నీ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు కాంట్రాక్టు పొందినతర్వాతనే ఈ కంపెనీ బాండ్లరూపంలో విరాళాలిచ్చింది. ఉత్తరాఖండ్‌లో తపోవన్ విష్ణుగడ్ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు కాంట్రాక్టు పొందిన తర్వాతకూడా ఈ మొత్తం 45 కోట్ల రూపాయల బాండ్లను విరాళాలుగా ప్రకటించింది.



సిఎం రమేష్

జోషిమఠ్‌లో రోడ్లు, ఇళ్లు కూలిపోతున్న జోషిమఠ్‌కు ఈ ప్రాజెక్టు ప్రాంతం అతి సమీపంలోనే ఉంది. ఈప్రాంత వాసులు కొందరునిపుణులు ఈప్రాంతంలో భూగర్భ టన్నెలింగ్‌వల్ల పర్యావరణపరిస్థితులు దెబ్బతింటాయని హెచ్చరించారు. సున్నీ డామ్ కాంట్రాక్టు పొందిన తర్వాతనే ఆర్పీపీఎల్ కోటి రూపాయలు చొప్పున ఐదు బాండ్లను 2023 జనవరి 27వ తేదీ కొనుగోలుచేసింది. మరో విడతగా 40 బాండ్లను 40 కోట్లవిలువైన వాటిని 2023 ఏప్రిల్ 11వ తేదీ కొనుగోలుచేసింది. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కొనుగోళ్లు జరిగాయి. ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ గత ఏడాది జనవరి 4వ తేదీ 2614 కోట్ల విలువైన సున్నీ డామ్ ప్రాజెక్టును ఆమోదించింది. పదిరోజుల తర్వాత ఆర్పీపీఎల్‌కు ఈ డామ్‌కాంట్రాక్టు లభించింది. అయితే ఈకంపెనీ నిర్మాణం, మౌలిక >>2

## సుప్రీం కోర్టులో

# కవితకు చుక్కెదురు

### బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకే వెళ్లాలని సూచన

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు సుప్రీం కోర్టులో చుక్కెదురయ్యింది. ఈ కేసులో తనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలన్న కవిత పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించడంతో పాటు దీనిపై ట్రయల్ కోర్టులోనే తేల్చుకోవాలని పేర్కొంది. ఇదే విషయమై సుప్రీం కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్‌కు కూడా నోటీసులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో అరెస్టయిన కవితకు సుప్రీం కోర్టులోనూ ఊరట లభించలేదు. తన అ రెస్టు అక్రమమని కవిత దాఖలు చేసిన పిటిషన్ శుక్రవారం నాడు సుప్రీం ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. కవిత కేసులో ఈడీ అధికారులు అన్ని చట్టాలను ఉల్ల ంఘించారని, అన్ని నియమాలను తుంగలో తొక్కారని ఆమె తరపు న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. ఈ కేసులో కవితను ఒకసారి సాక్షిగా, మరోసారి నిందితు రాలిగా పిలిచారని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. లిక్కర్ స్కాంలో కవితకు వ్యతిరేకంగా ఒక బలమైన సాక్ష్యం కూడా లేదని సిబిల్ వాదించారు, ఒక అప్రూవర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగానే ఈ కేసు విచారణ సాగుతోందని ఆయన తెలిపారు. సిబల్ వాదనలపై స్పందించిన సుప్రీం ధర్మాసనం ప్రస్తుతానికి తాము ఈ కేసుకు సంబంధించిన మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే తాము కవితకు బెయిల్ ఇవ్వలేమని, మొదట ట్రయల్ కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నించాలని వెల్లడించింది. ఈ విషయంలో కవితకు స్వేచ్ఛ వుందని, త్వరితగతిన విచారణ చేబట్టాలని ట్రయల్ కోర్టును సుప్రీం కోర్టు ఆదేశించింది.

కవిత పిటిషన్‌లో రాజ్యాంగ ఉల్లంఘనకు సంబంధించిన అంశాలను లేవనెత్తినందున, దీనిని ఇప్పటికే దాఖలైన విజయ్ మదన్‌లాల్ కేసుకు జత చేస్తున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. రాజ్యాంగ పరమై న అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీకి నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా దీనిపై సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఈడీని ఆదేశించింది. ఆతరువాత రెండువారాల్లో రిజాయిం డర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశించింది.



భూటాన్ రెండురోజుల పర్యటనకు వెళ్లిన ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ఆదేశ ప్రధాని త్సేరింగ్ తోబ్గే

# టెట్ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

## మే 20 నుంచి పరీక్ష, జూన్ 12న ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 22:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) సమగ్ర నోటిఫికేషన్‌ను విద్యాశాఖ శుక్రవారం రాత్రి విడుదల చేసింది. పరీక్షకు కావాల్సిన అర్హతలు,పరీక్ష విధానాన్ని ఇందులో పేర్కొంది. టెట్ పరీక్ష మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ పేర్కొంది. ఈనెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్ విధానంలో ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చు. బిఎడ్,డీఎడ్ ఉత్తీర్ణులు ఈ పరీక్షకు అర్హులు. మే 15వ తేదీన హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి 11-30 వరకు,తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4-30 వరకు ఉంటుంది. టెట్ ఫలితాలను జూన్ 12వ తేదీన విడుదల చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కాగా, టెట్ పరీక్ష ఫీజును భారీగా పెంచారు. గతంలో ఒక్కో పేపర్‌కు రూ.200,రెండు పేపర్లు రాస్తే రూ.400 ఫీజు ఉండేది. 2023లో జరిగి టెట్‌కు ఎన్ని పేపర్లు రాసినా రూ.300 ఫీజు మాత్రమే ఉండేది. ఇప్పుడు ఏకంగా ఈ ఫీజును ఒక్క పేపర్‌కు రూ.1000,రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు పెంచారు. అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొని, ఇప్పుడిలా పెద్ద మొత్తంలో ఫీజులు పెంచిందని టెట్‌కు హాజరయ్యే వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు కూడా ఈ టెట్‌కు హాజరయ్యే వెసులుబాటు కల్పిస్తున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. టెట్ అర్హత మార్కులను సాధారణ అభ్యర్థులకు 50, రిజర్వేషన్ కేటగిరిలకు 45గా నిర్ణయించారు.

## హైకోర్టు నోటీసులు

>> చట్టానికి ఇది పూర్తి వ్యతిరేకమన్నారు. దానం నాగేందర్ తన భార్యకు సంబంధించిన ఆస్తి వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేద న్నారు. వాదనలు విన్న హైకోర్టు వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను వచ్చే నెల 18వ తేదీకి వాయిదా వేసింది. బిఆర్‌ఎస్‌లో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి ఇటీవలే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీనిపై గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కొద్దిరోజుల క్రితమే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన దానంపై అనర్హత వేటు వేయాలని గులాబీ నేతలు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. మరోవైపు కాంగ్రెస్ గూటికి చేరిన దానం నాగేందర్‌ను ఆ పార్టీ సికింద్రాబాద్ లోక్‌సభ స్థానంనుంచి బరిలో దింపింది. సికింద్రాబాద్‌స్థానాన్ని ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పెద్దలు అందుకు తగ్గట్టుగా సిటీలో బాగా పరిచయం ఉన్న దానం నాగేందర్‌ను ఎంపిక చేసింది.

# కేజ్రీవాల్‌కు ఆరు రోజుల ఇడి కస్టడీ

>> ప్రతీసారి ఏదో కహానీ చబు తూ గైర్హాజర్ అవడం పరిపాటిగా మారిందని ఆయన తెలిపారు. ఈ కేసులో కేజ్రీవాల్ నుంచి అనేక విషయాలను రాబట్టాల్సి వున్నందున ఆయనను పది రోజుల కస్ట డీకి ఇవ్వాలని అదనపు సొలిసి టర్ జనరల్ కోర్టును అభ్యర్థించారు. కేజ్రీవాల్‌తో పాటు ఇప్పటికే ఇడి కస్టడీలో వున్న కవిత నుంచి లభించిన సమాచారం ఆధారంగా విచారణలో కొత్త విషయాలు వెలుగుచూసే వీలుందని ఆయన తెలిపారు. ఈ కేసులో కవిత వెల్లడించిన వాంగ్మూలంలోనూ కేజ్రీవాల్ పాత్రపై నమ్మదగ్గ ఆధారాలు లభించాయని ఆయన కోర్టుకు వివరించారు. లిక్కర్ స్కాంలో భారీగా డబ్బులు చేతులు మారాయని, ఇదంతా హవాలా రూపంలో కొనసాగిందని, ఇందులో మనీలాండరింగ్ కోణం దాగి వుందని అదనపు సొలిసిటర్ జనరల్ కోర్టుకు వివరించారు. కాగా కేజ్రీవాల్‌పై ఇడి అధికారులు మోపిన అభియోగా లను ఆయన తరపు న్యాయవాదులు తోసిపుచ్చారు. ఇది ముమ్మాటికీ కేజ్రీవాల్‌ను రాజకీయంగా అంతమొందించడానికే నని వారు పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు జరిగాయని ఇడి చెబుతున్నదాంట్లో ఎంతమాత్రం వాస్తవం లేదని, ఇందులో ఆప్ నేతల పాత్ర వుందనడానికి కూడా ఎలాంటి సాక్ష్యాలు లేవని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరి ంచారు. ప్రతీ రాష్ట్రం తనకు అనుకూ లమైన మద్యం పాలసీని తయారు చేసుకున్నట్లుగానే ఢిల్లీ కూడా సొంతంగా ఒక విధానాన్ని ఎంచుకుందని, ఇందులో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు వుండాల్సిన అవ సరం లేదని వారు వాదించారు. ఇతర రాష్ట్రాల మద్యం పాలసీల్లో లేని అడ్డంకులు ఒక్క ఢిల్లీలోనే వున్నాయని ఈడీ ఆరోపిస్తుండడం వింతగా వుందని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులు వెల్లడించారు. కేజ్రీవాల్ ప్రస్తుతం ఢిల్లీ సిఎంగా వుండడంతో పాటు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించ నున్నారని, ఈ సమయంలో ఇడి అధికారులు కావాలని ఆయనను అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర వుందని వారు వాదించారు . పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి ఆప్‌ను ఒంటరి చేయాలనుకోవడంలో ఇదో కుట్రగా వారు అభివర్ణించారు. కేజ్రీవాల్ అరెస్టు పూర్తిగా అక్రమమని, ఆయనను వెంటనే విడుదల చేయాలని న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరు వాత రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి కేజ్రీవాల్‌కు ఆరు రోజుల ఇడి కస్టడీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చారు. అంతకు ముందు దీనిపై తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. రౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి ఆదేశాల తరువాత ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను తమ కార్యాలయానికి తరలించారు. మరోవైపు కోర్టులో కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను జైల్లో వున్నా తన జీవితం పూర్తిగా ప్రజలకే అంకితమని పేర్కొన్నారు.

**ముగిసిన కవిత ఆరవ రోజు ఇడి విచారణ**

ఇదిలావుండగా లిక్కర్ స్కాం కేసులో అరెస్టయి ఇడి కస్టడీలో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత ఆరవ రోజు విచారణ శుక్రవారం నాడు ముగిసింది. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ విచారణలో ఇడి తరపున డిప్యూటీ డైరక్టర్ భానుప్రియా మీనాతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఆరవ రోజు విచారణలో ఇడి అధికారులు పలు అంశాలను కవిత ముందు వుంచి ప్రశ్నల వర్షం కురిపించారని సమాచారం. ఇడి అధికారుల ప్రశ్నలకు కవిత కొన్నింటికే సమాధానాలు ఇచ్చారని, మిగతా వాటికి మౌనం వహించారని తెలిసింది. మరోవైపు కవిత ఇడి కస్టడీ శనివారంతో ముగియనుంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో కవితను ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచనున్నారు. అనంతరం కవితను తీహార్ జైలుకు తరలించే వీలుంది. మరోవైపు ఇదే కేసులో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సైతం ఇడి కస్టడీకి రావడంతో శనివారం ఉదయం ఆయనను, కవితను ఎదురెదురుగా వుంచి విచారించే వీలుందని సమాచారం. ఇందుకోసం ఇడి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. లిక్కర్ స్కాంలో కవితతో పాటు కేజ్రీవాల్ కీలకంగా వ్యవహరిం చారని ఇడి అధికారులు మొదటి నుంచి ఆరో పిస్తుండడం తెలిసిందే. వీరిద్దరిని కలిపి విచారిస్తే అనేక విషయాలు వెలుగు చూస్తాయని కూడా ఇడి అధికారులు అనేకమార్లు తెలిపారు. ఈ అవకాశం ఇప్పుడు లభించడంతో ఇడి అధికారులు శనివారం నాడు కవితతో పాటు కేజ్రీవాల్‌ను ఒకేచోట వుంచి విచారించేందుకు సిద్ధమవుతు న్నారని తెలిసింది. మరోవైపు కవితను మరో వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఇడి అధికారులు కోరే వీలుంది. వారం రోజుల కస్టడీలో కవిత పెద్దగా సమాచారం ఏమీ వెల్లడించనందున ఆమెను మరోదఫా విచారించేందుకు అనుమతించా లని ఈడీ కోర్టును కోరనుందని సమాచారం. కేజ్రీవాల్ కూడా తమ కస్టడీలో వుండడంతో ఈ కేసులో ఇద్దరిని కలిపి విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. దీనిపై కోర్టు ఎలా స్పందిస్తుందో చూడాల్సి వుంది.



సిఎం కేజ్రివాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢిల్లీలో శుక్రవారం నిరసనలు చేస్తున్న ఆప్ కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

# ఎన్‌డిఎస్‌ఎ కమిటీ భేటీ

>> చేయలేకపోయారని కూడా ఎన్‌డిఎస్‌ఎ వేసిన ప్రశ్నలకు నీటిపారుదల అధికారులు మొదటనీళ్ళు నమిలినా మేడిగడ్డ డిజైన్ రూపొందించింది ఎల్ అండ్ టి సంస్థ కావడంతో ఆసంస్థ సకాలంలో చేపట్టలేదని ఇంజనీర్లు తెలిపినట్లు తెలిసింది. మేడిగడ్డలో షీట్‌ఫైల్స్ కాకుండ ఎందుకు సీకెంట్‌ఫైల్స్ ఐదువేలకు పైగా వేశారనే ప్రశ్నకు నీటిపారుదలశాఖ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.వానకాలం ముందు తరువాత తనిఖీలు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఈఎన్‌సి నాగేందర్‌రావు, సిఇ మోహన్‌కుమార్ చంద్రశేఖర్ ఎస్‌ఇలు ఎంఎస్‌ఎన్‌రెడ్డిసి.శ్రీనివాస్‌లను భూభౌతిక స్థితిపై రూపొందించిన పరీక్షల నివేదికలు కూడా కావాలని ఎన్‌డిఎస్‌ఏ కోరింది. ఆఫ్కాన్ ఎల్‌అండ్‌టి,నవయుగ వాప్కొస్ సంసనతలు ఏలాంటి మెటిరియల్ భూభౌతిక స్థితికి అనుగుణంగా వాడినారో వివరాలు కూడా అందించడంలో విఫలమైనారు. రాష్ట్ర ఆనకట్టభద్రతా సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర ఇంజనీరింగ్ రిసెర్చ్ లేబరేటరీలో కాళేశ్వరం మోడల్ స్టడీస్ మరమ్మతు కోసం అనుసరించే కార్యాచరణకోసం రాత్రి పొద్దుపోయేవరకు సమీక్ష జరిపారు. దాదాపు మూడు గంటలపాటు నమూనాను పరిశీలించారు. అందులోని సాంకేతికఅంశాలను పరిశీలించారు. గేట్లు ఐదుఇంచులు ఎత్తినపుడు ప్రవాహత్వరణం పరిశీలించారు. రాష్ట్ర పర్యటన ముగించుకొని వెళ్ళుతున్న చంద్రశేకర్ అయ్యర్‌ను మీడియా ప్రశ్నించగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ళ అధ్యయనం సమగ్రంగా చేస్తున్నామని త్వరలోనే ప్రజోపయోగంగా దానిని మలిచే కార్యచరణ రూపకల్పన చేయడంపై చర్చలు సాగుతాయని వివరించారు.


# ఎన్‌డిఎస్‌ఎ కమిటీ భేటీ

>> చేయలేకపోయారని కూడా ఎన్‌డిఎస్‌ఎ వేసిన ప్రశ్నలకు నీటిపారుదల అధికారులు మొదటనీళ్ళు నమిలినా మేడిగడ్డ డిజైన్ రూపొందించింది ఎల్ అండ్ టి సంస్థ కావడంతో ఆసంస్థ సకాలంలో చేపట్టలేదని ఇంజనీర్లు తెలిపినట్లు తెలిసింది. మేడిగడ్డలో షీట్‌ఫైల్స్ కాకుండ ఎందుకు సీకెంట్‌ఫైల్స్ ఐదువేలకు పైగా వేశారనే ప్రశ్నకు నీటిపారుదలశాఖ స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.వానకాలం ముందు తరువాత తనిఖీలు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఈఎన్‌సి నాగేందర్‌రావు, సిఇ మోహన్‌కుమార్ చంద్రశేఖర్ ఎస్‌ఇలు ఎంఎస్‌ఎన్‌రెడ్డిసి.శ్రీనివాస్‌లను భూభౌతిక స్థితిపై రూపొందించిన పరీక్షల నివేదికలు కూడా కావాలని ఎన్‌డిఎస్‌ఏ కోరింది. ఆఫ్కాన్ ఎల్‌అండ్‌టి, నవ యుగ వాప్కొస్ సంసనతలు ఏలాంటి మెటిరియల్ భూభౌతిక స్థితికి అనుగుణంగా వాడినారో వివరాలు కూడా అందించడంలో విఫలమైనారు. రాష్ట్ర ఆనకట్టభద్రతా సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర ఇంజనీరింగ్ రిసెర్చ్ లేబరేటరీలో కాళేశ్వరం మోడల్ స్టడీస్ మరమ్మతు కోసం అనుసరించే కార్యాచరణకోసం రాత్రి పొద్దుపోయేవరకు సమీక్ష జరిపారు. అందులోని సాంకేతిక అంశాలను పరిశీలించారు. గేట్లు ఐదు ఇంచులు ఎత్తినపునపడు ప్రవాహత్వరణం పరిశీలించారు. రాష్ట్ర పర్యటన ముగించుకొని వెళ్ళుతున్న చంద్రశేకర్ అయ్యర్‌ను మీడియా ప్రశ్నించగా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ అధ్యయనం సమ గ్రంగా చేస్తున్నామని త్వరలోనే ప్రజోపయోగంగా దానిని మలిచే కార్యచరణ రూపకల్పన చేయడంపై చర్చలు సాగుతాయని వివరించారు.


SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:22/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 285237
2nd Prize Rs.7000/- 15581
3rd Prize Rs.3500/-
15461 31659 48841 52439 56103
66150 84718 85323 88796 98070
4th Prize Rs.200/-
0519 0714 0887 1684 2592 2980 3958
5590 6318 9751
5th Prize Rs.100/-
1807 1961 2665 4665 5537 6459 6748
7449 8433 8681
6th Prize Rs.50/-
0178 1776 3869 5195 6544 8036 8954
0366 1895 3887 5206 6644 8161 8959
0568 1995 3920 5209 6650 8184 9319
0570 2120 3946 5217 6716 8233 9459
0669 2175 3971 5385 7056 8253 9493
0684 2475 3984 5440 7087 8359 9562
0697 2722 4094 5608 7203 8374 9631
0746 2746 4351 5744 7551 8437 9654
0861 2809 4450 5815 7552 8482 9766
0875 2912 4544 5935 7637 8495 9811
0935 3251 4625 5963 7643 8512
0997 3290 4823 5995 7847 8589
1191 3525 4876 6053 7866 8672
1314 3529 4913 6076 7881 8695
1552 3745 4929 6405 7884 8812

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 329996
2nd Prize Rs.7000/- 21415
3rd Prize Rs.3500/-
15333 27141 35098 35202 38270
55474 75320 75840 77436 99380
4th Prize Rs.200/-
0280 1228 2828 4643 5083 5458 6147
7883 9426 9501
5th Prize Rs.100/-
0551 3329 3793 3930 3946 5108 8035
8642 8705 9553
6th Prize Rs.50/-
0085 1401 2645 4539 5315 6691 8428
0105 1601 2788 4544 5373 6847 8479
0108 1651 3062 4548 5554 7169 8759
0205 1663 3203 4589 5597 7177 8880
0290 1678 3259 4595 5603 7463 8984
0606 1701 3303 4656 5726 7555 9172
0657 1714 3315 4687 5744 7659 9276
0715 1729 3331 4706 5836 7824 9331
0840 1730 3444 4709 5870 7869 9615
0856 1876 3490 4777 5953 7935 9836
0927 1982 3718 4854 6331 8095
0992 1994 3728 5095 6505 8183
1086 2025 3933 5143 6561 8278
1089 2061 4004 5168 6631 8318
1235 2268 4215 5232 6677 8397

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:22/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 171585
2nd Prize Rs.7000/- 83249
3rd Prize Rs.3500/-
11224 12740 16590 53116 59599
63152 77509 82954 83285 94667
4th Prize Rs.200/-
0025 2076 3767 3952 4406 5265 5893
7588 7811 9503
5th Prize Rs.100/-
0286 0383 1505 1578 1741 2467 2643
3816 5675 7006
6th Prize Rs.50/-
0255 1544 3159 4505 5692 7660 9580
0343 1560 3219 4558 5861 7679 9621
0434 2111 3270 4736 5898 7744 9636
0462 2127 3455 4816 6015 7814 9675
0473 2229 3525 4830 6118 7817 9776
0509 2277 3653 4842 6163 8094 9804
0535 2379 3681 4991 6223 8120 9810
0697 2451 3693 5080 6470 8500 9821
0736 2697 3910 5228 6548 8618 9833
0855 2774 4002 5259 6777 8722 9911
1105 2798 4027 5270 6821 9099
1111 2808 4079 5338 6827 9132
1114 2837 4341 5394 6839 9286
1134 3020 4356 5654 7169 9488
1204 3134 4438 5667 7330 9495

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 631439
2nd Prize Rs.7000/- 94882
3rd Prize Rs.3500/-
02318 23208 37625 39796 46726
58380 63054 65187 80833 99635
4th Prize Rs.200/-
0496 2424 2552 2635 3179 5567 5850
7955 8677 8970
5th Prize Rs.100/-
0099 0851 1597 2983 4565 5195 6016
7721 9133 9444
6th Prize Rs.50/-
0003 1256 2656 4717 6178 7699 8921
0031 1424 2768 4813 6246 7989 8957
0046 1591 2922 4872 6269 8009 9169
0110 1732 3004 5096 6313 8075 9182
0385 1842 3182 5150 6405 8463 9285
0472 1877 3226 5291 6491 8483 9358
0505 1990 3477 5375 6612 8500 9622
0534 2031 3606 5571 6960 8512 9782
0594 2066 3731 5624 6974 8514 9885
0683 2084 4080 5752 7235 8538 9964
0879 2221 4306 5753 7369 8582
0983 2245 4392 5977 7490 8602
1054 2250 4439 6098 7563 8760
1104 2464 4638 6142 7586 8765
1115 2560 4702 6144 7666 8787

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 462884
2nd Prize Rs.7000/- 38768
3rd Prize Rs.3500/-
04870 07876 08649 50455 51278
53827 59193 73258 93119 98511
4th Prize Rs.200/-
0104 0869 2665 4680 5731 7190 8010
8213 8898 8964
5th Prize Rs.100/-
1013 2785 3014 3209 5248 5776 6352
6456 8016 8035
6th Prize Rs.50/-
0507 1676 2846 4722 6041 7635 8747
0676 1878 3065 4737 6121 7741 8769
0703 1909 3166 4739 6193 7787 8813
0735 1914 3207 4938 6208 7834 8859
1012 1991 3620 4948 6340 7879 9328
1114 2017 3738 4966 6426 7918 9334
1243 2019 3781 5190 7075 7984 9467
1323 2046 3947 5389 7087 8101 9481
1334 2409 4078 5449 7104 8106 9506
1346 2517 4167 5508 7247 8401 9647
1387 2579 4259 5568 7270 8454
1535 2617 4288 5616 7289 8489
1555 2642 4454 5627 7397 8567
1563 2668 4621 5845 7515 8579
1597 2720 4659 5963 7600 8681

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 719916
2nd Prize Rs.7000/- 43466
3rd Prize Rs.3500/-
05518 12322 32210 34351 43961
47611 56100 58464 76279 85188
4th Prize Rs.200/-
0351 0418 1503 4001 4716 4951 5670
7115 7866 7917
5th Prize Rs.100/-
1092 1413 2584 3094 4593 6069 6583
7167 7485 7522
6th Prize Rs.50/-
0170 1707 3703 5547 7080 8063 9347
0179 1906 3811 5597 7099 8076 9498
0220 2150 3879 5637 7160 8097 9558
0275 2300 4052 5976 7257 8269 9586
0468 2429 4088 6143 7277 8295 9621
0556 2455 4115 6286 7390 8339 9772
0571 2473 4216 6508 7456 8402 9794
0654 2509 4484 6517 7642 8527 9823
0782 2556 4557 6778 7691 8613 9917
1024 2644 5057 6808 7695 8641 9990
1492 2711 5156 6855 7763 8695
1626 2851 5239 6892 7797 8801
1632 3203 5358 6999 7803 8843
1645 3266 5364 7024 7804 8921
1670 3684 5479 7051 7823 9111

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:22/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 521339
2nd Prize Rs.7000/- 87523
3rd Prize Rs.3500/-
07696 18542 21515 25147 26543
33196 41905 42980 44113 52382
4th Prize Rs.200/-
0984 1233 3575 3911 4681 6866 7012
8985 9091 9484
5th Prize Rs.100/-
0079 2439 3306 3486 4365 7282 8094
9241 9462 9597
6th Prize Rs.50/-
0061 1051 2419 3837 5097 6940 8675
0087 1272 2628 3846 5160 6948 8753
0164 1375 2681 4020 5415 7027 8803
0168 1549 2741 4104 5432 7052 9078
0228 1551 2764 4118 5578 7175 9378
0276 1554 2896 4128 5640 7322 9433
0360 1723 3186 4154 6080 7596 9495
0496 1804 3245 4317 6160 7598 9538
0709 1848 3289 4401 6234 7633 9641
0762 1988 3349 4407 6240 7920 9990
0838 2160 3601 4444 6287 7928
0861 2209 3616 4516 6337 8016
0912 2228 3640 4743 6529 8087
0926 2252 3757 4815 6657 8322
0935 2404 3788 4950 6703 8587

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 824738
2nd Prize Rs.7000/- 07378
3rd Prize Rs.3500/-
21873 32057 34952 40064 48727
60339 70107 71826 78606 79017
4th Prize Rs.200/-
0075 0500 1354 2882 3108 3465 3485
5902 6928 9612
5th Prize Rs.100/-
1670 2090 2802 3021 3520 3812 4681
4897 7601 8852
6th Prize Rs.50/-
0352 1553 3722 4916 6716 7788 8818
0625 1676 3774 5019 6816 7836 8963
0664 1844 3861 5261 6827 8113 8986
0690 1930 3916 5275 6924 8190 9115
0794 2012 3984 5628 6964 8233 9411
0815 2077 4075 5738 7229 8298 9604
0817 2364 4141 5793 7270 8311 9633
0942 2830 4324 5803 7307 8420 9677
0949 2918 4391 5804 7503 8599 9906
0997 3024 4439 6123 7524 8636 9946
1018 3045 4543 6127 7608 8668
1037 3101 4593 6150 7707 8678
1176 3440 4689 6351 7745 8679
1402 3708 4772 6418 7750 8721
1450 3719 4863 6437 7784 8785

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:22/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 976743
2nd Prize Rs.7000/- 57624
3rd Prize Rs.3500/-
01997 11854 41608 44074 55580
68237 68485 77106 79097 84393
4th Prize Rs.200/-
2117 2627 2812 2946 3522 4118 4748
5302 6619 8990
5th Prize Rs.100/-
2333 4793 5040 6170 6485 7975 8009
8729 9051 9076
6th Prize Rs.50/-
0098 1548 4592 5565 6584 8351 9265
0125 1620 4642 5704 6690 8386 9347
0150 1867 4671 5710 6844 8410 9359
0216 2059 4682 5770 6927 8456 9409
0223 2105 4747 5957 7005 8560 9500
0272 2423 4765 6064 7252 8759 9512
0661 3238 4782 6102 7421 8788 9535
0721 3296 4844 6127 7641 8810 9542
0731 3423 4970 6206 7654 8960 9769
1131 3632 5123 6276 7692 9054 9989
1207 3640 5176 6359 7713 9067
1216 3790 5328 6450 7996 9077
1302 3962 5334 6452 8108 9085
1406 4041 5479 6463 8188 9105
1430 4212 5535 6500 8206 9106

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 552314
2nd Prize Rs.7000/- 36765
3rd Prize Rs.3500/-
02131 08318 15139 36671 45780
57686 59719 66815 86365 98587
4th Prize Rs.200/-
0025 1140 1348 1436 1959 2847 5933
8794 8900 9723
5th Prize Rs.100/-
0186 0507 2088 2715 4502 5517 6026
6123 8797 9174
6th Prize Rs.50/-
0066 2185 3635 4173 5655 7093 8197
0114 2229 3700 4180 5942 7124 8513
0116 2249 3711 4200 6032 7187 8916
0390 2361 3732 4222 6170 7198 8944
0476 2534 3818 4309 6214 7425 9238
0733 2588 3848 4602 6251 7528 9258
0858 2639 3894 4627 6270 7534 9344
0973 2769 3972 4782 6310 7591 9610
1246 2797 3984 4810 6383 7626 9749
1300 3302 4029 5053 6385 7895 9811
1406 3322 4068 5058 6530 8014
1580 3347 4088 5097 6540 8042
1786 3388 4103 5121 6715 8125
1859 3406 4113 5227 6735 8162
1864 3626 4128 5504 6998 8177

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:22/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 735202
2nd Prize Rs.7000/- 68712
3rd Prize Rs.3500/-
13704 24332 24632 35951 46451
57766 68372 79143 81678 92201
4th Prize Rs.200/-
1333 2285 3915 5844 5923 6179 6251
6428 8062 8248
5th Prize Rs.100/-
1051 4118 4479 5177 5244 5330 6354
6921 7448 9307
6th Prize Rs.50/-
0194 2101 3977 4827 6419 7270 9099
0482 2227 4087 5071 6430 7542 9207
0486 2236 4093 5122 6548 7685 9282
0563 2248 4126 5134 6598 7868 9292
0889 2428 4129 5148 6633 7878 9434
1106 2506 4246 5153 6690 7922 9570
1114 2668 4436 5219 6782 8182 9655
1250 2781 4454 5521 6829 8214 9918
1320 2786 4539 5800 6875 8242 9922
1350 3003 4550 6038 6966 8301 9941
1537 3059 4650 6119 6991 8442
1590 3417 4659 6264 7092 8726
1672 3592 4751 6350 7149 8858
1682 3916 4779 6355 7228 8954
1914 3919 4792 6374 7250 9060

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 745666
2nd Prize Rs.7000/- 89121
3rd Prize Rs.3500/-
12692 23179 34548 45549 56192
56619 67274 78748 89556 91824
4th Prize Rs.200/-
0974 1201 1540 2623 3136 7131 7346
7369 8426 9257
5th Prize Rs.100/-
1458 1778 2205 2897 4042 4311 4655
5139 7693 9656
6th Prize Rs.50/-
0216 1920 3472 4563 6080 7256 8852
0319 1990 3532 4681 6121 7385 8886
0479 2256 3747 4701 6174 7415 9013
0712 2552 3776 4846 6506 7430 9217
0755 2602 3805 5044 6659 7578 9697
0790 2626 3818 5095 6854 7685 9770
0919 2676 3833 5189 6860 7859 9805
1065 2737 3988 5265 6861 8004 9877
1118 2777 4028 5289 7012 8196 9899
1336 2988 4040 5686 7021 8200 9930
1408 3088 4300 5814 7114 8363
1568 3173 4397 5889 7145 8469
1580 3295 4455 5913 7179 8622
1705 3324 4486 5967 7193 8781
1742 3345 4545 6004 7234 8810

# 14 ఎంపి సీట్లు

>> సిఎం ప్రకటించారు.

**ఇంకా 8 స్థానాల కోసం అభ్యర్థుల ఎంపిక కసరత్తు**

తొలి జాబితాలో నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఎఐసిసి, తాజాగా మరో జాబితాలో ఐదు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ స్థానాలపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. హోలీ పండుగ తర్వాతనే తెలంగాణకు సంబంధించి మూడో విడత జాబితా వెల్లడయ్యే అవకాశంఉంది. వరంగల్ ఎస్సీ రిజర్వుడ్ స్థానం నుంచి దొమ్మాటి సాంబయ్య, ఇందిరతోపాటు అద్దంకి దయాకర్ పేర్లు పరిశీల నలో ఉన్నాయి. ఖమ్మం నుంచి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు టిక్కెట్లు ఆశిస్తుండగా ఇక్కడ అభ్యర్థి ఎంపికపై అధిష్ఠానం తీవ్ర కసరత్తులు చేయాల్సి వస్తోంది. ఈ విషయంపైనే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీతో ఖమ్మం మంత్రులు సంప్రదింపులు జరిపారు. ఖమ్మం నుంచి పోటీ చేయాలనుకున్న విహెచ్ పోటీ తీవ్రంగా ఉన్నం దున తప్పుకున్నట్లు తెలుస్తోంది. కరీంనగర్ నుంచి ఏఐసిసి హామీ మేరకు ప్రవీణ్‌రెడ్డికి టిక్కెట్ ఇవ్వాల్సి ఉంది. ఇక్కడి నుంచి వెలిచల రాజేంద్ర రావు తనకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టికెట్ ఆశిస్తుండగా తమకు అవకాశం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే ఇరావత్రి అనిల్, ఓ ప్రైవేట్ ట్రావెల్స్ యజమాని సునీల్‌రెడ్డి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. సర్వే నివేదిక ఆధారంగానే ఇక్కడ అభ్యర్థిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మెదక్ నుంచి నీలం మధుకు టికెట్ ఇవ్వాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి మస్కతి డెయిరీ యజమానిని బరిలో దించాలని రాష్ట్ర నాయకత్వం యోచిస్తు న్నట్లు సమాచారం. ఆదిలాబాద్‌లో ఆదివాసీకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. రిమ్స్‌లో డాక్టర్‌గా ఉన్న సుమలత పేరు దాదాపు ఒకే అయినట్లు తెలుస్తోంది. ఆమె ఒకరోజు క్రితం సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు కూడా. భువనగిరి నుంచి బరిలో దిగేందుకు పిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కొన్నాళ్లుగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఆయన సిఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడని తెలుస్తోంది. కానీ ఇక్కడ చామలకు టికెట్ ఇవ్వొద్దంటూ కొందరు అడ్డుపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ నుంచి పోటీకి కాంగ్రెస్ టిక్కెట్‌ను కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోమటిరెడ్డి లక్ష్మి, సూర్య పవన్‌రెడ్డి ఆశిస్తున్నారని ప్రచారం ఉంది, కాగా, తమ కుటుంబం నుంచి ఎవరూ పోటీ చేయడం లేదని రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం స్పష్టం చేశారు.

# ఎంపి కంపెనీ విరాళం!

>> వనరుల అభివృద్ధిరంగంలో అగ్రగామిగా కొనసాగుతున్నట్లు తెలిపింది. హైడ్రోపవర్‌ప్రాజెక్టులు, కాంక్రీటు డ్యామ్‌లు, స్పిల్‌వేలు, సోలార్‌ప్రాజెక్టులు, టన్నెళ్లు, ఇరిగేషన్ కాలువలు,వంతెనలు, హైవేలు, హౌసింగ్‌కాలనీలు వంటి వాటిని దేశవ్యాప్తంగా తమ కంపెనీ నిర్మించిందని చెప్పుకుంటున్నది. సిమ్లా మండి జిల్లాలమధ్య ప్రవహిస్తున్న సట్లెజ్ నదిపై ఈ హైడ్రో ఎలక్ట్రిక్‌ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. ఈప్రాజెక్టువల్ల స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు తమ భూములు, వ్యవసాయం దెబ్బతిన్నాయని,చట్టపరంగా తమకు రావాల్సిన సహాయ పునరావాస పథకం కింద పరిహారాలు అందడంలేదని ఆరోపిస్తున్నా ప్రాజెక్టుపనులు మాత్రం సాగుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నది. ప్రాజెక్టు సైట్‌నుంచి శిథిలాలు తమ ప్రాంతంలోపడుతున్నాయని, వాస్తవానికి ప్రాజెక్టుపరిసరాల్లో 900 మీటర్ల రేడియస్‌గా నిర్దేశించినా అంతకుమించి శిథిలాలు పడుతూ తమ పంటపొలాలునాశనం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. అలాగే చట్టపరంగా ఈ ప్రాజెక్టులో స్థానికులకు ఉపాధికూడా కల్పించడంలేదన్న విమర్శలు ఎదురయ్యాయి. గత ఏడాది డిసెంబరులోనే ఈప్రాజెక్టుపై నిరసనలు భారీ ఎత్తున నిర్వహించారు. సుమారు వెయ్యిమందికిపైగా భూమి యజమానులు తమ భూములను పాక్షికంగాను,మొత్తంగానో నష్టపోయారు. అందువల్లనే ఈరైతులు కూడా దేశవ్యాప్తంగా రైతులు నిర్వహించే నిరసనోద్యమంలో కూడా పాల్గొంటున్నారు. వాస్తవానికి సీఎం రమేష్ రెండుపర్యాయాలు రాజ్యసభ ఎంపిగా ఉన్నారు. ఈసారి ఎన్నికల్లో పార్టీ హైకమాండ్ తనను ఉత్తరాంధ్ర నియోజకవర్గంనుంచి పోటీచేయమని ఆదేశించిందని చెపుతున్నారు. టిడిపి, జనసేన, బిజెపి టైఅప్‌లో విశాఖ బిజెపికి వెళ్లింది. అందువల్ల ఈస్థానంనుంచే పోటీచేయాలని నిర్ణయించిందని ఆయన చెపుతున్నారు. 2019వరకూ టిడిపిలోనే ఉన్న సిఎం రమేష్ పార్టీ రాజ్యసభ ఎంపిగా తెలంగాణనుంచి 2014నుంచి 2018వరకూ కొనసాగారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితునిగా మెలిగారు. ఆయన కుమారుడు రిత్విక్‌రమేష్ ఆర్పీపిఎల్‌కు ఆపరేషన్స్ ప్రెసిడెంట్‌గా వ్యవహతిస్తున్నారు. కుటుంబసభ్యులు కూడా కంపెనీ బోర్డులో సభ్యులు. చంద్రబాబు హయాంలోనే సీఎం రమేష్‌కు అనేక భారీ నిర్మాణాలు, సాగునీటిప్రాజెక్టుల కాంట్రాక్టులు కూడా దక్కాయి. టిడిపి ఎంపిగా ఉన్న కాలంలో ఆనాటి వైఎస్‌ఆర్ సతీమణి వైఎస్ విజయలక్ష్మి హైకోర్టులో పిటిషన్‌వేసి సిబిఐ దర్యాప్తును కోరారు. కంపెనీ రాబడులు 2003లో 61 కోట్లు ఉంటే ఒక్కసారిగా 2009 నాటికి 488 కోట్లకు ఎలాపెరిగాయని ఆమెదర్యాప్తు జరిపించాలనికోరారు. అయితే రాజకీయంగా వచ్చిన పిటిషన్ అని హైకోర్టు కొట్టివేసింది. 2018 అక్టోబరునాటికి సీఎం రమేష్ టిడిపి ఎంపిగానే ఉన్నారు. ఆనాడు ప్రముఖ ఆంగ్లదినపత్రికలో ఆదాయపు పన్ను, ఇడి అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారని, కడపనివాసంలోను, ఆర్పీపీఎల్ ఆఫీసు ఆవరణల్లోను దాడులునిర్వహించారని, 100 కోట్లకు సంబందించిన లావాదేవీలపై సోదాలునిర్వహించారన్నారు. ఆర్పీపీఎల్ లెక్కకు రాని లావాదేవీలతో 74 కోట్ల రూపాయలు నిధులు బదలాయించిందని మరో 26 కోట్లరూపాయలు కూడా ఇదే విధంగాబోగస్ లావాదేవీలు ఉన్నట్లు ఈడీ, ఐటి అధికారులు గుర్తించారు. ఈ దాడులు జరిగిన కొన్ని నెలలకే అంటే 2019 జూన్‌నెలలో సిఎంరమేష్ బిజెపిలో చేరిపోయారు. ఆ తర్వాత ఆయననివాసంలోకానీ, కార్యాలయాల్లోకానీ ఎలాంటి దాడులు, సోదాలు జరక్కపోవడం విశేషం.

# ఇఎపి సెట్-2024

>> 2024కి సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు.
అలాగే జూన్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్న ఐ సెట్ పరీక్షను కూడా ఒకరోజు ముందుకు జరిపి జూన్ 5,6 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## వారం - వర్జ్యం

**తేది: 23-03-2024,శనివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి ఉ 7:18 , పుబ్బ పూర్తి
వ,మ 01:29 -3:17,
దు:ఉ 06:18 - 07:55,
శుభసమయం ఉ.8:00-8:30,
రాహుకాలం - ఉ. 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:**దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**వృషభ:**నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**మిథునం:** నూతన పెట్టుబడులకు అనుకూలం కాలం. ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**కర్కాటకం:** సోదరులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**కన్య:** ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. అనుకోని అతిథి నుంచి శుభవార్తలు వింటారు.

**తుల :** నూతన మిత్రులు పరిచయమై సహాయం అందిస్తారు. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:**నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. కుటుంబంలో కలహాలు సంభవిస్తాయి.

**ధనుస్సు:** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. శుభకార్యాలు ఘనంగా చేస్తారు.

**మకరం :**దూరప్రయాణాలు లాభిస్తాయి. బాధ్యతలు పెరుగుతాయి.

**కుంభం:**ఇంటర్వ్యూలలో పాల్గొంటారు.క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మీనం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీతం ఆకర్షిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గత యేడాది కన్నా అధిక ఆదాయమే లక్ష్యం

## మద్యం అక్రమ రవాణా నియంత్రణకు స్పెషల్ డ్రైవ్

## రాష్ట్రంలో పెరుగుతున్న బీర్, విస్కీ అమ్మకాలు

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ శ్రీధర్



ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ గత యేడాది సాధించిన రూ.32 వేల కోట్లకు మించిన ఆదాయాన్ని ఈ ఏడాది రాబడతామని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ ప్రధాన ఆదాయవనరుగా ఉన్నప్పటికీ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కుని అక్రమ మద్యం తయారీ, రవాణా నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ రవాణా, విక్రయాలను నియంత్రిం చడానికి రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 21యేళ్లలోపు వారికి మద్యం విక్రయాలు జరుపరాదన్న నిబంధ నను కఠినంగా అమలు చేస్తామనీ, ఈ నిబంధనను ఉల్లం ఘించే వైన్స్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసు కుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన 'ప్రభాతవార్త'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎక్సైజ్ శాఖకు ఆదాయాన్ని పెంచే చర్య లపై ప్రత్యేకంగా దృష్టి సారించామనీ, ఇందులో భాగంగా వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని బీర్ ఉత్పత్తులను గణనీయంగా పెంచేలా బీర్ల ఉత్పత్తిదారులను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడిం చారు. రాష్ట్రంలో బీరు వినియోగానికి ఉన్న అధిక డిమాండ్ ఇక్కడి ప్రజల అవసరాల మేరకు నిల్వలు మద్యం దుకాణాలలో ఉంచిన తరువాతనే ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయాలని అన్ని మద్యం తయారీ కంపెనీలకు నిబంధనను విధించినట్లు వివరించారు. అలాగే, అన్ని మద్యం తయారీ డిపోల వద్ద ప్రత్యేకంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వాటిని నేరుగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశా మనీ, దీంతో మద్యం అక్రమంగా బయటికి వెళ్లకుండా నిరోధించేం దుకు చర్యలు చేపట్టామన్నారు. మద్యం తయారీదారులకు గతంలో ఉన్న బకాయిలను క్రమంగా చెల్లించామనీ, ఇందులో భాగంగా ఇటీవలే ప్రభుత్వం రూ.600 కోట్లను చెల్లించడం జరిగిందన్నారు. అలాగే, అక్రమ మద్యం తయారీ, రవాణాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా ప్రత్యేకంగా నిఘా పెంచడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్కోటిక్స్, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామనీ, తాజాగా రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్ జిల్లాలలో నిర్వహించిన దాడుల్లో భారీ స్థాయిలో అల్ప్రాజోలం గుర్తించి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మద్యం అక్రమ తయారీ, రవాణాకు అడ్డుకట్ట వేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేశామనీ, ఎక్సైజ్ సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ వీటి నియంత్రణకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖకు ఆదాయంతో పాటు ప్రజల ఆరోగ్య సైతం ముఖ్యమేననీ, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో బెల్ట్ షాపులు, వైన్స్ షాపులలో అక్రమ మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా బెల్టు షాపులలో చీప్ లిక్కర్ విక్రయాలు జరుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందనీ, దీని నిరోధానికి సైతం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అక్రమ మద్యం తయారీ, రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు తీసుకోవాల్సిన చర్యలలో భాగంగా ఎక్సైజ్ శాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించామనీ, ఈ విషయం లో బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీధర్ స్పష్టం చేశారు.

# తుంబురుతీర్థ ముక్కోటి భక్తులకు సకల సౌకర్యాలు

### 24, 25తేదీల్లో నిర్ణీత సమయంలోనే అనుమతి

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణి మాసం ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో పౌర్ణమి సందర్భంగా ఆది,సోమవారాల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి వేడుకలు జరగనున్నాయి. ఈ తీర్థంలో వేలాదిమంది భక్తులు పవిత్రస్నానాలాచరించేందుకు వస్తుండటంతో అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమైంది. ఇప్పటికే



తుంబురుతీర్థం వెళ్ళే అటవీప్రాంతంలో ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు, తాగునీటి సదుపాయం. అల్పాహారం, అన్నప్రసాదాలు ,వైద్యసదుపాయాలు సిద్ధం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించారు. పూర్తిగా టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, పోలీసు,పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. ఇప్పటికే తుంబురుతీర్థ ముక్కోటి ఏర్పాట్లపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒ నందకిశోర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్ ,2టౌన్ సిఐ సత్యనారాయణతో సమీక్షించారు.

24,25తేదీల్లో ఆదివారం.సోమవారం రెండు రోజులు తుంబురుతీర్థ ముక్కోటితీర్థంకు భక్తులను అనుమతించనున్నారు. తొలిరోజు ఆదివారం ఉదయం 5గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులను అనుమతించి తీర్థంలో పుణ్యస్నానాలాచరించేలా చూస్తారు. 25వతేదీ పౌర్ణమి వేళ ఉదయం 5గంటల నుండి 11గంటల వరకు మాత్రమే అనుమతినిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. తీర్థానికి విశేషంగా భక్తులు విచ్చేస్తున్నారు.

తీర్థానికి అటవీప్రాంతంలో ఎక్కువ దూరం నడవాల్సి వస్తుండటంతో గుండె,శ్వాసకోశ సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతిలేదు. భక్తులు వంటసామాగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేసింది. ప్రకృతి సౌందర్యాలనడుమ నిర్వహించే తుంబురుతీర్థ ముక్కోటిని దర్శించి స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు.

# నీటి యుద్ధాలను నివారించాలి

## శాస్త్రవేత్త సాగర్ ధార





ప్రసంగిస్తున్న ఐఐటి ముంబై శాస్త్రవేత్త సాగర్ ధార

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 22, ప్రభాతవార్త:** సమీప భవిష్యత్తులో తీవ్రంగా నీటికొరత ఏర్పడబోతున్నందఎని, నీటి కోసం దేశాల మధ్య యుద్ధాలు జరిగే అవకాశం కూడా ఉందని ఐఐటి ముంబై శాస్త్రవేత్త సాగర్ ధార అన్నారు. శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ప్రజాశాస్త్రవేత్తలు, చిత్తనూరు ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సదస్సు ఐఐసిటి విశ్రాంత శాస్త్రవేత్త కాలపాల బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాగర్ ధార మాట్లాడుతూ మంచినీటి కోసం జరిగే యుద్ధాల జరిగే యుద్ధాలను నివారించాల్సి అవసరం ఉందన్నారు. పరిశ్రమల వల్ల ఏర్పడిన నీటి కాలుష్యం వల్ల క్యాన్సర్ లాంటి రోగాలు వచ్చే అవకాశం పెరుగుతుందన్నారు. నీరు పెరిగినా కూడా సముద్ర మట్టం పెరిగి పట్టణాలు, గ్రామాలు కొట్టుకుపోయే అవకాశం ఉందన్నారు.నీటి సమస్యను ప్రపంచ దేవాల సమస్యగామనం చూడాలని, ఆ తర్వాత కవుల సరస్వతి మాట్లాడుతూ ప్రజలు మొదటగా ప్రభుత్వాల అభివృద్ధి నమూనాను ప్రశ్నించాలన్నారు. ఫార్మా రంగం వల్ల మన రాష్ట్రంలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడడమే కాకుండా నీటి కాలుష్యం పెరుగుతుందన్నారు. పట్టణ ీకరణను మనం తగ్గించుకొని గ్రామాలకు తరలడమే సమస్యకు పరిష్కారమన్నారు. పర్యావరణవేత్త దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతఊూ నీటి సమస్యపై అసెంబ్లీలో, పార్లమెంట్‌లో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. కలపాల బాబురావు మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 17 ఇథనాల్ కంపెనీలు వస్తున్నాయని,ఈ కంపెనీలు ఎక్కువ మొత్తంలో నీటి వనరులను ఉపయోగించుకోవడం ద్వారా మనకు తాగునీరు, సాగునీరు కొరత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజలతో చర్చించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఇథనాల్ పాలసీని తీసుకు రావడం ప్రజాస్వామ్యవ్యతిరేకమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ పాలసీని విరమిం చుకోవాలన్నారు.

### ఎన్నికల నేపథ్యంలో

## లైసెన్స్‌డ్ ఆయుధాల జప్తునకు పోలీసు శాఖ ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మే నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పరిధుల్లో లైసెన్స్‌డ్ ఆయుధాలను వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్లు లేదా ఆయుధ డీలర్లకు అప్పగించాలని పోలీసు శాఖ ఆదేశించింది. ఈ మేరకు పోలీసు శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఆయుధాలను అప్పగించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా పోలీసు స్టేషన్ల అధికారులను ఆదేశిం చింది.

ఈ ఆయుధాలను ఎన్నికలు ముగిసిన తరువాత జూన్ ఆరవ తేదీ తరువాత సంబంధిత వ్యక్తులు తిరిగి తీసుకోవచ్చని పోలీసు శాఖ వెల్లడించింది.

### వివాదాల్లో ఖాకీలు..

## పది మందిపై వేటు

### ఎస్పీకి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు

**వేములవాడ, ప్రభాతవార్త:** పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారు. ఎప్పటి కప్పుడు ఉన్నతాధికారులు చర్యలు చేపడు తున్న తీరు మారడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఐదు మంది బ్లూకోట్, నలుగురు హోంగార్డులపై చర్యలు చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణలో పారదర్శకంగా వ్యవహరించాల్సిన కొందరు ఖాకీలు పక్కదారి పడుతున్నారు. రాజకీయ, భూమి వివాదాల్లో సెటిల్మెంట్లు చేస్తూ, ఇసుక మాఫియాతో బేరసారాలను సాగించి పోలీసు శాఖకు మచ్చ తీసుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వస్తున్న ఆరోపణలతో శుక్రవారం ఐదు మంది బ్లూకోట్, నలుగురు హోంగార్డులు, ఒక రైటర్‌పై వేటు వేశారు.

విధుల్లో అలసత్వం వహించినందుకు పది మందిపై చర్యలు చేపట్టి జిల్లా కేంద్రానికి అటాచ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. సివిల్ వివాదాలో జోక్యం వద్దంటున్న ఎస్పీ ఆదేశాలను సైతం పక్కకు పెట్టి అలసత్వం వహించినందుకు గాను పోలీసులపై చర్యలు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

అక్రమ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నారన్న సమాచారం జిల్లా ఎస్పీకి తెలియడంతో వారిపై వేటు పడింది. జిల్లాలోని ఒకే పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న పది మందిపై సస్పెన్షన్ ఆర్డర్ రావడంతో పోలీసు వర్గాల్లో ఆందోళన నెలకొంది.

# తెప్పపై మురిసిన మలయప్ప

**తిరుమల, మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి తిరుమలలోని ఆలయ పుష్కరిణి లో జరుగుతున్న సాలకట్ల వార్షిక తెప్పో త్సవాల్లో మూడవరోజు శుక్రవారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి దర్శన మిచ్చారు. సాయంత్రం ఆలయం నుండి నాలుగు మాఢవీధుల్లో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు చేరుకుని ఇక్కడ తెప్పపై ఉత్సవ వమూర్తులన్ు వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఉభయదేవేరులను, స్వామి వారిని కొలువుదీర్చి భక్తుల గోవింద నామ స్మరణల మధ్య తెప్పను కదిలించారు. పుష్కరిణిలో నాలుగు చుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన జీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఓలు నంద కిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2 టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చ కులు, భక్తులు పాల్గొన్నారు.



# ఒకే ఐఎఎస్‌కు 6 కీలక శాఖల బాధ్యతలు

### అన్నింటికీ న్యాయం చేసేనా?

### అధికారవర్గాల్లో హాట్ టాపిక్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ఒకరికి ఒక కీలక బాధ్యత అప్పగిస్తే దానికి న్యాయం చేయాలంటే రాత్రి పగలూ కష్టపడాల్సి ఉంటుంది. అలాంటిది ఒక్కరికే ఏకంగా 6 శాఖలకు సంబంధించిన కీలక బాధ్యతలు అప్పగిస్తే దేనికి ఎంత వరకూ న్యాయం చేస్తారనేది ఉన్నతాధికారవర్గాల్లో చర్చనీయాంశమైంది. ఐఏఎస్ బుర్రా వెంకటేశంకు తెలంగాణ సర్కార్ బాధ్యతపై బాధ్యతలు మరిన్ని అప్పగిస్తోంది. ఈ విధంగా ఏకంగా 6 కీలక శాఖలకు సంబంధించిన బాధ్యలు అప్పగించడం ఇప్పుడు సర్వత్రా ఉద్యోగ వర్గాల్లో ఆసక్తికరంగా తయారైంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టగానే సీనియర్ ఐఎస్ వెంకటేశంను విద్యా శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ఈ పదవి బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, ఈ క్రమంలోనే ఆయనకు అదనంగా కాలేజీ విద్యా శాఖ కమిషనర్‌గాను, సాంకేతిక విద్య శాఖ కమిషనర్‌గాను అదనపు బాధ్యతలు అప్పగించింది. మరోసారి తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్‌గా మరింత బాధ్యతలను పెంచింది. ఈ క్రమంలోనే ఆయనకు మరోసారి బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇటీవల కొత్తగా రాష్ట్రానికి వచ్చిన గవర్నర్‌కు సెక్రటరీగా తాజాగా ఇప్పుడు మరోసారి ఇంకో పెద్ద బాధ్యతను ప్రభుత్వం ఆయనకే అప్పగించింది. అసలే గవర్నర్ తెలంగాణతో పాటు ఆయన మరో రెండు రాష్ట్రాలకు బాధ్యతలు వహించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న ఆయనకు తెలంగాణ బాధ్యతలను అప్పగించారు. తెలంగాణతో పాటు, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఆయనే ఉంటారు. అంటే ఝార్ఖండ్, తెలంగాణ రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేయడంతో పాటు, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ బాధ్యతలను చూస్తారు. ఈ నేపథ్యంలో గవర్నర్ తరచూ మిగిలిన రాష్ట్రాలక వెళ్లాల్సిన బాధ్యత ఉంటుంది. దీంతో గవర్నర్ కార్యక్రమాల నిర్వహణ అతా సెక్రటరీయే పూర్తి స్థాయిలో చూడాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే వెంకటేశంకు అన్నీకీలకమైన శాఖలు ఉండటం, తాజాగా గవర్నర్ కార్యదర్శిగా మరోమారు అప్పగించడంతో వీటన్నింటినీ ఒక్కరే ఎలా, ఎంత వరకూ న్యాయం చేయగలరనే దానిపై అధికారవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ సాగుతోంది.

# బొల్లారంలో నిషేధిత డ్రగ్స్ స్వాధీనం

### తనిఖీల్లో 90 కిలోల మాదకద్రవ్యాలు పట్టివేత

### డ్రగ్స్ తయారీ కేంద్రంగా పిఎస్ఎన్ మెడికేర్ పరిశ్రమ

### సమగ్ర దర్యాప్తు చేపట్టిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

**హైదరాబాద్ (పటాన్‌చెరు), మార్చి 22, ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం పారిశ్రామికవాడలో భారీగా డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. దాదాపు 9 కోట్ల రుపాయలు విలువచేసే డ్రగ్స్‌ను స్వాధీన పర్చుకున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు వెల్లడించారు. ఇంటర్‌పోల్ సహాయంతో ఓ కంపెనిలో సోదాలు నిర్వహించారు. నిషేదిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా గుర్తించిన అధికారులు, 90 కిలోల మెపేడ్రిన్ డ్రగ్స్‌ని అధికారులు స్వాధీన పర్చుకున్నారు. దీని విలువ మార్కెట్లో 9 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.


గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో పరిశ్రమ కార్యనిర్వాహకురాలు కస్తూరి రెడ్డిని డ్రగ్ కంట్రోల్ అధికారులు అరెస్టు చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు తేల్చారు. అదే విధంగా నగరంలో కూడ డ్రగ్స్‌పై సప్లై చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టనున్నట్లు డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడులతో బొల్లారం పారిశ్రామిక వాడ దద్దరిల్లింది.

# శ్రీవారి అభిషేకసేవలో బల్వంత్ వెంగ్‌సర్కార్

**తిరుమల, మార్చి 22ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున అభిషేకసేవలో భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ ఛైర్మన్,మాజీ క్రికెటర్ దిలీప్ బల్వంత్ వెంగ్‌సర్కార్, రాష్ట్ర దేవా దాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్ పాల్గొన్నారు. వేకువజామున వీళ్ళు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారి విశేషమైన అభిషేకసేవలో పాల్గొని కానుకలు సమర్పించారు.రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రూప్స్ ఉద్యోగాలు, టీచర్ పోస్టులను పెంచాలి

## ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, అనంతయ్య తదితరులు

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** గ్రూప్ 1,2,3,4 పోస్టులను, అలాగే టీచర్ పోస్టులను పెంచి ఉద్యోగాల భర్తీ చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బిసి ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కొందరు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోటాలో భర్తీ చేయాల్సిన గ్రూప్1,2,3,4 సర్వీస్ ఉద్యోగాలను పూర్తిస్థాయిలో లెక్కించకుండా నామమాత్రంగా లెక్కించి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికే అన్నిశాఖలల్లో అడ్‌హక్ ప్రమోషన్ల పేరుతోభర్తీ చేసి అన్యాయం చేశారని గ్రూప్2లో 2200లకుపైగా పోస్టులకు ఖాళీగా ఉంటే కేవలం 789 పోస్టులనే భర్తీచేస్తున్నట్లు ప్రకటించా రన్నారు. అలాగే గ్రూప్3లో 3వేలకుపైగా ఖాళీలు ఉంటే 1389 ప్రకటించారన్నారు. అంతేకాకుండా గ్రూప్4లో 25వేలకు పైగా ఉన్న ఖాళీలల్లో కేవలం 800 పోస్టులను ప్రకటించారన్నారు. టీచర్‌పోస్టులు 25వేల ఖాళీలు ఉంటే 11వేలు ప్రకటిం చారన్నారు. కావున సిఎం రేవంత్‌రెడ్డి వీటిపై దృష్టిసారించి నిరుద్యోగ యువతకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా ప్రభుత్వం యంత్రాంగం లోకి తీసుకువస్తే సమర్థవంతమైన ,అవినీతి రహిత పాలన లబభిస్తుందని కావున ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేష్, నందగోపాల్, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతో బ్యాంకు అకౌంట్ల సీజ్

### ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ సర్కారు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాజకీయ దురుద్ధేశ్యయంతో కాంగ్రెస్ బ్యాంకు అకౌంట్ సీజ్ చేశారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి బాండ్లపేరిట ఫండ్స్ పేరిట ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతూ వేల కోట్ల మాత్రం దండుకొంటున్నదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాలుగు బ్యాంకులలో 11 అకౌంట్లను సీజ్ చేశారు.

210కోట్ల రూపాయల డొనేషన్‌లో 14లక్షల క్యాష్ లావాదేవిలు జరిగిందని చిన్నకారణంతో అకౌంట్ సీజ్ చేశారని ఇది బిజెపి కుట్రలో భాగమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు అకౌంట్స్ సీజ్ చేయడం డబ్బులు వాడకుండా ఆంక్షలు పెట్టడం విధించడం ప్రజాస్వామిక వాతావరణాన్ని కలుషితం చేయడం అని అన్నారు.దేశ చరిత్రలో పొలిటికల్ పార్టీలు ఆదాయపన్ను కట్టలేదని రాజకీయ దురుద్దేశం తో చేశారని అన్నారు. ఎలక్ట్రో బాండ్స్ విషయంలో 50శాతం బిజెపి ఖాతాలోకి వెళ్ళాయి అని అన్నారు.మెగా కంపెనీ 170కోట్లరూపాయలు బిజెపికి బాండ్ ఇచ్చింది. తొమ్మిది ఏళ్ళలో బిజెపి డొనేషన్లు 10రెట్లు పెరిగాయి. దర్యాప్తుసంస్థలను గుప్పిట్లో పెట్టుకొని బిజెపి దౌర్జన్యాలకు పాల్పడుతోంది అని ఆయన అన్నారు. మతం దేవుడు అక్షింతలు పేరిట బిజెపి మళ్ళీ అధికారంలోకి రావాలని ఎత్తులు వేస్తున్నదని ఆయన విమర్శించారు. బిజెపి హాయాంలో గ్యాస్ ధరలు పెరిగాయని పెట్రోల్‌డీజిల్ ధరలు పెంచి కార్పొరేట్ కంపెనీలకు న్యాయం చేసిందని అన్నారు. పేదలకు అన్యాయం చేసిన బిజెపి దేశప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో బుద్ధిచెప్పాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ లేబర్ పార్టీ విలీనం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** టిపిసిసి కార్య నిర్వహణ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ లేబర్ పార్టీ కాంగ్రెస్‌లో శుక్రవారం విలీనం అయింది. తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షుడు రమేష్‌ఆయన తోపాటు వందలాది మంది కార్యవర్గసభ్యులు ఇతర కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరినారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ మాట్లడుతూ కాంగ్రెస్ పేదల పార్టీ అని పేదరికం తొలగించాలని గరీబ్‌లను హఠావో చేయాలని ఇందిరాగాంధీ పిలుపు ఇచ్చిన సందర్భంను ఆయన గుర్తుచేసుకున్నారు. లేబర్ పార్టీ విలీనం మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ వందరోజుల పాలనలో అనేక సంక్షేమపథకాలు అమలు చేసిందని వివరించారు.

# ఏప్రిల్ 5నుండి 13వరకు కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,మార్చి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 5వతేదీ నుండి 13వతేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 4న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8.30గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఏప్రిల్ 5వతేదీ శుక్రవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనం, ఏప్రిల్ 6వతేదీ శనివారం ఉదయం చిన్న శేషవాహనం,రాత్రి హంస వాహనం, 7వతేదీఉదయం సింహపువాహనం,రాత్రి ముత్యపుపందిరివాహనం, 8న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 9వతేదీ మంగళవారం ఉదయం పల్లకీ ఉత్సవం,రాత్రి గరుడవాహనం, 10న ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 11వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, 12వతేదీ శుక్రవారం ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 13వతేదీ శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.



వార్త

అడుగు తర్వాత అడుగు వేసుకుంటూనే ఏ నిచ్చెన అయినా ఎక్కడం అవసరం.

-అర్బత్ నాట్

# సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన, కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాలనిజం అనిపిస్తుంది. ఆర్థిక, అంగ, అధికార, రాజకీయ బలం ఉన్నవారు తప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తి చూపడానికి కూడా జంకే దురదృష్టపు రోజులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవ జాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల నియంత్రణలో అటుపాలకులు కానీ, ఇటు అధికార యంత్రాంగంకానీ సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగాఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. ఏకంగా నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. అయినా ఒకటి, రెండు కాదు. వేలాది టన్నుల మాదకద్రవ్యాలు తరలిరావడం ఆందోళన కలిగిస్తున్నది. ఈ మత్తుపదార్థాలు పట్టుబడుతున్నా, కేసులుపెట్టి జైళ్లకు పంపుతున్నా అవేమీ ఆగడం లేదు. సరఫరా అవుతన్న దాంట్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది అధికారవర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఇప్పుడు ఎక్కడ పట్టుకున్నా వందల కోట్లల్లో పట్టుబడుతుంది. రెండేళ్ల కిందట విజయవాడ చిరునామాతో అఫ్ఘానిస్థాన్ నుంచి వచ్చిన వేలకోట్ల రూపాయల విలువైన హెరాయిన్ గుజరాత్‌లో ముంద్రాపోర్టులో పట్టుబడడం సంచలనం అయితే ఇప్పుడు తాజాగా ఎన్నికల తరుణంలో నేరుగా బ్రెజిల్ నుంచి విశాఖపోర్టుకే లక్షలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడడం గురువారం పెను సంచలనంగా మారింది. సిబిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నది. గతంలో కేరళ సమీపంలో, అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అప్పట్లో అధికార వర్గాలు అంచనా వేశాయి. ఆ తర్వాత కూడా అరేబియా సముద్రంలో పట్టుబడుతూనే ఉన్నాయి. ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. నావికాదళానికి చెందిన అధికారులు చేస్తున్న తనిఖీల్లో పట్టుబడుతున్నవి, అలాగే విమానాశ్రయాల్లో పట్టుబడుతున్నవి కూడా కస్టమ్స్ అధికారుల తనిఖీల్లో కనుగొన్నవి, ఇక్కడాఅక్కడా అని కాదు నిత్యం ఈ తనిఖీల్లో పట్టు బడుతున్నాయి. ఆహార సరఫరా ముసుగులో మత్తుపదార్థాల రవాణా, పంపిణీ చేస్తున్న బాగోతం దేశంలో పలురాష్ట్రాల్లో వెలుగుచూస్తూనే ఉన్నది. పంజాబ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, గోవా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నదని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబయి మహానగరం కొకైన్‌కు కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించక తప్పడంలేదు. ఇక అధికారుల కళ్లుగప్పి ఎన్నివందల టన్నుల మాదకద్రవ్యాలు తరలిస్తున్నాయో అంచనాలకే అందవు. ఇక గంజాయి సాగు దేశంలో అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు అవుతున్నట్లు సమాచారం. అప్పుప్పుడు ఎక్సైజ్‌శాఖ అధికారులు దాడులుచేసి గంజాయి పంటను ధ్వంసం చేస్తున్నా రెండు, మూడునెలల్లో యథావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఈ సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతాల్లో ఉన్న అమాయక రైతు కూలీలు కేసుల్లో ఇరుక్కుంటున్నారు. ఏళ్లతరబడి కోర్టులచుట్టూ తిరుగుతున్నారు. సూత్రధారులు మాత్రం తమచేతికి మట్టి అంటకుండా మళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. అందుకే గంజాయి ఆంధ్రప్రదేశ్ నుంచి దేశమంతా సరఫరా అవుతున్నదని వస్తున్నవార్తలను ఖండించలేనిపరిస్థితి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది కోట్లవిలువైన వ్యాపారం జరుగుతున్నది. తరచుగా నైజీరియన్లు పట్టుబడుతున్నారు. వారిని పట్టుకొని కేసులుపెట్టి, జైలుకుపంపించి శిక్షలువేయించినా తిరిగి వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, చట్టాలన్నా, జైళ్లన్నా ఈ వ్యాపారులకు భయభక్తులు లేవనే విషయం మళ్లీమళ్లీ పట్టుబడుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తంమీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి ఈ మత్తులోకి దించుతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ఈమత్తుకు అలవాటుపడిన పిల్లలను మాన్పించేందుకు తల్లిదండ్రులుపడుతున్న వ్యయప్రయాసలు అన్నీ ఇన్నీ కావు. బయటకు చెప్పుకోలేరు. అలాని మాన్పించే ప్రయత్నం కోసం డాక్టర్ల వద్దకు వెళ్లకుండా ఉండలేరు. ఎంతటి మానసిక వేదనకు గురవుతున్నారో మాటల్లో చెప్పలేం. కొన్ని నగరాల్లో సిగరెట్లల్లో మాదకద్రవ్యాలు నింపి అమ్ముకుంటున్నారు. మాదకద్ర వ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపాల్సిన తరుణమిది. అవసరమైతే చట్టానికి మరింతపదును పెట్టాలి. వినియోగం, ఉత్పత్తి, నిల్వవ్యాపారానికి పాల్పడడం అత్యంత తీవ్రమైన నేరాలుగా కొన్నిదేశాలు పరిగణిస్తున్నాయి. వియత్నాం, కాంబోడియా, థాయిలాండ్ లాంటి దేశాలు ఈ నేరానికి ఏకంగా మరణశిక్షను విధిస్తున్నాయి. పాలకులు అలాంటి కఠిన శిక్షలవైపు దృష్టి సారించాలి. పాత్రధారులతోపాటు సూత్రధారులను కూడా పట్టుకోవాలి. అందులో ఏమాత్రం జాప్యం చేసినా ఈజాడ్యం యువతపై తీవ్ర ప్రభావం చూపి, నేరప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

సరిదిద్దకుండా వదిలేసిన తప్పులను మించిన ఆపదలు మరేమీ ఉండవు



వివేకానంద

ఇతరులు అనుసరించడానికి తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## పబ్లిక్ రిలేషన్స్ ముఖ్యం

**సామాన్య** ప్రజలతో ఎలాంటి సంబంధం లేకుండా ఖరీదైన బెంజికార్లలో తిరగడం పెద్ద పెద్ద భవనాల్లో, ఎసి రూముల్లో కూర్చుని విలాసవంతమైన జీవితాలు గడపడం సినిమా స్టార్‌లకి, బడా వ్యాపారస్తులకు, కార్పొరేట్ శక్తులకు చెల్లుతుంది. కానీ రాజకీయ నాయకులకు ఇలాంటి కుదరవు. వారు పేదలు, సామాన్య జనాల గురించి ఆలోచిస్తూ వారిమధ్యకొచ్చి తిరుగుతుండాలి. కష్టసుఖాలు తెలుసుకుంటుండాలి. ఇలా ఉండే నాయకులువెంటనే కాకపోయినా కొంతకాలానికైనా ఫైన్‌అవుతారు. రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులను పొందుతారు. గతంలో పనిచేసిన కొందరు ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు, సెక్యూరిటీ ప్రాబ్లమ్ ఉన్నా లెక్క చేసేవారు కాదు. ప్రజల గుంపులోకి వెళ్లిపోతుండేవారు వారి సమస్యలను పరిష్కరించడంలో శ్రద్ధ చూపుతుండేవారు. నాటి పాలకులకి మాటల కన్నా చేతలు ఎక్కువగా ఉండేవి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వాహనాలపై పర్యవేక్షణ అవసరం

**విద్యార్థులను** బడికిచేర్చే ఆటోలభద్రత ప్రశ్నార్థకంగా మారింది. ఆటో డ్రైవర్ల అత్యాశ తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రైవేట్ బస్సులకు ఫీజులు చెల్లించే స్థోమత లేని కారణంగా తప్పని పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటోలో పంపించాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రధాన పట్టణాల్లో ఉదయం 9గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత నగర వీధుల్లో కిక్కిరిసి బడిఆటోలు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్క ఆటోలో కనీసం 10 నుంచి 14 మంది విద్యార్థులను కుక్కేస్తున్నారు. స్కూల్స్ చేర్చే ప్రైవేట్ వాహనాలపై పర్యవేక్షణ లేకపోవడం కలవరానికి గురి చేస్తోంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవునుచూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవుకూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమయం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-ఎం.సుధాకర్‌గౌడ్, కరీంనగర్

## కాంగ్రెస్‌కు కష్టమే

**ముఖ్యమంత్రి** రేవంత్‌రెడ్డి పనితనంలో వేగాన్ని కనబరుస్తున్నారు. ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు ఎన్ని విమర్శలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ ఆరు గ్యారెంటీల అమలుకోసం ప్రయత్నిస్తూ ముందుకు పోతున్నారు. తమది చేతల ప్రభుత్వమని నిరూపిస్తున్నారు. ఇంతకుముందు పనిచేసి, ముఖ్యమంత్రులకు భిన్నమైన పాలన అందిస్తున్నారు. రేవంత్ రెడ్డి పాలన ఇలానే కొనసాగి పేద ప్రజానీకం సుఖ సంతోషాలతో ఉండాలంటే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడాలి. బిజెపి గెలిస్తే రేవంత్‌రెడ్డి హయంలో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కష్టాలు తప్పవు. ప్రభుత్వ మనుగడ కూడా ప్రశ్నార్థకమవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## ఓటు రూటు మారుతున్నది!

**ఒకనాడు** ఎన్నికల్లో నిలిచేనాయకులు ప్రజలు తమను గెలిపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామనే వారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పి ఓట్లు అడిగేవారు. సేవాభావంతో మెలుగుతామని హామీ ఇచ్చేవారు. కానీ నేడు ఎన్నికల ప్రచారంలో ఆతరహా ప్రస్తావన తగ్గిపోతున్నది. ఎంత సేపటికీ కరెంట్‌ఫ్రీ, బస్సు ఫ్రీ, వంటగ్యాస్ ఫ్రీఅంటూ ఉచితాల లిస్టు ఏకరువు పెడుతున్నారు. ఇంకా పెన్షన్ పెంచుతాం, యువతకు నిరుద్యోగ భృతి పెంచుతాం అంటూ ప్రలోభాల ఎరకు గురి చేస్తున్నారు. ఇంకా మద్యపాన ప్రియులకు మందుఇస్తాం, ఓటిస్తే మాకు నోటిస్తాం అని తెగబడి చెప్తున్నారు. ఈ విధంగా తయారైంది మన నాయకుల పోకడ. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి విలువైన ఓటు ఉచితాల రూటు పట్టిపోవడం ప్రలోభాల ఎరలో చిక్కుకుపోవడం విచారకరం.

-తాతినేని, తులసీమోహన్, గుంటూరుజిల్లా

## వేసవి జాగ్రత్తలు

మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. ఎండకు గొడుగులు పట్టుకునే అవకాశం ఏర్పడుతుంది. దాహం కోసం వాటర్ బాటిల్‌లు అందుబాటులో ఉండాలి. తెల్లటిటవల్ తలకు చుట్టుకోవాలి. ఏప్రిల్ నెలలో వడగాలులు ఉధృతం అయ్యే అవకాశం ఉంది. అవసరమైతేనే కల్తీలేని చల్లటిపానీయాలను తీసుకోవాలి. విద్యార్థులకు వేసవి సెలవుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు స్నేహితులతో కలిసిఈతలు కొట్టడం, ఎండ సమయంలో వాహనాలు నడవడం వంటివి చేయరాదు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐక్యతతోనే లక్ష్యం సాధ్యం!

**కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడి ధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలు చేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయపడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజల నుండి మద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం.**

డాక్టర్ తిరునహరి శేషు

వంద రోజుల పరిపాలనలో ఒక ప్రభుత్వ పనితీరుని అంచనా వేయటం అంత సహేతుకం కాదు కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమాలను, ప్రభుత్వ ఉద్దేశాలను తెలుసుకోవడానికి 100 రోజుల సమయం సరిపోతుందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడో పర్యాయం జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మొదటిసారి విజయం సాధించి డిసెంబర్ 3న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి వంద రోజులు అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై అటు ప్రజలు ఇటు రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. మార్పుకావాలి కాంగ్రెస్ రావాలనే నినాదంతో శాసనసభ ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్‌పార్టీ దరిదాపు దశాబ్దకాలం పాటు పాలించిన బిఆర్ఎస్ పార్టీని కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన నేపథ్యంలో ఈ వందరోజులలో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయబోతుందనే నమ్మకం కలిగిందనే చెప్పాలి. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఒక దశాబ్దం పాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టక పోవడం వలన ఆపార్టీ ఓటమి పాలైంది అనే విషయాన్ని చెప్పాలి. పాలన ప్రజల కేంద్రంగా కాకుండా ప్రజల అభీష్టం మేరకు కాకుండా ప్రాజెక్టులు పథకాలు, ప్రభుత్వ విధాన నిర్ణయాలు అన్ని ప్రభుత్వ అధినేత అభీష్టం మేరకే తీసుకున్నారనే అభిప్రాయం కలగక మానదు. నాటి ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను నెరవేర్చటంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని ప్రజలు భావించారు. కాబట్టే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుండి దించివేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలు లాంటి ప్రధాన అంశాల విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఆ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణమైందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వందరోజులలో శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకి హామీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలులోకి తెచ్చినమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్తు వినియోగించే గృహాలకి ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు లాంటి హామీలను అమలులోకి తీసుకురావటం ఆరు గ్యారంటీల అమలు కోసం బడ్జెట్‌లో 53000 కోట్ల రూపాయలను కేటాయించటంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో ముఖ్యంగా మహిళా వర్గాలలో నమ్మకం కలిగిందనే చెప్పాలి. విద్యుత్ బిల్లులు గ్యాస్ సిలిండర్ ధరలు భరించలేని, పేద మధ్యతరగతి వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీల అమలు ఊరట నిలిచిందనే చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత



ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల ద్వారా లబ్ధి పొందటానికి అభయహస్తం కింద దరిదాపు ఒక కోటి 25 లక్షల మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారంటేనే ఆరు గ్యారెంటీలపై ప్రజలు పెట్టుకున్న ఆశలను అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజులలో గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేయకుండా వదిలి వేసిన పోలీస్ కానిస్టేబుల్స్, నర్సింగ్ ఆఫీసర్స్ సింగరేణి గురుకులాలకు సంబంధించిన ఉద్యోగాల భర్తీకి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించిన 31 వేలమంది నిరుద్యోగులకు, ఉద్యోగనియామక పత్రాలు అందజేయటమే కాదు. రాష్ట్రంలో ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన ఈఎస్సీ ఎస్సీని ప్రక్షాళన చేసే యువత నిరుద్యోగులు, విద్యార్థులలో ఒక విధంగా నమ్మకం కలిగించారనే చెప్పాలి. గ్రూప్‌వన్ కొత్త నోటిఫికేషన్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ ఇవ్వటం కూడా నిరుద్యోగులలో ప్రభుత్వం పట్లనమ్మకం పెంచిందనే చెప్పాలి. గత ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి ముఖ్యంగా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి నిర్మాణంలో నాణ్యతా లోపాలను రాష్ట్ర ప్రభుత్వంపై మోపిన అప్పుల భారాన్ని శ్వేతపత్ర రూపంలో ప్రజల ముందు పెట్టడమే కాదు. రాష్ట్ర అభివృద్ధికి దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొని 43 వేలకోట్ల రూపాయల పెట్టుబడులకి సంబంధించిన ఒప్పందాలను వివిధ కంపెనీలతో చేసుకోవటంతోపాటు గత ప్రభుత్వానికి భిన్నంగా కేంద్రంతో ఫెడరల్ స్ఫూర్తితో స్నేహ సంబంధాలను మెరుగుపరుచుకొని నిధులను అనుమతులను సాధించడానికి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నాలే కృషి రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలను విజ్ఞప్తులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లటం కూడా ప్రజలలో ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచింది. ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడునెలల్లోనే రెండు ఎలివేటెడ్ కారిడార్లకు కేంద్ర నుండి అనుమతులు సాధించటం ప్రధాన మంత్రి రాష్ట్రపర్యటన వచ్చిన సందర్భంగా 11 అంశాలతో కూడిన వినతి పత్రం అందించటం, హైదరాబాద్ లాంటి కీలకమైన నగర అభివృద్ధికి మూడుఅంచెల విధానం చేపట్టటం రాష్ట్ర అభివృద్ధిపట్ల కొత్త ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతకాంగ్రెస్ ప్రభుత్వాలకు భిన్నంగా కనిపిస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగ ఆ కాంగ్రెస్ సాంస్కృతికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సమిష్టిగా కలిసి పనిచేస్తున్నారనే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత మునుపెన్నడూ చూడని ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలంగా కనిపిస్తుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నాన్చుడిధోరణి కాకుండా వేగంగా నిర్ణయాలు తీసుకోవటం కూడా ప్రజలు హర్షిస్తున్నారు. ఇంటర్మీయట్ పరీక్షల సందర్భంగా ఒక్క నిమిషం నిబంధన విద్యార్థులకు నష్టం చేస్తుంది. ఆందోళన కలిగిస్తుందనే విషయం ప్రభుత్వం దృష్టికిరాగానే ప్రభుత్వం తక్షణం స్పందించి చర్యలుచేపట్టడం ఇందుకు ఉదాహరణ. ఈ వందరోజులలో మాది ప్రజాపాలన మేము ప్రజా సేవకులమని నిరూపించుకోవడానికి కాంగ్రెస్‌ప్రభుత్వం తాపత్రయ పడినట్లుగానే కనిపిస్తుంది. భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలమేరకు జనరంజకంగా పాలిస్తే ప్రజలనుండిమద్దతు లభిస్తుంది అనటంలో సందేహంలేదు. ఆ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నిర్ణయాలు ఉండాలని ఆశిద్దాం. ●

# మానవ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోన్న వాతావరణం

ఎక్కులూరి నాగార్జున్‌రెడ్డి

ప్రకృతి తన సహజమైన నీరు, ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్, చక్రీయ విధానాలతో పర్యావరణంలో సామరస్యత నేర్పుతూ మొదట్లో మానవుడు తనచర్యల ద్వారా పర్యావరణానికి ఏ ఇబ్బంది కలుగని విధంగా జీవించాడు. కాని కాలక్రమేణా మన జీవన శైలిని మార్చుకునే క్రమంలో ప్రకృతి నిర్వహిస్తున్న సమతాస్థితికి ఆటంకాలు కలిగిస్తున్నాడు. తన ఆశలు అవసరాలు తీర్చుకుని వాటికోసం ప్రకృతిలోని సహజ వనరులను విపరీతంగా వాడుకోవడం మొదలుపెట్టి తన మనుగడకే ప్రమాదం కొనితెచ్చుకుంటున్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి కారణంగా ప్రకృతి వనరులు తరిగిపోతున్నాయి. మానవుడు ప్రకృతిలో లభ్యమయ్యే ఎన్నో పదార్థాలను కృత్రిమంగా తయారు చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఎన్నో పరిశ్రమలు స్థాపిస్తూ ముందుకు దూసుకెళుతున్నాడు. ఇలా ఎన్నో సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ అభివృద్ధి కార్యకలాపాలతో ఎన్నోవ్యర్థ పదార్థాలు, పర్యావరణంలోకి వచ్చి దాన్ని భయంకరంగా కలుషితం చేస్తున్నాయి. దీంతో కాలుష్య భూగోళ ప్రక్రియగా మారింది. కాలుష్యానికి కారణాలు జనాభా పెరుగుదల, పట్టణాభివృద్ధి, అడవుల నరికివేత, ఇంధన దహనం మొదలైనవి కాలుష్యానికి కారణాలు. దుమ్ము, వాయువు, తేమ, వాసన, పొగ, పొగమంచు, ఆవిరులు వంటి మలినాలు మనుషులకు, మొక్కలకు నష్టం కలిగించే మోతాదులో వాతావరణంలో ఉంటే దాన్ని వాయు కాలుష్యం అంటారు. ఇది గాలిలోని సమతుల్యాన్ని దెబ్బతీసే జీవరాశులపై దుష్ప్రభావాలను చూపుతుంది. గాలిలో ఉండే కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫరాక్సైడ్, ఓజోన్, క్లోరోఫ్లోర్ కార్బన్, హైడ్రోకార్బన్, మోగ్ లోహాలు, ధూళీ వంటి కాలుష్య కారకాల వల్ల వాతావరణం కాలుష్యం అవుతుంది. కాలుష్య ప్రభావం వాతావరణం కాలుష్యం తీవ్ర ప్రభావాలను చూపుతూ మానవుని మనుగడనే ప్రశ్నిస్తున్న రోజులివి. కార్బన్ డై ఆక్సైడ్‌వల్ల దృష్టి కోల్పోవడం, తలనొప్పి, అలసట, స్పృహ కోల్పోవడం చివరకు మరణం సంభవించవచ్చు. నైట్రోజన్ ఆక్సైడ్ వల్లపళ్లు ఎర్రగా మారుట. శ్వాసకోశ సంబంధ వ్యాధులు కలుగుట, కిరణజన్య సంయోగక్రియ వేగం తగ్గి ఆకులు నాశనం అగుట, మానవ జీవ కణాలకు, లోహాలకు హాని కలిగించుట, సల్ఫరాక్సైడ్ వల్ల నైట్రోజన్ ఆక్సైడ్‌లతో కలిసి వర్షపు నీటితో వర్షాల రూపంలో భూమిని చేరుతుంది. దీంతో పురాతన కట్టడాలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. క్లోరోఫ్లోర్ కార్బన్‌వల్ల పరిశ్రమలకు వరాలు కాని పర్యావరణానికి శాపాలు అని చెప్పవచ్చు. చవకగా ఉండటం సులువుగా ఉపయోగించడం వల్ల శీతలీకరణ సామాగ్రిలో రాలుతున్నాయి. కాని ఇది చెడిపోతే వాతావరణంపై తీవ్రప్రభావాన్ని చూపి ఓజోన్‌పొరను విచ్ఛిక్తి చెందిస్తాయి. దీంతో సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహితకిరణాలు నేరుగా భూమిపై ప్రసారం చెందడంతో చర్మ కేన్సర్, దృష్టిలోపం మరణం సంభవించును. శిలాజ ఇంధనాల దహనాన్ని ఆపాలి. అటు ప్రభుత్వం, ఇటు అధికారులు తమ బాధ్యతలను సరిగానిర్వహించాలి. సామాన్యునికి వాతావరణంపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. ●

# వైద్యనారాయణుడు సుధాకర్

దామెర్ల సాయిబాబ

మరణించిన వారందరూ కీర్తిశేషులు కాలేరు. కీర్తించబడే సేవలు శ్రమ, నిస్వార్థంగా సమాజానికిఅందించిన వారు మాత్రమే కీర్తిశేషులవుతారు. డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకరరావు మరణం బంధుమిత్రులనేకాదు అనుచరులను, అభిమానులను ముఖ్యంగా ఆయనతో వైద్యసేవలు పొందిన ఎందరి మనసులనో కలచివేసే విషాదం. ప్రభుత్వ వైద్యుడుగా జీవితప్రస్థానం ప్రారంభించి ప్రజావైద్యుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాలుగున్నర దశాబ్దాలకు పైగా ఆయన అందించిన వైద్యసేవలు గురించి గొప్పగా చెప్పుకుంటారు. రోగి జేబును చూసి వైద్యంచేసే ఈ దురదృష్టపురోజుల్లో ఆయన ఎప్పుడూ డబ్బుకోసం వైద్యం చేయలేదు. అదొక విధిగా, ధర్మంగా భావించేవారు. గాంధీ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ డిపార్టుమెంట్ అధిపతిగా ఎదిగేవరకు నిరుపేదలకు ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. నిరుపేదలు అనారోగ్యసమస్యలతో తనవద్దకు వస్తే తన విభాగానికి సంబంధించిన సమస్య కాకపోయినా సంబంధిత డాక్టర్ల వద్దకు స్వయంగా ఆయనే వెళ్లి చికిత్స ఏర్పాట్లు చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. కొన్నిసార్లు మందుల కొనుగోళ్లకు చివరకు బస్సుఛార్జిలకు కూడా డబ్బులేకపోయినా ఆయనే ఇచ్చి పంపేవారు. ఇటు పేదలకే కాదు అటు సంపన్నులకు, రాజకీయ నాయకులకు ఉన్నతాధికారులకు వైద్యం అందించేవారు. ఆయన ఆకస్మిక మరణం అలాంటి వారి మనసులను అతలాకుతలం చేస్తున్నది. మందుల విషయం లోకూడా రాజీపడేవారు కాదు. కొన్ని హైడోసులను వ్యతి రేకించేవారు. ఒకసారి ఇలాంటి అనుభవం సాక్షాత్తూ తెలుగుదేశాధీశుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావుకు ఎదురైంది. ఎన్టీఆర్‌కు చక్కెర వ్యాధికి సంబంధించినంతవరకూ డాక్టర్ సుధాకర్‌రావు సలహాలు తీసుకొనేవారు. డాక్టర్ సుధాకర్‌రావును ఎన్టీఆర్ ఒకసారి పిలిచారు. తాను బలహీనంగా ఉన్నానని, బలం పెంచుకోవడానికి పలానా ఇంజెక్షన్ వాడవచ్చా అని అడుగుతూ ఒక చీటి చూపించారు. దానిని ఒక మిత్రుడు రాశాడని చెప్పారు. డాక్టర్ దిగ్భ్రాంతికి గురయ్యారు. అవి చాలా ప్రమాదకర ఔషధాలని, ఎమ్‌జిఆర్ ప్రాణాలు పోగొట్టుకున్నది ఇటువంటి మందులతో నేనని డాక్టరు సుధాకర్ ఎన్టీఆర్‌కు చెప్పారు. ఆ ఇంజెక్షన్ ఇవ్వడం వృత్తి పరమైన విలువలకు విరుద్ధమని, తాను ఆ పని చేయలేనని, స్పష్టంగా చెప్పడంతో ఎన్టీఆర్‌కు నచ్చలేదు. దాంతో ఎంతోకాలంగా కొనసాగుతున్న సంబంధాలు తెగిపోయాయి. ఎందరో వివిపిలకు ఆయన వైద్యం అందించేవారు. ఒక దశలో ఆయన ఉమ్మడిరాష్ట్రంలో ఉన్న అరడజన్ మంది సుప్రసిద్ధ డయాబెటిక్ స్పెషలిస్టుల్లో ఆయన ఒకరుగా గుర్తింపు తెచ్చుకున్నారు. దేశవ్యాప్తంగానే కాదు అంతర్జాతీయ సదుస్సులో పాల్గొని ప్రసంగాలిచ్చారు. వైద్యవృత్తి అంటే ఎనలేని అభిమానం. అందుకే కుమారుడు, కుమారైను, డాక్టర్లుగా చేయడమేగాక అల్లుడు, కోడలు కూడా డాక్టర్లనే తెచ్చుకొన్నారు. వైద్యవృత్తిపై అచెంచెల మక్కువ, సేవాతత్పరత లాంటి బలాలెన్నో ఉన్నా మానవ సహజమైన బలహీనతలు కూడా కొన్నిఉన్నాయి. రాజకీయ వ్యాపకంపై మక్కువ ఎక్కువ. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. తండ్రి శ్రీ యతిరాజారావు ఏడుసార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై పంచాయితీ రాజ్‌పరిషత్ ఛైర్మన్‌గా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా పని చేసా రు. తల్లి శ్రీమతి

## ఒక్క మాట



డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు

విమలాదేవి ఒకసారి ఎమ్మెల్యేగా వరం గల్ జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. సుధాకరరావు కూడా ఒకసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. క్రమేపీ రాజకీయమే ప్రధాన వ్యాపకంగా మారడంతో తనకు అత్యంత ప్రీతి పాత్రమైన వైద్యవృత్తికి కొంతదూరం అయ్యారు. అయితే రాజకీయాలకు అవసరమైన అత్యంత కీలకమైన, గజకర్ణ, గోకర్ణ టక్కుటమార విద్యలలో ఆరితేరకపోవడంతో అంతగా రాణించలేకపోయారు. రెండుసార్లు పరాజయంపాలయ్యారు. అందుకే ఆయన అభిమానులు, అనుచరులు డాక్టర్‌సాబ్ అమాయకుడు ఇప్పటి రాజకీయాలకు సరిపోడు అంటుంటారు. అటు రాజకీయాలు ఇటు వైద్యసేవలు అనుచరుల సమస్యలు, సమన్వయపరుచు కుంటూ వేళాపాళా లేకుండా నిర్విరామంగా తిరగడంతో ఆరోగ్యంపై ప్రభావం చూపింది. అప్పుడప్పుడూ ఆసుపత్రిలోచేరి చికిత్స చేయించుకుని బయటకు రావడం సాధారణం అయిపోయింది. మొన్న చివరిసారిగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేరారు. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు, సిస్టర్లు, సిబ్బంది ఆయనకు సుపరిచితులే. కొందరు డాక్టర్లు ఆయన్ను గురువుగా భావిస్తారు. చికిత్స విషయంలో ఎలాంటి లోపం లేకుండా సేవలందించారు. ఈ ప్రతినిధికి కూడా అప్పుడ ప్పుడూ వెళ్లిచూసి కొంతసేపు మాట్లాడే అవకాశం దక్కింది. ఈనెల 13వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఆసుపత్రికి ఈ ప్రతినిధి వెళ్లాడు. కొద్దిసేపు లోకాభిరామాయణం మాట్లాడుకున్న తర్వాత తనకు దోసె కావాలని అక్కడ ఉన్న తన శ్రీమతి విజయలక్ష్మిని అడిగారు. దోసె తిన్న తర్వాత మంచినీళ్లు, టీ తాగారు. కుమార్తె డాక్టర్ కార్తీక వచ్చారు. పదిన్నర గంటలప్రాంతంలో శ్వాస తీసుకోవడం కొంత ఇబ్బందిగా మారింది. సిస్టర్లు చేసిన ప్రయత్నాలు ఆయనకు సంతృప్తి నివ్వలేదు. డాక్టర్లకు సమాచారం అందడంతో నిమి షాల్లోనే డాక్టర్ శశికాంత్ చేరుకున్నారు. ఆయన్ను చూడగానే ఇబ్బందిగా ఉంది. తనను వెంటనే ఇన్సెంటివ్‌కేర్ యూనిట్‌కు మార్చాలని కోరారు. డాక్టర్ శశికాంత్‌కూడా మరో ఆలోచన లేకుండా ఆఘమేఘాలపై 11 గంటల ప్రాంతంలో ఐసియులోకి మార్చారు. అప్పటినుండి రాత్రి వరకూ మృత్యువుతో పోరాడిపోరాడి ఎనిమిది గంటల ప్రాంతంలో ఈ లోకం వీడిపోయారు. డాక్టర్‌సాబ్ మరణించారన్న వార్త తెలియగానే బంధుమిత్రులు పలువురు రాజకీయ నాయకులు విషణ్ణ వదనాలతో ఆసుపత్రికి చేరుకున్నారు. అంత్యక్రియలు ఆయన కోరికమేరకే మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం ఆయన స్వగ్రామం వద్దేకొత్తపల్లిలో చేయాలని, ఆరాత్రి యశోద ఆసుపత్రి మార్చురీలో ఉంచారు. మరుసటి రోజు ఉదయం ఆయనతో పనిచేసిన డాక్టర్లు, సిబ్బంది తదితరులు చివరిసారి కొద్ది సేపుచూసే అవకాశం కల్పించేందుకు ఆ నిర్ణయం తీసుకొన్నారు. ఉదయం ఆరుగంటల నుండే బంధుమిత్రులు డాక్టర్లు రాజకీయ నాయకులు రావడం ఆరంభం అయింది. కానీ డాక్టర్ సుధాకర్ భౌతిక కాయాన్ని సెల్లార్‌లోని పార్కింగ్‌లో ఉన్న చిన్న మార్చురీలో పెట్టడంతో దానిలోకి వెళ్లడం పూల మాలలు, పూలు సమర్పించి నివాళ్లు అర్పించడం ఇబ్బందిగా మారింది. అంత పెద్ద డాక్టరు, మరెంతో రాజకీయ నేపథ్యం ఉన్నా ఏమిటీపరిస్థితి అక్కడికి వచ్చిన ప్రముఖులు కూడా బాధపడ్డారు. ఈలోగా మాజీ మంత్రులు వస్తున్నారని సమాచారం అందడంతో హడావిడిగా ఆ శవాల గది నుంచి బయటకు తెచ్చిపెట్టారు. మాజీ మంత్రులు హరీష్‌రావు, కడియం శ్రీహరి, దయాకరరావు, పొన్నాల లక్ష్మయ్య మరికొందరు ఉన్నతాధికారులు వచ్చి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడనుండి 8.30 గంటలకు బయలుదేరి 11.30 గంటల ప్రాంతంలో వద్దేకొత్త పల్లికి చేరుకునేసరికి జనం అక్కడ కిటకిటలాడిపోతున్నారు. పల్లె జనంఅయితే దుఃఖం ఆపుకోలేక వలవలా ఏడ్చారు. ఆప్తుణ్ణి, ఆత్మీయుణ్ణి కోల్పోయిన వారిలా కలత చెందారు. అశ్రునయనాలతో, విషణ్ణవదనాలతో ఆయన అంతిమయాత్ర నాలుగు గంటలప్రాంతంలో ప్రారంభమై ఆరున్నర గంటలకు ఆయన కుమారుడు డాక్టర్ వెంకట్ అనంతరావు చితికి నిప్పంటించడంతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. అందుకే అంటారు మనం పుడితే తల్లిదండ్రులు సంతోషించాలి. బతికితే సమా జమే సంబరపడాలి. మరణిస్తే స్మశానం కూడా కన్నీరు పెట్టాలి. అదే జీవితం అంటారు. అలాంటి సార్థక మైన జీవితమాయనిది. ఒకసారి పదవివస్తే కోట్లాది రూపాయలు కూడపెట్టుకొనే ఈ దురదృష్టపు రోజుల్లో దశాబ్దాల తరబడి అటు సుప్రసిద్ధ వైద్యుడిగా, ఇటు రాజకీయాల్లో సేవలు అందించి తనకంటూ ఏమి సమకూర్చుకోకుండా, సంపాదించింది, వారసత్వంగా వచ్చిన సంపద ప్రజాసేవకు వెచ్చించిన నిస్వార్థపరుడు. అందుకే డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు కీర్తిశేషులు. ●



## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి..

### శిథిలాల కింద పడి ఒకరు మృతి, 30మందికి పైగా గాయాలు

**పాట్నా, మార్చి 22:** బీహార్‌లోని సుపాల్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న నాలుగులైన్ల వంతెన శుక్రవారం ఒక్కసారిగా పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. సుపాల్ జిల్లాలోని మరీచా సమీపంలో భైజాచ బకౌర్ మధ్య కోసీ నదిపై భారీ వంతెనను నిర్మిస్తున్న విషయం విదితమే. నిర్మాణంలో ఉన్న ఈ వంతెన శుక్రవారం ఉదయం 7 గంటలకు బ్రిడ్జిలోని కొంత భాగం కూలిపోయింది. అప్పటికే నిర్మాణపనులు జరుగుతుండడంతో శిథిలాల కింద పడి 30 మందికిపైగా కార్మికులు చిక్కుకుపోయారు. కార్మికుల ఆహాకారాలతో ఆ ప్రాంతం అంతా భయంకరంగా మారింది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గాయాలపాలైన తొమ్మిది మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు సుపాల్ డిఎం కౌశల్ కుమార్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కోసీ నదిపై రూ.1700 కోట్లకుపైగా వ్యయంతో వంతెనను నిర్మిస్తున్నారు. భగల్పూర్, ఖగారియా జిల్లాలను కలిపేలా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. 2014లో దీని నిర్మాణానికి బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ శంకుస్థాపన చేశారు. 2019 నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదం బీహార్‌లోని భాగల్పూర్‌లో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోవడాన్ని పోలి ఉందని పలువురు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో తాజా ఘటన రాష్ట్ర అధికార ప్రభుత్వం, ప్రతిపక్ష బిజెపి మధ్య మాటల వాగ్వాదానికి దారితీసింది.

# 2జి స్కామ్ కలకలం..సిఎం సోదరికి షాక్

**న్యూఢిల్లీ, మార్చి 22:** 2జి స్కామ్ కేసులో కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా, డిఎంకె ఎంపి కనిమొళి తదితరుల విడుదలైన సిబిఐ దాఖలు చేసిన అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టు శుక్రవారం విచారణకు అనుమతించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు అయిన తర్వాత యేళ్ల క్రితం నాటి 2జి స్కామ్ కేసు మరోసారి తెరమీదకు రావడంతో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా తయారైయింది. ఈ 2జి స్పెక్ట్రమ్ దుర్వినియోగం కేసు చాలా ముఖ్యమైనది కావడంతో ఇప్పుడు డిఎంకెకు పెద్ద ఇబ్బందిని తెచ్చిపెట్టింది. తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకె పార్టీకి 2జి స్కామ్ కేసు అప్రతిష్టను తెచ్చిపెట్టింది. 2జి స్కామ్ కేసులో డిఎంకె అధినేత, తమిళనాడు మాజీ సిఎం ఎం.కరుణానిధి కుమార్తె కనిమొళి తీహార్ జైలుకు వెళ్లారు. గతంలో 2జి స్కామ్ కేసు డిఎంకె పార్టీకి కష్టాలను తెచ్చిపెట్టింది. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్

### సిబిఐ పిటిషన్లకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



(యుపిఎ) ప్రభుత్వం ఏర్పడినప్పుడు డిఎంకె నాయకుడు ఎ.రాజా కేంద్ర టెలికమ్యూనికేషన్ మంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత 2జి స్పెక్ట్రమ్ కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. అంటే పబ్లిక్ బిడ్డింగ్‌కు బదులుగా ముందుగా వచ్చిన వారికి లబ్ధి చేకూరే విధానాన్ని అనుసరించారని ఆరోపణలు ఉన్నాయి. లక్షల కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని అప్పట్లో సెంట్రల్ ఆడిట్ కమిటీ ఆరోపించింది. దీని ఆధారంగా ఎ.రాజా, కనిమొళి సహా మొత్తం17మందిని అరెస్టు చేసి తీహార్ జైలుకు పంపించారు. అనంతరం అందరూ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ కేసులో నిందితులందరినీ నిర్దోషులుగా నిర్ధారించి 2018లో విడుదల చేశారు. ఢిల్లీ సిబిఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును సవాలుచేస్తూ సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఢిల్లీ హైకోర్టులో అప్పీలు దాఖలుచేశారు. ఈ అప్పీలుపై విచారణ పూర్తయింది. ఈపరిస్థితిలో సిబిఐ దాఖలు చేసిన అప్పీలును స్వీకరించాలా వద్దా అనేది ఢిల్లీ హైకోర్టు నిర్ణయించవచ్చు. ఈ సమయంలో 2జి స్కామ్ కేసులో సంబంధించి సిబిఐ అప్పీళ్లను స్వీకరిస్తామని ఢిల్లీ హైకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది.ఈ అప్పీళ్లపై మేనుంచి విచారణ చేపడతామని ఢిల్లీ హైకోర్టుతెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైన సమయంలో మరోసారి 2జిస్కామ్ తెరమీదకు రావడంతో తమిళనాడులోని డిఎంకెప్రభుత్వంతో పాటు ఇండియా కూటమిలోని పార్టీలకు ఇబ్బంది ఎదురైయిందని తెలిసింది.



## ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో' అందజేత

**థింపూ, మార్చి 22:** భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పోను' ప్రధాని నరేంద్ర మోడీ అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి థింపులో ల్యాండ్ అయ్యారు. తాజా పర్యటనలో భాగంగా భూటాన్ అత్యున్న పౌర పురస్కారం 'డ్యూక్ గ్యాల్పో'ను అందుకున్నారు.భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. ఈ పురస్కారాన్ని అందకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోడీకి 2021లోనే ప్రకటించారు. అప్పటి నుంచి ఆ దేశానికి వెళ్లే అవకాశం ప్రధానికి రాలేదు. ఇప్పుడు ఆ అవార్డును భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్మేల్ వాంగ్‌చుక్ చేతులు మీదుగా మోడీ స్వయంగా అందు. ఇరు దేశాల సంబంధాలను బలోపేతం చేసినందుకు, కొవిడ్ సమయంలో తొలి విడతలోనే 5 లక్షల టీకాలను అంద జేయడం వంటి చర్యలు తీసుకొన్నందుకు గాను మోడీ ఈ అవార్డులను ప్రధానం చేస్తున్నారు. దీన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ తాబ్గేతో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యాటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజులు అధికార పర్యటను శుక్రవారం ఉదయం భూటాన్ చేరుకున్నారు. కాగా వాస్తవానికి మోడీ నిన్ననే వెళ్లాల్సి ఉంది. అయితే, అక్కడ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా పర్యటన వాయిదా పడింది.ఒకరోజు ఆలస్యంగా ఇవాళ ఆ దేశ పర్యటనకు వెళ్లారు.

# తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారు

## కేజ్రీవాల్‌పై హజారే సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** లిక్కర్ పాలసీ స్కాం కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌పై సామాజిక కార్యకర్త అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాన ప్రతిపక్ష నేతలందరూ అతడికి మద్దతుగా నిలవగా, హజారే మాత్రం ఢిల్లీ సిఎంపై తీవ్ర విమర్శలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టి అరెస్ట్ అయ్యారని మండిపడ్డారు. తనతో కలిసి మద్యానికి వ్యతిరేకంగా గొంతెత్తి నిరసనలు చేసిన అరవింద్ కేజ్రీవాల్ లాంటి వ్యక్తి, ఈ రోజు మద్యం పాలసీ రూపొందించినందుకు బాధపడుతున్నానని అన్నారు. లిక్కర్ పాలసీపై కేజ్రీవాల్‌కు లేఖ రాశానని, కానీ ఆయన పట్టించుకోలేదన్నారు. తన సొంత లాభం కోసం పాలసీలు చేశారు కాబట్టే ఈడీ అరెస్ట్ చేసిందని దుయ్యబట్టారు. ఆప్ మద్యం పాలసీని రూపొందించకుండా ఉండాల్సిందని పేర్కొన్నారు. 'అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు సిగ్గుపడుతున్నా. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా నాతో ఉన్నప్పుడు నేను ఎల్లప్పుడూ దేశ సంక్షేమానికి ముందు ఉండాలని వారికి చెప్పాను. లిక్కర్ పాలసీని వదిలేయమని కేజ్రీవాల్‌కు చాలా సార్లు చెప్పారు. అయినా అతను వినలేదు. డబ్బులకు ఆశపడి పాలసీ రూపొందించారు. కేజ్రీవాల్ పరిస్థితి చూసి బాధగా అనిపించడంలేదు. ఇప్పుడు నేను అతనికి ఎటువంటి సలహా ఇవ్వను. అతను నా మాట వినలేదు. అయినా ఇప్పుడు ఏం చేయలేం. చట్టం తనపని తాను చేస్తుంది' అని అన్నా హజారే పేర్కొన్నారు. కాగా హజారే గతంలోనూ లిక్కర్ పాలసీకి వ్యతిరేకంగా మాట్లాడిన విషయం విదితమే. 2022లో ఆయన కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో 'మీరు సిఎం బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి లేఖ రాస్తున్నాను. ఎందుకంటే మీ ప్రభుత్వ రూపొందిని మద్యం పాలసీ గురించి ఇటీవల వార్తల్లో చూసి నేను బాధపడ్డాను. మద్యం లాగే, అధికారం కూడా మత్తుగా ఉంటుంది. మీరు అధికారం మత్తులో ఉన్నారని అనిపిస్తుంది' అని పేర్కొన్నారు. అన్నా హజారే 2011లో అవినీతి వ్యతిరేక ఉద్యమం ప్రారంభించారు. దీని నుంచే ఆమ్ ఆద్మీ పార్టీ అవతరించింది. ఆ సమయంలో కేజ్రీవాల్‌కు తన ఆశీస్సులు అందించి, రాజకీయాల నుంచి దూరంగా ఉన్నారు హజారే. అయితే ఆ తర్వాత ఆప్ పార్టీపై హజారే పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. కానీ కేజ్రీవాల్ అని ఆయన పార్టీ నేతలను కానీ హజారే విమర్శలపై స్పందించలేదు.

# కర్మ ఎవర్నీ వదిలిపెట్టదు..

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి కుమార్తె సంచనల వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌పై మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కుమార్తె శర్మిష్ఠ సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్మను ఎవరినీ వదిలిపెట్టదని, అప్పటి ఢిల్లీ సిఎం, కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అన్నా హజారే బృందం నిరాధార, బాధ్యతారాహిత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. షీలా దీక్షిత్‌కు వ్యతిరేకంగా బండిళ్ల కొద్దీ ఆధారాలున్నాయని ప్రకటనలు చేశారు. కానీ ఓ ఒక్క ఆధారం బయటపెట్టలేదని శర్మిష్ఠ ముఖర్జీ తెలిపారు. ఆమెపై తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తులకు ఇప్పుడు కర్మ వెంటాడుతోందని, ఫలితాన్ని అనుభవిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ మేరకు ప్రణబ్ కుమార్తె ఎక్స్‌లో స్పందించారు. 'ఆయన అన్నా హజారే గ్యాంగ్ కాంగ్రెస్ నాయకురాలు షీలా దీక్షిత్‌పై అత్యంత బాధ్యతారహితం, తప్పుడు ఆరోపణలు చేశారు. ఆమెకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ట్రంకు పెట్టెలకొద్దీ ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకూ ఎవరూ ఆ ట్రంకు పెట్టెను చూపించలేదు. కర్మ వెంటాడింది' అని శర్మిష్ఠ ట్వీట్ చేశారు. ఇంతకుముందు శర్మిష్ఠ ముఖర్జీ మాట్లాడుతూ, ఇటీవల పార్టీ, నాయకత్వంపై తాను చేసిన విమర్శలకు సోషల్ మీడియాలో కాంగ్రెస్ మద్దతుదారులు దుర్మార్గంగా ట్రోల్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హిమాచల్‌లో కాంగ్రెస్ సర్కారుపై నీలినీడలు

## బిజెపిలో చేరిన ముగ్గురు ఇండిపెండెంట్‌లు!




**సిమ్లా, మార్చి 22:** హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నీలినీడలు కమ్ముతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు రాజ్యసభ ఎన్నికల సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించి ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేశారు.ప్రతిపక్ష బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ సర్కారు తిరుగుబాటు చేశారు. దాంతో హిమాచల్ స్పీకర్ ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు. ఇటీవల షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం ఆ ఆరు స్థానాలకు ఉప ఎన్నికలకు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 68 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. మ్యాజిక్ ఫిగర్‌కు కేవలం 6 సీట్లు ఎక్కువగా కాంగ్రెస్‌కు వచ్చాయి. ఈ క్రమంలో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసింది. అందులో భాగంగా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటీ తిరుగుబాటు చేసి అనర్హత వేటుకు గురయ్యారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మందితో బొటాబొటి మెజారిటీ మాత్రమే ఉన్నది. మరో ఎమ్మెల్యే జేజారిన హిమాచల్ కాంగ్రెస్ సర్కారు కూలినట్టే ఈ క్రమంలో ఆ రాష్ట్రంలో గెలిచిన ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలతో బీజేపీ రాజీనామా చేయించింది. త్వంలో వాళ్ల బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఆరుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు, ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్‌లో ఎమ్మెల్యేల సంఖ్య 59కి తగ్గింది.

ప్రభుత్వ ఏర్పాటుకు 30 మంది మద్దతు అవసరం ప్రస్తుతం బీజేపీ 25 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఆరు అసెంబ్లీ స్థానా లకు జరిగే ఉప ఎన్నికల్లో ఆరుగు బీజేపీ అభ్య ర్థులు గెలిస్తే సభలో వారి బలం 31కి చేరుకుంది. ప్రభుత్వ ఏర్పాటుచే 33మంది మద్దదు అవసరమవుతుంది. కాంగ్రెస్‌నుంచి మరో నలుగురిని బీజేపీ తనవపు తిప్పుకుంటే బీజేపీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది. ఒక వేళ స్పీకర్ గతంలోలాగే వారిపైన కూడా అనర్హత వేటు వేసినా కాంగ్రెస్ బలం 30 పడిపోతుంది. అప్పుడు 31 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేం దుకు అవకాశం ఉంటుంది.

# ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి చర్యలు!

**వాషింగ్టన్, మార్చి 22:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆస్తుల స్వాధీనానికి న్యూయార్క్ అటార్నీ జనరల్ చర్యలు మొదలుపెట్టారు. ఓ మోసం కేసులో 355 మిలియన్ డాలర్లు, దానిపై వడ్డీని చెల్లించాలని ఆయన్ను, ఆయన కుమారులు జూనియర్ ట్రంప్, ఎరిక్ ట్రంప్, ట్రంప్ ఆర్గనైజేషన్‌ను న్యూయార్క్ న్యాయస్థానం ఆదేశించింది. దీంతో ఈ మొత్తం 454 మిలియన్ డాలర్లకు చేరింది. చెల్లింపుల కోసం ట్రంప్ ఇప్పటివరకు ఎలాంటి యత్నం చేయకపోవడంతో అటార్నీ జనరల్ తదుపరి చర్యలు చేపట్టారు. ఉత్తర మాన్‌హట్టన్‌లోని ఆయన ప్రైవేట్ ఎస్టేట్ సెవన్ స్ప్రింగ్స్, గోల్ఫ్ కోర్సు స్వాధీనం చేసుకునే అవకాశాలున్నాయి. ఆస్తుల విలువపై యేళ్ల తరబడి అసత్యాలు చెప్పి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారని న్యూయార్క్ న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు ఓడిపోతే కచ్చితంగా అపరాధ రుసుం చెల్లించేలా గ్యారంటీ మొత్తాన్ని ఇచ్చి తీరాలని వెల్లడించింది. మరోవైపు ఇది రాజ్యాంగ విరుద్ధమని ట్రంప్ అంటున్నారు. సెవన్ స్ప్రింగ్స్ ఎస్టేట్ దాదాపు 230ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని 1919లో నిర్మించారు. ట్రంప్ ఆర్గనైజేషన్ 7.5 మిలియన్ డాలర్లకు 1996లో కొనుగోలు చేసింది. దీనిని



సమూలంగా మార్చాలని ట్రంప్ భావించినా ఆ ప్రణాళిక అమలు కాలేదు. ఆయన కుటుంబం తరచూ ఈ ఎస్టేట్‌కు వచ్చివెళుతుంటుంది. ఆయన గోల్ఫ్ కోర్స్‌లో 75వేల చదరపు అడుగుల క్లబ్ హౌస్‌ఉంది. దీనిని 1922లో ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు కేసుల్లో ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువు నష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్‌కు 83.3మిలియన్ డాలర్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించిన విషయం విదితమే.ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది.

# అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణహాని

## ఆప్ మంత్రి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, మార్చి 22:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రాణహాని ఉందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత, కేబినేట్ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేసిన కేజ్రీవాల్ ప్రాణహాని ఉందని పదే పదే చెబుతున్నారని భరద్వాజ్ అన్నారు. కేజ్రీవాల్ అరెస్ట్ నేపథ్యంలో ఏరాటు చేసిన మీడియా సమావేశంలో భరద్వాజ్ మాట్లాడారు. ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టైన తర్వాత ఓ ఫార్మాకంపెనీ డైరెక్టర్ ఎలక్టోరల్ బాండ్ల రూపంలో రూ.25కోట్లను బీజేపీకి అందించారని ఆరోపణలు చేశారు. అంతే కాదు ఈడీ అరెస్టుతో అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రాణాలకు ముప్పు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా కంపెనీ నిర్వహించే ఓ సంస్థ డైరెక్టర్‌ను ఈడీ అరెస్టు చేసింది. సదరు కంపెనీ ఫార్మా 2022 నవంబర్‌లో బీజేపీకి రూ.కోట్ల ఎలక్టోరల్ బాండ్లను చెల్లించిందని' ఆయన ఆరోపించారు.తమ ఆమ్ ఆద్మీపార్టీ, కేజ్రీవాల్‌పై అభియోగాలు మోపినట్లుగా సంబంధిత కేసులపై ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన తీరు అవమానవీయమన్న భరధ్వాజ్.. ఢిల్లీ సీఎం అరెస్ట్ తర్వాత ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు బంధువులకు, పార్టీనేతలకు అనుమతి ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.


# బిజెపి నాలుగో జాబితా విడుదల

## బరిలో సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్




**న్యూఢిల్లీ, మార్చి 22:** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 400పైగా సీట్లు సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే సెలబ్రిటీలకు లోక్‌సభ ఎంపి టికెట్లు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా విడుదల చేసిన జాబితాలో నటి రాధికా శరత్ కుమార్‌కు టికెట్ ఇచ్చింది. తమిళనాడులోని విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ లోక్‌సభ బరిలో నిలువనున్నారు. మొత్తం 15 మందితో నాలుగో జాబితా విడుదల చేసిన బిజెపి, అందులో 14 తమిళనాడు నుంచి మరొక స్థానం పుదుచ్చేరి నుంచి వెలువరించింది. విరుధ్‌నగర్ నుంచి రాధికాశరత్‌కుమార్ పోటీ చేయనుండగా తిరువల్లూర్ నుంచి వి.బాలగణపతి, చెన్నై నార్త్ నుంచి పాల్ కనగరాజ్, తిరువన్నామలై నుంచి అశ్వత్థామన్, నమక్కల్ నుంచి కెపి రామలింగం, తిరుప్పూర్ నుంచి ఎపి మురుగానందం పొలాచ్చి నుంచి వసంతరాజన్ కరూర్ నుంచి సెంథిలినాథన్, చిదంబరం నుంచి కార్తియాయిని, నాపట్టణం నుండి రమేష్‌కు బిజెపి నాలుగో జాబితాలో పేరు కల్పించింది. పుదుచ్చేరి నుండి ఎ.నమశ్శివాయమ్. తమిళనాడు తిరువల్లూరు నుంచి బి.బాలగణపతి, నార్త్ చెన్నై నుంచి ఆర్‌సి పాల్ కనగరాజ్. తిరువన్నామలై నుంచి ఎ. అశ్వత్థామ. నమక్కల్ నుండి డాక్టర్ కె పి రామలింగం. తిరుప్పూర్ నుండి ఎపి మురుగానందం. పొలాచ్చి నుండి కె వసంతరాజన్, కరూర్ నుండి వివి సెంథిల్‌నాథన్, చిదంబరం ఎస్సీ శ్రీమతి పి కార్తేయయిని. నాగపట్టినమ్ ఎస్సీ ఎస్‌జిఎం రమేష్. తంజావూర్ నుండి ఎం.మురుగానందం. శివగంగ డాక్టర్ దేవనాథన్ యాదవ్. మధురై ప్రొఫెసర్ రామశ్రీనివాసన్. విరుధ్‌నగర్ శ్రీమతి రాధికాశరత్‌కుమార్, తెంకాసి ఎస్సీ బి.జాన్ పాండియన్‌లు లోక్‌సభ స్థానాలకు పోటీ పడనున్నారు. తొలివిడతలో ఒకేసారి 195 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించి ఆశ్చర్యపరిచిన బిజెపి రెండో విడత జాబితాలో 72 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇక మూడో జాబితాను విడుదల చేసిన కమలం పార్టీ ఒక్క తమిళనాడు నుంచి పోటీ చేసే 9 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. ఈ జాబితాలో తెలంగాణ మాజీ గవర్నర్ సౌందరరాజన్‌కు చోటు కల్పించింది. చెన్నై సౌత్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి తమిళిసై పోటీ చేయనున్నారు.

# మా ఓట్లన్నీ నోటాకే వేస్తాం.. కేరళలోని కన్నూర్ ప్రజల హెచ్చరిక




**తిరువనంతపురం, మార్చి 22:** ఎన్నికల ప్రచారం ఎక్కడికక్కడే ఊపందుకుంటోంది. కానీ కేరళ రాష్ట్రం కన్నూర్‌లోని నడువిల్ గ్రామ వాసులు మాత్రం ప్రచారానికి నో చెబుతున్నారు. కారణం అధ్వానమైన రోడ్లు. మెరుగైన రోడ్లు వేయనందుకు నిరసనగా తమ గ్రామంలో ఎలాంటి ఎన్నికల ప్రచారానికి అనుమతించబోమని ఆ గ్రామస్తులు ప్రకటించారు. తమ ప్రాంతానికి ఓట్లు అడగడానికి అభ్యర్థులెవరూ రాకూడదంటూ వివిధ చోట్ల ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేశారు. నడువిల్లి పంచాయతీ పరిధిలోని 9,10,11,12 వార్డుల్లోని నాలుగు ప్రధాన రహదారులు అధ్వాన్నంగా మారాయి. రోడ్ల మరమ్మతులకు ఎన్నిసార్లు విన్నవించినా ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో అత్యవసర పరిస్థితుల్లో తమ గ్రామానికి డ్రైవర్లు ఎవరూ రావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ బూటకపు వాగ్దానాలు వింటూనే ఉన్నాం. వారి మాటలను ఇకపై విశ్వసించం. ప్రజాప్రతినిధులు, అధికారులు రాతపూర్వక హామీ ఇస్తేనే ఈ ఎన్నికల్లో పాల్గొంటాం. లేకపోతే అన్ని ఓట్లు నోటాకే వేసేస్తాం అని నడువిల్లి గ్రామస్తులు తెగేసి చెప్పేస్తున్నారు. కాగా ఇటీవలె రెండు రోడ్లకు నిధులు కేటాయించామని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో పనులు చేపడతామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.



## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన 'పొన్ముడి'

**చెన్నై, మార్చి 22:** సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మరుసటిరోజు తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి శుక్రవారం చైన్నై రాజ్‌భవన్‌లో డీఎంకే ఎమ్మెల్యేకే పొన్ముడితో ప్రమాణం చేయించారు. పొన్ముడి తిరిగి కేబినేట్‌లో చేర్చుకోవడంపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ చేసి సిఫార్సును గవర్నర్ ఆమోదించారు. ప్రస్తుతం మంత్ర ఇఆర్ ఎస్ రాజకన్నప్పన్ నిర్వహిస్తున్న సాంకేతిక, విద్య, ఎలక్ట్రానిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఉన్నత విద్య వంటివాటిని పొన్ముడికి కేటాయించాలని స్టాలిన్ గవర్నర్‌కు సిఫార్సు చేశారు.పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు నిరాకరిస్తె వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవికి సుప్రీం చీవాట్లు పెడుతూ.. 24గం.ల్ల ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఈ రోజు గవర్నర్ పొన్ముడి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పొన్ముడికి పుష్పగుచ్ఛం అందించారు.

పొన్ముడి ప్రమాణ స్వీకారోత్సవం తర్వాత, సీఎం స్టాలిన్ తన ఎక్స్ ఖాతాలో సుప్రీం కోర్టుకు సకాలంలో జోక్యం చేసుకున్నం దుకు ధన్యవాదాలు తెలిపారు.

## రికార్డు స్థాయిలో వలసలు ..

## ఆస్ట్రేలియా స్టూడెంట్ వీసా నిబంధనలు కఠినతరం



**సిడ్నీ,మార్చి 22:** అంతర్జాతీయ విద్యార్థులు, కార్మికుల వలసలు రికార్డు స్థాయికి చేరుకోవడటంతో ఆస్ట్రేలియా నియంత్రణ చర్యలకు దిగింది. 'స్టూడెంట్ వీసా' నిబంధనల్ని కఠినతరం చేయబోతున్నది. మారిన నిబంధనల్ని శనివారం అమల్లో తీసుకొచ్చేందుకు ఆస్ట్రేలియా చర్యలు చేపట్టింది. ఆ దేశ హోం మంత్రి క్లారి ఓనీల్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశంలో 'రెండల్ మార్కెట్' తీవ్ర ఒత్తిడికి గురవుతున్నదని, దీంతో స్టూడెంట్ వీసా నిబంధనల్ని కఠినతరం చేసేందుకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఉద్యోగం చేసే ఉద్దేశంతో వస్తున్న అంతర్జాతీయ విద్యార్థులను అడ్డుకునేందుకు 'జెన్యూస్ స్టూడెంట్ టెస్ట్'ను ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. విజిటర్స్ వీసాపై వచ్చే వారికి షరతులు విధించనున్నామని అన్నారు. ఆ దేశానికి ఏటా వస్తువును అంతర్జాతీయ విద్యార్థుల్లో అత్యధిక మంది ఇండియా, చైనా, ఫిలిప్పైన్స్ దేశాలకు చెందిన వారే ఉన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 131, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మార్చి 22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 131 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,332కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,805 మంది కోలుకోగా 992మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,535కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.81 శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మందివరకుకోలుకు న్నారు. 1,48,590మంది ప్రాణాలు కోల్పోయారు.

# పట్టుపురుగు గుడ్డు ఉత్పత్తిలో తెలంగాణకు అవార్డు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పట్టుపురుగు గుడ్డు ఉత్పత్తిలో తెలంగాణకు అవార్డు లభించింది. రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా చెన్నూరులోని సెంట్రల్ సిల్క్ బోర్డు (సిఎస్‌బి)కి చెందిన ప్రాథమిక విత్తన గుణకారం, శిక్షణా కేంద్రం గత ఐదేళ్లలో 3,20 లక్షల తాసర్ల పట్టు పురుగుల ఉత్పత్తిని నమోదు చేసి తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపింది. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో అధికంగా పట్టుపురుగు గుడ్లు ఉత్పత్తి చేసినందుకు గాను సిస్‌బి శాస్త్రవేత్త డీఎంవీకె భగవానులు ఈ అవార్డును అందుకున్నారు.

కాగా 1986లో చెన్నూర్‌లోని ఎల్లక్కపేట్‌లో ఏర్పాటు చేసిన సిఎస్‌బి కేంద్రం నుండి తెలంగాణతో పాటు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలలోని రైతులకు తాసర్ల పట్టు పురుగుల గుడ్లను సరఫరా అవుతోంది. ఈ కేంద్రంలో తయారు చేయబడిన గుడ్డు అత్యుత్తమ నాణ్యత కలిగినవి కావడంతో వీటికి మంచి డిమాండ్ ఏర్పడిందని అక్కడి శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ తాసర్ల పట్టు పురుగులను రైతులు పెంచడం ద్వారా అధిక లాభాలు నమోదు చేయగలిగింది. తాసర్ కోకన్లు దెబ్బతిన్న ఉత్తరప్రదేశ్‌కు త్వరలో పట్టు పరుగుల గుడ్లను సరఫరా చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చెన్నూర్ ప్రాంతంలో 5,250 ఎకరాల్లో, ఆసిఫాబాద్ జిల్లాలో 2,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న టెర్మినలియా అర్జున (తెల్ల మద్ది), ఏరుమద్ది చెట్లఆకులపై వీటిని సాగుచేస్తున్నారు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె విరమణ

## డైరెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు అభినందన

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పని చేస్తున్న దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడంతో సమ్మె ఆలోచనను విరమించుకుంటున్నట్లు ప్రకటించారు. ఈమేరకు కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలు త్వరగా చెల్లించేలా చొరవ తీసుకున్న శుక్రవారం ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ శుక్రవారం మిగతా జీతాలు ప్రతీ నెలా ఒకటవ తేదీ లోపు అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పీఆర్సీ సందర్భంగా ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కాగా, ఎన్‌హెచ్‌ఎం స్కీములో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉండటంతో ఆ జీతాలు చెల్లించని పక్షంలో సమ్మెకు దిగనున్నట్లు ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. దీంతో స్పందించిన ఆయన యూనియన్ ప్రతినిధులతో చర్చించి రెండు నెలల వేతనాలను చెల్లించేలా చొరవ తీసుకున్నారు.

# కేజ్రీవాల్, కవిత అరెస్ట్‌లపై కెసిఆర్ ఆగ్రహం

## దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటిరోజు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ అరెస్ట్ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బిఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బిజెపి వ్యవహరిస్తోందని ఆరోపించారు. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈడీ,సిబిఐ,ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కెసిఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బిఆర్‌ఎస్ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని,అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కెసిఆర్ డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

# ఎస్‌ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు

## నేటితో ముగియనున్న ప్రణీత్‌రావు కస్టడీ.. నాటి బాస్‌లపై చర్యలు లేనట్లే?

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో పోలీసుల అదుపులో వున్న మాజీ డిఎస్ పి ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుంది. గత ఆదివారం నాడు మొదలైన ప్రణీత్‌రావు కస్టడీ విచారణ శుక్రవారం నాడు ఆ రవ రోజుకు చేరింది. ఆరు రోజులుగా ప్రణీత్‌రావును విచారించిన పంజాగుట్ట పోలీసులు అప్పట్లో ఎస్‌ఐబిలో జరిగిన కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై కీలక స మాచారం సేకరించారని తెలిసింది. నాటి ఘటనలో తన ప్రమేయం కొంతమేరకే వుందని, అప్పట్లో ఎస్‌ఐబి బాస్‌లుగా వున్న వారి ఆదేశాల మేరకే ఇదంతా జరిగిందని ప్రణీత్‌రావు పోలీసులకు వివరించాడని సమాచారం. కాగా ప్రణీత్‌రావు కస్టడీ విచారణ శనివారం నాటితో ముగియనుండడంతో అతనికి వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టు లో హాజరు పరిచేందుకు పంజాగుట్ట పోలీసులు ఏర్పాట్లు చేయసాగారు.

**నాటి బాస్‌లపై చర్యలు లేనట్లే?**

ఇదిలావుంగా ఎస్‌ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో ఈ విభాగం నాటి బాస్‌లపై చర్యలు వుండక పోవచ్చనే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి స ర్కారీ విభాగాలలో పై అధికారుల ఆదేశాలను పాటించడం వరకే జరుగుతుంటాయి. ఇందులో వ్యక్తిగత శ్రద్ధ పెద్దగా వుండదు. ముఖ్యంగా పోలీసు శాఖలో అందునా ని ఘా విభాగంలో అయితే కచ్చితంగా బాస్‌ల ఆదేశాలే గీటురాయి. వారి ఆదేశాలను కాదని ఏ అధికారి కూడా ఏమీచేయలేరు. ఒకవేళ ఎవరైనా కాలర్ ఎగరేసి, ఇష్టాను సారం వ్యవహరిస్తే వారికి ఆ రోజుతో మూఢినట్లే అని చెప్పాలి. గతంలో ఎ.కె మొహంతి సిటీ పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సమయంలో వి.కె సింగ్ అనే మరో ఐపి ఎస్ అధికారి అదనపు పోలీసు కమిషనర్ (కో..ఆర్డినేషన్)గా వుండే వారు. పోలీసు కమిషనర్ మొహంతి రెండు రోజుల పాటు సెలవులో వున్న తరుణంలో వి.కె సింగ్ తన పోస్టును శాంతి భద్రతలుగా వచ్చేలా సర్కారు నుంచి ఆదేశాలు తెచ్చుకుని, మీడియాకు ప్రకటన ఇచ్చి, ఎవరికైనా ఏ ఆపదైనా వస్తే తనను సంప్రదించాలని చెప్పడం సంచలనం రేపింది.

ఈ విషయం కాస్త సెలవులో వున్న కమిషనర్ మొహంతికి తెలవగానే ఆయన హుటాహుటిన హైదరాబాద్‌కు తిరిగివచ్చి నాటి అదనపు పోలీసు క మిషనర్ వి.కె సింగ్‌ను ఉన్న పళంగా బదిలీ చేయించి, ఆయనకు అనుకూలంగా శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్‌గా సర్కారు జారీచేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయించారు. పై అధికారులను దిక్కరించిన కిందిస్థాయి అధికారులు ఐపిఎస్‌లైనా వెంటనే శంకరగిరి మాన్యాలు పట్టాల్సిందేనని వికె సింగ్ ఉదంతం తేటతెల్లం చే సింది. ఇటువంటి ఉదంతాలు నిఘా విభాగంలోనూ అనేకం జరిగాయి. ఇక తాజా విషయానికి వస్తే ప్రణీత్‌రావు ఉదంతంలో నాటి బాస్ ఆదేశాలు అతను పాటించాడ ని విచారణలో తేలినందున, అతనితో పాటు అతనికి సహకరించిన ఒకరిద్దరు అధికారులపైనే చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ కేసులో నాటి బాస్‌గా వున్న మాజీ ఐపిఎస్ అధికారిపై చర్యలు తీసుకునే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఆయన అనారోగ్యం రీత్యా, గతంలో నక్సలైట్ల కార్యకలాపాలను సమర్థవంతంగా అణ చివేసిన ఉదంతాలు వుండడంతో ఆయనపైనా చర్యలు తీసుకోక పోవచ్చని తెలుస్తోంది. ఆయనతో పాటు అప్పట్లో ఇదే విభాగంలో ఎస్‌పిగా పనిచేసిన అధికారిపైనా చర యలు లేనట్లేనని తెలిసింది. సదరు అధికారి కూడా నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలలో కీలకంగా వ్యవహరించడంతో ఆయనపైనా చర్యలకు ఉన్నతాధికారులు సుముఖంగా లేరని తెలుస్తోంది. వీరిపై చర్యలు తీసుకుంటే పోలీసు శాఖలో కీలక విభాగాల్లో నిబంధనలను పాటించే అధికారులకు తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లుగా వుంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నారని సమాచారం. అసలు ఈ వ్యవహారం అంతటికి నాటి పాలకులే కారణమని, ఒకవేళ ఈ ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకుంటే నాటి పాలకులపైనా చర్యలు తీసుకోవాల్సి వుంటుందని ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై సర్కారు ఏ విధంగా స్పందిస్తుందనేది చూడాల్సి వుంది.

# అధికారం కోసం ఏమైనా చేసే వ్యక్తి నరేంద్ర మోడీ

## బిజెపికి 400 సీట్లు వస్తే ఎవ్వరిని బతకనివ్వడు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగజేబ్ లాంటి వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఘాటుగా విమర్శించారు. లక్ష కోట్ల అవినీతికి పాల్పడిన ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బైటవదిలేసి.. రూ. 100 కోట్ల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రత్యర్థుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతుందన్నారు. బీజేపీ చెబుతున్నట్టుగా 400 సీట్లు సాధిస్తే ఏ రాష్ట్రంలో ఏ వ్యక్తిని కూడా బతకనివ్వబోరని.. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ప్రమాదం తీసుకువస్తారని కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక హిట్లర్, ఒక ముస్సోలిని, ఫాసిజం, నాజీయిజం అన్ని కలబోసిన వ్యక్తి మోడీ అని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర సమితి సమావేశాల అనంతరం సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను పార్టీ నాయకులు సయ్యద్ అజీజ్ పాష, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, కళవేణుశంకర్, బాల నర్సింహ, ఈటీ నర్సింహతో కలిసి శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాకు చెప్పారు. భారతదేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చి, శాశ్వత అధ్యక్షునిగా మారాలని మోడీ భావిస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. ప్రధాని కుర్చీలో కూర్చునేందుకు ఏ నిమిషంలో ఏది చేసేందుకైనా మోడీ సిద్ధంగా ఉంటారని విమర్శించారు. ప్రమాదకరమైన నరేంద్ర మోడీపిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చిన తరువాత మరోసారి చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. బాండ్స్ ద్వారా సేకరించిన అక్రమ డబ్బుతో ప్రతిపక్షాలను, ఇండియా కూటమిని ధ్వంసం చేసి, 400 స్థానాల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మేధావులు, సాఫ్ట్ నిపుణులతో ఇవిఎం యంత్రాలను ట్యాపింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఈ రోజు బ్లాక్‌డేగా కూనంనేని అభివర్ణించారు. ఇండియా కూటమిలో సీఎంలుగా ఉన్న ఇద్దరు సీఎంలను ఇప్పటికే అరెస్టు చేశారన్నారు. ఇండియా కూటమి నుంచి బయటకు రావాలని, కేజ్రీవాల్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారని.. అనేక వేధింపులకు గురిచేసినా కేజ్రీవాల్ బయటకు రాకపోవడంతోనే కొంత ఆలస్యంగా అరెస్టు చేశారని విమర్శించారు. ప్రమాదకరమైన బీజేపీని ఎదుర్కొనే క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీపీఐ, సీపీఎంలను కలుపుకొని పోవాలని కూనంనేని సాంబశివరావు సూచించారు.

**వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలన తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష పార్టీలు నిర్ణయించాయి. నేడు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాల్లో ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని శుక్రవారం జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో నిర్ణయించారు. వామపక్ష పార్టీల సమావేశం శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో జరిగింది. సమావేశంలో సీపీఎం నాయకులు ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, సీపీఐ తరపున బాల మల్లేష్, మాస్‌లైన్ నాయకులు రమ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఎంసీపీయూ నాయకులు వనం సుధాకర్, ఎస్‌యూసీఐ(యు) నాయకులు తేజ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కోటేశ్వరరావు, సీపీఐఎంఎల్ నాయకులు ప్రసాద్ పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర నిర్భందాన్ని ప్రయోగిస్తూ ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తుందని వామపక్షాలు మండిపడ్డాయి.

# కాంగ్రెస్‌లోనే మాదిగలకు అధిక ప్రాధాన్యత

## మల్లు రవి గెలుపు కోసం కృషి చేస్తా

## మోడీ వద్ద మాదిగ జాతి ప్రయోజనాలు తాకట్టుపెట్టిన కృష్ణమాదిగ : ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 22,ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేసిన మల్లురవి శుక్రవారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ ఇంటికి వెళ్లి తన విజయానికి సహకరించాలని అభ్యర్థించారు. సంపత్‌కుమార్ మల్లురవి ని సాదరంగా ఆహ్వానించి సన్మానించి అభినంధనలు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయానికి అనుసరించాల్సిన కార్యచరణను వీరిద్దరు చర్చించారు. అనంతరం ఇద్దరు నాయకులు కలిసి జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటికి వెళ్ళారు వీరితోపాటు మంత్రి జూపల్లి కూడా ఉన్నారు. మల్లురవి, సంపత్‌లతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా సమీక్ష చేసి నాగర్‌కర్నూల్ లో విజయం సాధించేందుకు ఇద్దరు నాయకులకు దిశను నిర్ధేశించారు. అనంతరం సంపత్ గాంధీభవన్‌కు చేరుకొని విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే మాదిగలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. ఎప్పుడు ఎనినకలు వచ్చిన, మాదిగల, రిజర్వేషన్ విషయంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. రాజ్యాంగ బద్ధమైన మాదిగల హక్కులను రాజకీయ లబ్దికోసం వాడుకోవడం మంద కృష్ణమాదిగకు తగదని అన్నారు. 341/ఏ ద్వారా సవరణ చేసి రాష్ట్రాలకు రిజర్వేషన్ నిర్ణయాధికారం కట్టబెట్టాలి అని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే మాదిగలకు సామాజిక న్యాయం జరుగుతుంది. మాదిగజాతి ప్రయోజనాలు మోడీ కాళ్ళవద్ద మందకృష్ణమాదిగ తాకట్లు పెట్టారని ఆరోపించారు. మాదిగజాతికి అన్యాయం జరిగితే జాతి ప్రయోజనాల కోసం ఎప్పుడైనా అదిష్ఠానంకు లేఖరాస్తాను అని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ నాకు గ్రాండ్‌ఫాథర్‌అని ఆయన సగర్వంగా తెలుపుకున్నారు. బిజెపి అగ్రవర్ణాల పార్టీ బడుగు బలహీనలు పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు. పదేళ్ళుగా బిజెపి బిఆర్‌ఎస్ మాదిగలకు అన్యాయం చేసింది 2005లో కాంగ్రెస్ ఉషామెహ్రాతో కమిటి వేసింది. వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ మాత్రమే ముందడుగు వేసిందన్నారు.

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి

## లాలాపేట్‌లో రూ.1,70,000 కెమికల్స్ సీజ్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 22, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ లాలాపేట్‌లో గుట్టుచప్పుడు కాకుండా కల్తి అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న సెంటర్‌పై శుక్రవారం ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి సంయుక్తంగా దాడి చేశారు.

ఈ దాడుల్లో కెమికల్స్ నింపిన జింజర్ గార్లిక్ ఫేస్ట్‌ను స్వాదీనం చేసుకున్నారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ నిలువ ఉండటానికి హానికారక టైటనీయం డయాక్సైడ్, జాంతం గమ్‌ను వాడకం చేస్తున్నారు. ఈ దాడుల్లో 1300 కేజీల అల్లం వెల్లుల్లి పేస్ట్, 20 కిలోల టైటానియం డయాక్సైడ్, జాంతం గమ్‌ను పోలీసులు సీజ్ చేశారు.

ఈ జింజర్ గార్లిక్ పేస్ట్, కెమికల్స్ విలువ సుమారు రూ. 1,70,000 రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కల్తీ అల్లం వెల్లుల్లి తయారీ కేంద్రం నిర్వాహకుడు నీలా వెంకటేశ్వర్లును పోలీసులు అరెస్టు చేసి కంపెనీని సీజ్ చేశారు.

గతంలో కూడా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇదే కేంద్రంపై ధాడులు చేసినా నిర్వాహకునిలో మార్పు రాలేదు. తిరిగి అదే వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నాడు.

# ఇండియా కూటమి గెలుపుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ 14 ఎంపి సీట్లలో విజయం

## ఎఐసిసి కార్యదర్శి రోహిన్‌చౌదరీ, ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ఇండియా కూటమి గెలుపుతోనే దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని లేదంటే విస్తృతమైన నిరంకుశత్వంతో దేశంలో ప్రజలు ప్రాథమిక హక్కులు కూడా అనుభవించని దశకు వస్తుందని ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరి, తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మధుయాష్కీ అధ్యక్షతన టిపిసిసి ప్రచారకమిటీ సమావేశం సమా వేశంలో రోహిత్‌చౌదరి మాట్లాడుతూ దేశంలో ఇండియా కూటమికి అనుకూలంగా రాజకీయ పరిణామాలు చోటు చేసకుంటున్నాయని అదే విధంగా రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి అద్భుతమైన పాలన చూసి ప్రజలలో విశ్వాసం పాదుకొంటున్నదని అన్నారు.

రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాలు అతి సునాయాసంగా గెలుస్తామని ధీమాను రోహిత్‌చౌదరి వ్యక్తం చేశారు. ఇచ్చిన హామిలను వందరోజుల్లో అమలు చేశామని రాబోయే ఎన్నికలలో ముఖ్యమంత్రి మంత్రుల అద్భుతమైన పనితీరుకు అద్దంపట్టేలా ఫలితాలు ఉంటాయని అన్నారు.

ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపేలా వందరోజుల్లో మనం అందించిన పథకాలు వివరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ అవినీతి పాలన మళ్ళీ రాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. పకడ్బందిగా ప్రచార కార్యక్రమాలు జరుపుతూ గత పదేళ్ళు ఏ అభివృద్ధి నోచుకోలేదని ప్రజలకు వివరించి వారి కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి జరుగుతుందనే విశ్వాసం కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సోషల్‌మీడాయ కమిటి చైర్మన్ మన్నె సతీష్, వార్‌రూమ్ కమిటీ చైర్మన్ మల్లాది తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గూటికి నలుగురు జెడ్పీ చైర్మన్లు

## బిఆర్‌ఎస్‌ను వీడుతున్న ముఖ్యనేతలు

## సొంత జిల్లా కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రెండు స్థానాల్లో గెలుపే లక్ష్యంగా సిఎం అడుగులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాపై సిఎం రేవంత్‌రెడ్డి ఫోకస్ పెంచారు. సొంత జిల్లా కావడంతో అన్ని నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు పావులు కదుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 14 ఎమ్మెల్యేలను గెలిపించి తనకు మరింత బలం చేకూర్చాలని చెబుతూ వచ్చారు. చెప్పినట్లుగానే 12స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి తన సత్తాచాటారు రేవంత్‌రెడ్డి. ఇక రెండు పార్లమెంట్ స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలో ఐదు జెడ్పీ చైర్మన్లకుగానూ ఇప్పటికే ముగ్గురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా బుధవారం మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడంతో పార్టీకి మరింత కలిసిరానున్నది.

**ఎంపి స్థానాల్లో గెలుపే లక్ష్యంగా..**

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కొండారెడ్డిపల్లి సీఎం రేవంత్‌రెడ్డి సొంత గ్రామం. రాష్ట్రంలోఅధికారం ఏర్పాటుకు ముందు నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అత్యున్నత పదవి టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డిని అధిష్టానం నియమించడంతో ఇక వెనుతిరిగి చూడలేదు. ఒక్కో అడుగు ముందుకేస్తూ, అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో అధికారం తీసుకొచ్చే వరకు అవిశ్రాంతంగా శ్రమించారు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లోనూ పాలమూరు బిడ్డగా కాంగ్రెస్ పార్టీలో అత్యున్నత స్థానం పొందానని, అన్ని అసెంబ్లీ స్థానాల్లో గెలిపిస్తే తన గౌరవం మరింత పెరుగుతుందంటూ తన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఇదే విశ్వసించిన ప్రజలు ఉమ్మడి పాలమూరులోని 14 అసెంబ్లీ స్థానాల్లో 12 స్థానాల్లో విజయకేతనం ఎగురవేసేలా చేశారు. సీఎం అయ్యాక కొడంగల్ నియోజకవర్గానికి వరాలజల్లు కురిపించారు.

ఏకంగా రూ,.4600కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. దేశంలోనే పాలమూరు జిల్లాను ఆదర్శంగా మారుస్తానని పలుమార్లు సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. అయితే సొంత గడ్డపై తన పవర్ చూపించేందుకు మరోసారి సిద్ధమయ్యారు. రెండు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు పాలమూరు కంచుకోటగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రంలోని తొలి ఎంపీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని కోస్గి సభలో ప్రకటిస్తూ రేవంత్‌రెడ్డి కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో గెలిచేలా వ్యూహాలు రచిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుడి కుమారుడు మన్నెజీవన్‌రెడ్డి ఇటీవల కాంగ్రెస్ గూటికి చేర డంతో ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన సంగతి తెలిసిందే.

అయితే బీఆర్‌ఎస్‌కు సంఖ్య బలం ఉన్నా నిత్యం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో ఎమ్మెల్సీగా జీవన్‌రెడ్డి గెలుపు నల్లేరుమీద నడకే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**చేరికల పరంపర ఇలా..**

అసెంబ్లీ ఎన్నికల కంటే ముందుగానే జోగుళాంబ గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య కాం గ్రెస్ తీర్థం పుచ్చుకొని చేరికలకు బాటలు వేశా రు. ఆమెకు గద్వాల అసెంబ్లీ టికెట్ కేటా యించినా ఓడి పోయారు. ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు జూపల్లి కృష్ణారావు, గుర్నాథ్‌రెడ్డి, యెన్నం శ్రీని వాస్‌రెడ్డి, టి చంద్రశేఖర్, సీతా దయాకర్‌రెడ్డి, నారాయణపేట జెడ్పీ చైర్‌పర్సన్ వనజ ఆంజనేయులుగౌడ్ అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఇందులో మహబూబ్‌నగర్ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కొల్లాపూర్ నుంచి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక భారీ ఎత్తున బీఆర్‌ఎస్‌క ఝలక్ ఇచ్చి ప్రముఖులు పార్టీలో చేరుతున్నారు. టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మన్నెజీవన్‌రెడ్డి, ఇటీవల మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి ఆయన కుమారుడు ఏపీ మిథున్‌రెడ్డి సైతం పార్టీలో చేరారు.

మన్నె జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా టికెట్ కేటాయించగా జితేందర్‌రెడ్డికి ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియమించారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి శనివారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఐదుగురు జెడ్పీ చైర్మన్లకు ఒక నాగర్‌కర్నూల్ జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మినహా మిగతా నలుగురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# జెఎన్‌యులో ప్రజాస్వామ్య హత్యను ఖండించాలి

## ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని, క్యాంపస్ ఎన్నికలను నిర్వీర్యం చేసేందుకు జేఎన్‌యూ అడ్మినిస్ట్రేషన్ చర్యను అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఖండించింది. జేఎన్‌యూ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శి పదవికి లెఫ్ట్ యూనిటీ అభ్యర్థి స్వాతిసింగ్‌పై చివరి నిమిషంలో అనర్హత వేటు పడిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. నామినేషన్ మరియు పరిశీలన ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తలేదని కానీ కావాలనే చట్టవిరుద్ధమైన పద్ధతిలో స్వాతి సింగ్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం జేఎన్‌యూలోనే కాకుండా భారతదేశం అంతటా ప్రజాస్వామ్య స్ఫూర్తిని ఖూనీ చేసే ప్రయత్నమని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని పాలన ప్రజాస్వామ్యాన్ని పారదర్శకతను పూర్తిగా దెబ్బతీసిందని.. పోలింగ్‌కి కేవలం ఏడు గంటల ముందు అభ్యర్థిత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఎన్నికలను ఆర్‌ఎస్‌ఎస్ విద్యార్థి విభాగం ఏబీవీపీకి అనుకూలంగా మార్చేందుకే రద్దు ఉత్తర్వులు జారీ చేశారని మణికంఠ, లక్ష్మణ్ విమర్శించారు.

# కాంగ్రెస్‌లోకి జిహెచ్‌ఎంసి మేయర్?

## కెకె నివాసానికి దీపాదాస్ మున్షీ.. పార్టీ మారుతారని ప్రచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత,రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి కలిశారు. బంజారాహిల్స్‌లోని కేకే నివాసానికి ఆమెతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి వెళ్లారు. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన రాజకీయ చర్చల్లో జిహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు సాగుతోన్న సమయంలో కేకేను కాంగ్రెస్ నేతలు కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.



వీరిద్దరూ పార్టీ మారే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరికలు ముమ్మరమయ్యాయి. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి,వికారాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ సునితా మహేందర్‌రెడ్డి,ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ హస్తం పార్టీలో చేరి లోక్‌సభ టిక్కెట్లు దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో కేకే,మేయర్ విజయలక్ష్మి కాంగ్రెస్ నేతలతో కలిసి చర్చించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మరో వైపు... తాను పార్టీ మారడం లేదని కేకే స్పష్టం చేశారు. జిహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మితో పాటు మరో 10 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతోంది.

### ఎమ్మెల్సీలు దామోదర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలను

# అనర్హులుగా ప్రకటించండి

## పార్టీ మారిన వారిపై ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి బిఆర్ఎస్ పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్సీలపై బిఆర్ఎస్ అనర్హత పిటిషన్ దాఖలు చేసింది. కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డిలపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి బిఆర్ఎస్ శాసనసభాపక్షం శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. బిఆర్ఎస్ తరపున ఎన్నికైన ఇద్దరు ఎమ్మెల్సీలు క్రమశిక్షణకు విరుద్ధంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే వారి సభ్యత్వాలను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీరిరువురు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని చెబుతూ వాటికి సంబంధించిన ఆధారాలను జత చేశారు. జూబ్లీహిల్స్‌లోని మండలి ఛైర్మన్‌ను ఆయన నివాసంలో కలిసిన వారిలో షేరి సుభాష్‌రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్‌రావు, యాదవరెడ్డి, బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం.రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 7,149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఇప్పటికే యాసంగి వరి చేలు కోతలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోళ్ల చేసే నిమిత్తం రాష్ట్ర సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి సీజనులో 66.06 లక్షల ఎకరాల్లో వరి సాగు కాగా, తద్వారా 1 కోటి 20 లక్షల 92 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఈ క్రమంలో యాసంగి ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా 7,149 కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది. గత ఏడాది యాసంగి మార్కెటింగన సీజనులో ధాన్యం కొనుగోలు నిమిత్తం 7,037 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ సారి దాని కంటే అదనంగా మరో 112 కేంద్రాల్లో కొనుగోళ్లను చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. జిల్లాల వారీగా చూస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో 466 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా, తర్వాత స్థానంలో సిద్దిపేట్, జగిత్యాల, మెదక్ జిల్లాల్లో అత్యధికంగా రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోళ్లను చేపట్టనున్నారు. ఇక వరి పంట సాగు విషయానికి వస్తే రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉండగా, తదుపరి స్థానాలోలన నల్లగొండ, సూర్యాపేట్, సిద్ధిపేట్ జిల్లాల ఉన్నాయి.

# రవాణా శాఖలో నిధుల కొరత

## పెండింగ్‌లో వందల సంఖ్యలో ఆర్‌సి, లైసెన్సుల ముద్రణ

## ఆదాయం ప్రభుత్వానికి- కష్టాలు వాహనదారులకు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖలో నిధుల కొరత వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తోంది. ఆ శాఖ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం భారీగానే సమకూరుతున్నప్పటికీ వాహనదారులకు జారీ చేయాల్సిన రిజిస్ట్రేషన్ కార్డులు, లైసెన్సులు వందల సంఖ్యలో పెండింగ్‌లో పడిపోతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వాహనాలు టీఎస్ పేరుతో రిజిస్ట్రేషన్ అయ్యాయి. అయితే, గత ఏడాది చివర్లో తెలంగాణ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో టీఎస్‌ను టీజీగా మారుస్తూ క్యాబినెట్‌లో తీర్మానం ఆమోదించింది. క్యాబినెట్‌లో ఈమేరకు ఆమోదించిన తీర్మానానికి అనుగుణంగా టీజీగా మార్చడానికి అనుమతి కోరుతూ గత నెలలో కేంద్రానికి లేఖ రాసింది. ఈమేరకు కేంద్ర రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో అప్పటి నుంచి తెలంగాణలో టీజీ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. అయితే, రవాణా శాఖలో నిధుల కొరత కారణంగా పలు జిల్లాలలో వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులకు రిజిస్ట్రేషన్ కార్డులు అందడం లేదు. వాస్తవానికి ఏదైనా కొత్త వాహనం కొన్న 45 రోజులలోగా వాహనదారునికి రిజిస్ట్రేషన్ కార్డు ఆర్టీవో కార్యాలయంలో ఇచ్చిన చిరునామాకు స్పీడ్ పోస్ట్ రూపంలో అందాలి. అయితే, రవాణా శాఖలో నిధుల కొరత కారణంగా తెలంగాణలో ఇప్పటి వరకు టీజీ పేరిట రిజిస్ట్రేషన్ అయిన 29167 వాహనాలకు ఆర్‌సి కార్డులు అందలేదని సమాచారం. వరంగల్‌లో 472, నిజామాబాద్‌లో 361, హన్మకొండలో 603, పెద్దపల్లి 234, మహబూబాబాద్ 337, జనగాం 228, ఆదిలాబాద్ 231, బోధన్ 174 రిజిస్ట్రేషన్ కార్డులు వాహనదారులకు ఇప్పటికీ అందలేదు. అలాగే, ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో వందల సంఖ్యలో లర్నింగ్ లైసెన్సుల ముద్రణ కూడా నిధుల కొరత కారణంగా నిలిచిపోయినట్లు రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వరంగల్, నిజామాబాద్ ఆర్టీవో కార్యాలయాల పరిధిలో వాహనాల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి కోటి రూపాయలకు పైగా ఆదాయం వచ్చింది. అలాగే, హన్మకొండ, బోధన్, పెద్దపల్లి, భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయాల పరిధిలో దాదాపు రూ.80 లక్షలకు పైగా ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అయితే, తాము వాహనం కొనుగోలు సమయంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని పన్నులు చెల్లించినప్పటికీ రిజిస్ట్రేషన్ కార్డులు అందకపోవడం పట్ల వాహనాల యజమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాహనాల ఆర్‌సి కార్డులు లేకపోవడంతో రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ, చెప్పినా వినడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ పూర్తయిన తమ వాహనాలకు సంబంధించిన ఆర్‌సి కార్డులను అందజేయాలని కోరుతున్నారు.

# పంట నష్టం చెల్లించి రైతులను ఆదుకోవాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టం చెల్లించి రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్,కరీంనగర్,సిరిసిల్ల జిల్లాల్లో అధికంగా పంట నష్టం జరిగిందని,అకాల వర్షాలు వచ్చినప్పుడు,పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్ర పరిశీలన చేసి, రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సిఎం, వ్యవసాయ శాఖ మంత్రి క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి, కానీ ఇవాళ ఉన్న కాంగ్రెస్ పాలకులు... ప్రతిపక్షాలను తిడుతున్నారు తప్ప... వ్యవసాయం,రైతులను పట్టించుకోవడం లేదన్నారు. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా విజిట్‌క వెళ్లలేదన్నారు. అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం... అధికారంలోకి వచ్చాక కూడా అబద్దాలు కొనసాగిస్తుందని, వారు చేయాల్సిన పని చేయకుండా ఏవేవో మాట్లాడుతున్నారన్నారు. గత మూడు నెలలుగా 100 రోజుల్లో రూ.16,500 కోట్లు అప్పులు తెచ్చారని, రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని అమలు చేయలేదన్నారు.

### మార్చి 27 వరకు గ్రూప్-1 దరఖాస్తుల సవరణకు అవకాశం

### టిఎస్‌పిఎస్సీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 22:** గ్రూప్-1 ఉద్యోగ దరఖాస్తుల్లో పొరపాట్లు సవరించుకునేందుకు శనివారం నుంచి ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి రానుంది. టిఎస్‌పిఎస్సీ వెబ్‌సైట్ ద్వారా ఈనెల 23న ఉదయం 10 గంటల నుంచి 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరక ఆన్‌లైన్‌లో సవరించుకోవచ్చని టిఎస్‌పిఎస్సీ తెలిపింది. అభ్యర్థి పేరు,పుట్టిన తేదీ, విద్యార్హతలు,ఫోటో,సంతకం తదితర వ్యక్తిగత వివరాల్లో పొరపాట్లను సరిదిద్దుకోవచ్చని పేర్కొంది. సవరణ కోసం తగిన ధృవీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాల కోసం దాదాపు 4.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

# రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు, మోడీ మనిషి

## రేవంత్.. బిజెపికి బి-టీం లీడర్: హరీశ్‌రావు ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** మద్యం పాలసీ కేసులో ఈడీ,సిబిఐ వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే,రాహుల్‌గాంధీ స్పందిస్తున్న తీరుకు పూర్తి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తీరు చూస్తుంటే బిజెపికి బీ టీం లీడర్ లాగా మాట్లాడుతున్నట్లు ఉన్నది తప్ప కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లుగా ఏ కోశానా కూడా లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రాహుల్ నాయకత్వంలో పనిచేయడం లేదని... కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా... బిజెపి,మోడీకి అనుకూలంగా పనిచేస్తున్నారని మరోసారి తేటతెల్లమయిందని స్పష్టం చేశారు. మద్యం పాలసీ కేసు విషయంలో ఇన్నాళ్లుగా తాము చెబుతున్నదే... ఇవాళ మల్లిఖార్జున్ ఖర్గే,రాహుల్‌గాంధీ కూడా చెప్పారని హరీశ్‌రావు అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలనున మోదీ ప్రభుత్వం తమకు అనుకూలంగా మార్చుకుందని... లిక్కర్ స్కామ్ పేరుతో రాజకీయ వేధింపుల కోసం వాడుకుంటున్నదని తాము ఆరోపించినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు తమ వాదనను ఎఐసిసి కూడా బలపరిచిందని తెలిపారు. లిక్కర్ స్కామ్ అనేది ఒక కుట్ర అని...కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెడుతుందని ఏఐసిసి నేతలు విమర్శించారని తెలిపారు.



అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ ఆరోపించారని తెలిపారు. కానీ... రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాత్రం ఏఐసిసి నాయకులు మాట్లాడిన దానికి విరుద్దంగా పూర్తి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.
లిక్కర్ స్కామ్ జరిగిందని... అందులో నిందితులను అరెస్ట్ చేయడం ఆలస్యమైందంటూ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదని, ఆర్ఎస్ఎస్ భావజాలం నిండి ఉన్న మోడీ మనిషి అని తాము ముందు నుంచీ చెబుతున్నామని, అది ఇప్పుడు అదే నిజమని తేలిందని అన్నారు.
తాను కాంగ్రెస్‌లో ఉన్న విషయం కూడా మరిచిపోయినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. కేవలం బిఆర్ఎస్‌ను రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు బిజెపి తరఫున వకాల్తా పుచ్చుకొని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

### రికార్డు స్థాయిలో రూ.20 వేలు దాటిన పసుపు

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త :** తెలంగాణలోని పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. రాష్ట్రంలోని మార్కెట్లలో రికార్డు స్థాయిలో పసుపు ధరలు పలుకుతున్నాయి. క్వింటాలు పసుపు ధర 20 వేల రూపాయలు దాటడం విశేషం. ఒక రైతు నిజామాబాద్ మార్కెట్‌కు పసుపును తీసుకురాగా, దానికి క్వింటాలు 20,150 రూపాయల చొప్పున ధర పలికింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత పసుపు ధర 16 వేల రూపాయలు దాటింది. 2011 సంవత్సరంలో పసుపు ధర ఆల్ టైమ్ రికార్డు ధర 16,166 రూపాయలు కాగా, దాన్ని బ్రేక్ చేస్తూ తాజాగా క్వింటాల్ 20 వేల రూపాయలను దాటింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పంటలకు నిప్పు పెడుతున్న అన్నదాతలు

## చివరి దశలో అందని సాగు నీరు

## ఆక్రోశంతో తల్లడిల్లుతున్న రైతాంగం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** ఒక పక్క వివిధ జిల్లాల్లో వడగళ్ల వానలు పంటలను పాడు చేస్తుండగా, మరికొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. అటువంటి ప్రాంతాల్లో మండుతున్న ఎండలు రైతులను దెబ్బతీస్తున్నాయి. విత్తినప్పటి నుండి చంటి పాపలా కాపాడుకొస్తున్న పంటలు చేతికందివస్తున్న తరుణంలో సాగు నీరు లేక తమ కళ్ల ముందే ఎండిపోవడాన్ని జీర్ణించుకోలేని అన్నదాతలు చేతులారా వాటికి నిప్పుపెట్టి గుండెలు బాదుకుంటున్నారు. వర్షాభావ పరిస్థితులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పంట భూములకు సాగు నీటి సమస్య ఏర్పడింది. పొట్ట దశలో పంటలకు నీళ్లు లేక నిలువునా ఎండిపోవడంతో రైతాంగం తల్లడిల్లుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత యాసంగి సీజనులో 66 లక్ష ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో 51 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, బోరు బావులు, చిన్న నీటి వనరుల్లో నీటి కొరత ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల ఎకరాల్లో వరి పంట ఎండిపోతున్నట్లు వ్యవసాయ శాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో ఎండిన పంటలకు కొందరు రైతులు నిప్పు పెడుతుంటే, మరికొందరు రైతులు పశువులకు మేతగా వదిలివేస్తున్నారు. నాగార్జునసాగర్ తదితర ప్రాజెక్టుల ఆయకట్టు పరిధిలోని బోర్లు, బావులు ఆధారంగా లక్షలాది ఎకరాల్లో సేద్యం చేసే చిన్న, సన్న కారు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా తయారైంది. భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులు ఒట్టిపోయి చుక్క నీరు లేక చేతికందే పంట నిలువునా ఎండి రైతుల కంట కన్నీరు మిగుల్చుతోంది. కొద్ది రోజుల క్రితం ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ నీరు తరలించినట్లు రైతులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా సాగర్ ఆయకట్టు మేజర్లకు కూడా నీటిని విడుదల చేస్తే భూగర్భ జలాలు పెరిగి తమ పంటలు చేతికి వచ్చేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులుచేసి ఇప్పటివరకూ ఎకరానికి రూ. 30 వేల వరకూ ఖర్చుచేస్తే గింజ దశలోనీరులేక ఎండిపోతున్నాయని వాపోతున్నారు.

# ఎసిబి వలలో చిక్కిన తిమింగలం

## లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా

## పట్టుబడిన సబ్‌రిజిస్టర్ మహ్మద్ తస్లిమా

## అదుపులోకి తీసుకున్న ఎసిబి డిఎస్పీ సాంబయ్య



విచారణ చేస్తున్న ఎసిబి అధికారులు

**మహబూబాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** జిల్లాకేంద్రంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో సబ్‌రిజిస్టర్‌గా విధులు చేపట్టిన మహ్మద్ తస్లీమా మూడు నెలలు గడువకముందే ఎసిబి వలల చిక్కింది. ఇటీవల ములుగు జిల్లాలో సబ్‌రిజిస్టర్‌గా విధులు నిర్వహించి బదిలీపై డిసెంబర్ నెలలో మహబూబాబాద్ సబ్‌రిజిస్టర్‌గా విధులు చేరింది. ఈ మేరకు ఎసిబి డిఎస్పి సాంబయ్య వివరాలు వెల్లడిస్తూ ఈ నెల మొదటి వారంలో దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరిష్ 128గజాల ప్లాట్ కొనుగోలు చేయగా రిజిస్ట్రేషన్ కొరకు వస్తే గజానికి ప్రభుత్వ పీజు రూ.100 ఉండగా సబ్‌రిజిస్టర్ రూ.150 డిమాండ్ చేశారు. దీంతో అతను చేసేదేమి లేక వరంగల్‌లోని ఎసిబి ఆశ్రయించాడు. వారి సూచన మేరకు తిరిగి స్లాట్‌బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ నిమిత్తం శుక్రవారం కార్యాలయానికి వచ్చారు. వారు చెప్పిన విధంగా 128గజాలకు మొత్తం రూ.19,200లను ఎసిబి వారు ఇచ్చిన డబ్బులను తీసుకొని అట్టి డబ్బులను సబ్ రిజిస్టర్ తస్లిమా సూచన మేరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వెంకటేష్‌కు ఇవ్వాలని చెప్పగా అతను వెంకటేష్‌ను కలసి మొత్తం డబ్బులను అప్పజెప్పాడు. ఇదంతా గమనిస్తున్న ఎసిబి డిఎస్పి సాంబయ్య బృందం రెడ్‌హండెడ్‌గా పట్టుకొని అతని వద్ద సోదాలు చేయగా అతని వద్ద రూ.19200 ఉండడంతో మేడం తీసుకోమడంతోనే నేను తీసుకున్నానని చెప్పాడు. అయితే మొత్తం అతని వద్ద తనిఖీ చేయగా రూ.172000వేల రూపాయలు సరైన ఆధారాలు లేకుండా ఉండడంతో వాటిని స్వాదీనం చేసుకున్నారు. 172000వేలకు సరైన ఆధారాలు చూపిస్తే వాటిని తిరిగి ఇస్తామని డిఎస్పి చెప్పారు. ఎ1గా సబ్‌రిజిస్టర్ తస్లీమా, ఎ2గా వెంకటేష్‌లపై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకొని నేడు ఎసిబి కోర్టులో హాజరుస్తామని తెలిపారు. సబ్ రిజిస్టర్‌గా తస్లీమా విధులు చేరిన నాటి నుండి నేటి వరకు నాకు ఎవ్వరు లేరని అన్నట్లుగా వ్యవహరిస్తూ బయటకేమో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేసేవారు కాని బీద ప్రజలను పీల్చిపిప్పిచేసేలాగా వ్యవరిస్తున్న తస్లీమాకు సరైన గునపాఠం జరిగిందని ప్రజలు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా ఊసలు లెక్కపెట్టక తప్పదని దీనికి ఇదే నిదర్శనం. ఈ దాడుల్లో సిఐ శ్యాంసుందర్, సునిల్‌కుమార్, రాజు, ఎసిబి సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంలో గిరిజన సంక్షేమం

## కనీస సౌకర్యాలు లేని స్కూళ్లు

## 40 శాతం పాఠశాలల్లో ఒకే టీచర్

## అత్యధికంగా 489 స్కూళ్లతో ఆసిఫాబాద్

## సమస్యలకు నిలయాలుగా పాఠశాలలు

## భాషా సమస్యలతో గందరగోళం

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ పనితీరు అపహాస్యం పాలవుతోంది. రానురాను విద్యా రంగంలో ఆధునిక పరిజ్ఞానం చోటు చేసుకుంటున్నా వాటిని అందిపుచ్చుకోవడంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా పలు ప్రాంతాల్లో అక్షరాస్యత కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంక్షేమ శాఖ పాఠశాలల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. దీనికి తగినట్లుగా వివిధ స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలతో చదువులు సాగక పలువురు తల్లిదండ్రులు తమ పిల్లను స్కూళ్లకు పంపించడం లేదు. తెలంగాణ వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ నేతృత్వంలో 1,920 పాఠశాలలు ఉన్నాయి. అయితే వీటిలో దాదాపు 40 శాతం మేర 765 పాఠశాలలు ఇప్పటికీ ఒకే ఉపాధ్యాయునిచే నిర్వహించబడుతున్నాయి. ఈ విధంగా రాష్ట్రంలోనే అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లాలో 489 ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉండగా, నల్లగొండ జిల్లాలో 340 పాఠశాలలు, కొత్తగూడెంలో 297 పాఠశాలలు ఉన్నాయి. అలాగే గద్వాల గ్రామీన ప్రాంతాల్లో ఇలాంటివి 67 పాఠశాలు ఉండగా, జిల్లా వ్యాప్తంగా మరో 285 పాఠశాలలను ఇద్దర ఉపాధ్యాయులతోనే నడుపుతున్నారు. మండల స్థాయి సమావేశాలకు హాజరు కావాల్సిన నేపథ్యంలో ఏకోపాధ్యాయ పాఠశాలలను మూసివేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. మరోపక్క రాష్ట్రంలోని పలు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలతో కూడిన పాఠశాలలు ఉండాల్సి ఉండగా వాటిల్లో కనీస సౌకర్యాలు లేకుండా పోయాయనే విమర్శలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని పలు గిరిజన సంక్షేమ పాఠశాలల్లో తరగతి గదుల కొరత, కిటీలు, తలుపులు లేకపోవడం, అపరిశుభ్రమైన మరుగుదొడ్లు, తాగు నీటి సౌకర్యం లేకపోవడం, కాంపౌండ్ వాల్స్ లేక ముఖ్యంగా బాలికలు అవస్థలు, నిర్వహణ కోసం తగిన సిబ్బంది లేకపోవడం లాంటి పలు సమస్యలు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలను పట్టిపీడిస్తున్నాయి. కొన్నిన పాఠశాలల్లో ఫర్నిచర్ లేక విద్యార్థులు నేల మీదే కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. మరికొన్ని స్కూళ్లకు తలుపులేని బాత్‌రూంలతో ప్రధానంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా పాఠశాలకు తమ పిల్లలను పంపకుండా వారి తల్లిదండ్రులు తమకు చేదోడువాదోడుగా ఉంటారనే ఉద్దేశ్యంతో వారిని ఇతర పనుల్లో వినియోగిస్తున్నారు. దీంతో విద్యార్థుల హాజరు శాతం దారుణంగా ఉంటోంది. ఫలితంగా విద్యలో నాణ్యతా ప్రమాణాలు దెబ్బతింటున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో భాష, పాఠ్యపుస్తకాల్లోని లిపి వంటి మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ విధంగానే ఆసిఫాబాద్ జిల్లాలోని పవర్‌గూడ ప్రాంతంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడే భాషపై కచ్చితత్వంలో గందరగోళం నెలకొంది. పవర్‌గూడ పొరుగున ఉన్న మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు సమీపంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడే భాషలు వేరుగా ఉండగా, పాఠ్యపుస్తకాలలోని లిపి గురించి తెలియక గందరగోళ వాతావరణంలో నెట్టుకొస్తున్నారు. సరిహద్దులోని అనేక పాఠశాలల్లో చాలా మంది విద్యార్థులు కొలామి లేదా అంద్ భాషను మాట్లాడుతుండగా, మరాఠీలో విద్యభ్యాసం చేసిన ఉపాధ్యాయుడు గొండి భాషను మాట్లాడుతుంటారు.
ఇక పాఠ్యపుస్తకాలలు తెలుగు లేదా ఇంగ్లీషులో ఉండగా, విద్యార్థులు వారి స్థానిక భాషలతో పాటు, ఎక్కువగా మరాఠీ మాట్లాడతారు. ఈ విధంగా విద్యార్థులు ఒక భాష, ఉపాధ్యాయులు మరో భాష, పుస్తకాల్లోని పాఠ్యాంశాలది ఇంకో భాష కావడంతో వారు పడే ఇబ్బందుల వర్ణనాతీతంగా ఉంటాయని స్థానికులు వాపోతున్నారు.

# 25న మద్యం దుకాణాలు బంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 22:** హోలీ సందర్భంగా మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు,బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయాలని హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. హోలీ సందర్భంగా ఈనెల 25వ తేదీ ఉదయం 6 గంటల ఉంచి 26వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు,కల్లు దుకాణాలు,రెస్టారెంట్లు మూసివేయాలని ఆదేశించారు. బార్లు,స్టార్ హోటళ్లు,రిజిస్ట్రర్డ్ క్లబ్బులకు మినహాయింపు ఉన్నట్లు పేర్కొన్నారు. హోలీ సందర్భంగా ఎలాంటి న్యూసెన్స్ చేయవద్దని, బైక్‌లపై తిరుగుతూ అరుస్తూ,రంగులు పూయవద్దని,రోడ్లపై హోలి వేడుకలు చేసుకోవద్దని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి హెచ్చరించారు.

# గోవాలో ఎన్టీఆర్ 'దేవర' పార్ట్-1

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీబడ్జెట్ పాన్ ఇండియా మూవీ దేవర పార్ట్ 1. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బాలీవుడ్ స్టార్‌సైఫ్ ఆలీఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 10న ఈచిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. గాజాగా దేవర మేకర్స్ సినిమా నుంచి వర్కింగ్ స్టిల్‌ను విడుదల చేశారు.. ఇందులో ఎన్టీఆర్‌తోపాటు దర్శకుడు కొరటాల శివ, రాజు సుందరం, మాస్టర్ సరికొత్త లుక్‌లో కన్పిస్తున్నారు.





రాజుసుందరం కొరియోగ్రఫీ అందించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ నిర్మిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.

# 'ది గోట్ లైఫ్' ప్రీరిలీజ్ ఈవెంట్

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్.. ఈనెల 28న పాన్‌ఇండియా స్థాయిలోమలయాళంతోపాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈసినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా బ్లెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈసినిమాను మాలయాళ పరిశ్రమలో భారీ బడ్జెట్‌తో నిర్మించింది..



మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ది గోట్ లైఫ్ సినిమాను తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, డైరెక్టర్ బ్లెస్సీ, హాలీవుడ్ నటుడు జిమ్మీ జీన్ లూయిస్, మైత్రీ నుంచి నిర్మాత వై.రవిశంకర్, శశి పాల్గొన్నారు.

# 'నీ దారే నీ కథ' టీజర్ లాంచ్

జెవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వంశీ జొన్నలగడ్డ నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ తేజేష్ వీర, శైలజ సహనిర్మాతలుగా ప్రియతమ్ అంజన, విజయ్, అనంత్ వేబ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం నీ దారే నీ కథ .. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను తెలుగు ఫిలిం జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సీనియర్‌జర్నలిస్టు ప్రభు, క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి చేతులమీదుగా ఘనంగా జరిగింది.. మొత్తం కొత్త టీంతోన ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. మ్యూజిక్ బ్యాక్‌డ్రాప్‌తోమొత్తం కొత్తవాళ్లతో ఈసినిమా యువతను ఆకట్టుకునేలా ఉంటుంది.. నిర్మాత



తేజేష్ మాట్లాడుతూ, ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా కొత్తవాళ్లం అందరూ కొత్త టీంతోనే ఈసినిమాను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇది మా మొదటి సినిమా అయినా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా చాలా కొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు.. నిరానమత శైలజ జొన్నలగడ్డ మాట్లాడుతూ, సినిమా మీద ఉన్న ప్యాషన్‌తో ఈసినిమాను నిర్మించామని తెలిపారు. మంచి టీం దొరికిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత, దర్శకుడు వంశీ మాట్లాడుతూ, మ్యూజిక్ ఒక మంచి ఫీల్‌అందిస్తుందని తెలిపారు.



న్యూ ఫోటో లుక్: ప్రగ్యాజైస్వాల్

# రావు రమేష్ 'మారుతీనగర్ సుబ్రమ్మాణ్యం' సాంగ్


రావు రమష్ హీరోగా, టైటిల్‌రోల్ పోషించినచిత్రం మారుతీ నగర్ సుబ్రమ్మాణ్యం.. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు.. రావు రమేష్ సరసన ఇంద్రజ నటించారు.. అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, హర్షవర్ధన్ నటించారు.. పీబిఆర్ సినిమాస్, లోకమాత్రమే సినిమాటిక్స్ సంస్థలపై



ఈసినిమా రూపొందుతోంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్యనిర్మాతలు. ఇటీవల విడుదల చేసినఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు సినిమా చరిత్రలో ఎవరూ చేయని విధంగా ప్రేక్షకుల చేత క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయించి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. తాజాగా సినిమా టైటిల్ సాంగ్ విడుదల చేశారు. అనంతరం మేకర్స్ మాట్లాడారు.. లుంగీలో రావు రమేష్‌గారి లుక్‌బాగుందని ఎంతో మంది సందేశాలు పంపిస్తున్నారని అన్నారు. ఆయన్ని చూస్తే నేటివ్ ఫీలింగ్ వచ్చిందన్నారు. సినిమా సైతం అలాగే ఉంటుందని చెప్పారు.

# జీవితాలను మార్చే 'ఈ రోజుల్లో'

తాజాగా కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచలన విజయం సాధించిన చిత్రం ఈ రోజుల్లో. గుడ్ సినిమా గ్రూప్‌బ్యానర్‌పై క్రియేటివ్ దర్శకుడుమారుతి దర్శకత్వంలో వచ్చిన సినిమా ఈ రోజుల్లో.. శ్రీనివాస్, రేష్మ ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమాకుజెబీ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న



విడుదల కానుంది.. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. కేవలం 50లక్షలతో చేసిన ఈసినిమా అప్పట్లో సంచలన విజయం సాధించిందని తెలిపారు.

# 'టిల్లుస్క్వేర్' రిలీజ్ డేట్

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తాజాగా టిల్లు స్క్వేర్ అనే చిత్రంలో నటిస్తున్నారు. డీజే టిల్లుకు సీక్వెల్‌గా రాబోతోంది.. ఈచిత్రం కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ప్రకటనతోనే ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. రాధిక, టికెట కొనకుండా, ఓ మై లిల్లీ పాటలతో పాటు ఇతర ప్రచార చిత్రలు విడుదలై సినిమాపై అంచనాలు పెంచేశాయి.. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు ముగించుకుంది.. ఆత్యంత వినోదభరితంగా ఉండే చిత్రాన్ని అందించటానికి చిత్ర యూనిట్ చేసిన ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. ఈచిత్రాన్ని వారు ఎంతగానోఆస్వాదించారు. ముఖ్యంగా టిల్లు పాత్ర అతను పలికే సంభాషణలు వారిని ఎంతగానో అలరించాయి.. సెన్సార్



బోర్డు ఈచిత్రానికి యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఈచిత్రం డీజే టిల్లును మించిన విజయాన్ని సాధిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈసినిమాను అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఆమె తనకెరీర్‌లోతొలిసారి లిల్లీ అనే బోల్డ్ క్యారెక్టర్‌ను పోషించింది.. ఇప్పటికే ఆమె పాత్రకి సంబంధించిన ప్రచార చిత్రాలు విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిద్ధు జొన్నలగడ్డ ఈచిత్రానికి కథనం, సంభాషనలు అందించగా మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి సాయి ప్రకాషన ఉమ్మడి సింగు సినిమాటోగ్రఫీ అందించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మించారు. మార్చి 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా

# 'శ్రీరంగనీతులు' నుంచి లిరికల్ సాంగ్


సుహాస్, కార్తీక్‌రత్నం, రుహాని శర్మ విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందిన చిత్రం శ్రీరంగనీతులు.. ప్రవీణ్‌కుమార్ విఎస్ఎన్ దర్శకుడు.. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి నిర్మించారు. ఏప్రిల్ 12న ఈచిత్రం విడుదలకానుంది.. ఈచిత్రాన్ని ప్రముఖ పంపిణీదారుడు,నిర్మాత ధీరజ్ మొగిలినేని విడుదల చేస్తున్నారు. ఈచిత్రం నుంచి ఎక్కడ ఉండాలని.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. శ్రీమణి సాహిత్యం అందించారు..



హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రంలో ఉండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే, మనసును హత్తుకునేలా ఉంటాయని తెలిసింది.. కొత్తదనంతోపాటు పూర్తికమర్షియల్ అంశాలతో రూపొందిన చిత్రమని మేకర్స్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ,తప్పకుండా ఈచిత్రం అందరి ఆదరణ పొందుతుందనే

# వైభవంగా 'తలకోన' ప్రీరిలీజ్ ఈవెంట్

అక్షర క్రియేషన్ పతాకంపై నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా అప్సర రాణి ప్రధాన పాత్రలో నటించిన థ్రిల్లర్ మూవీ 'తలకోన'..ఈ చిత్రం అన్ని పనులుపూర్తిచేసుకుని మార్చి 29న విడుదల కానుంది.. ఈ సందర్భంగా యూనిట్ ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు రామసత్యనారాయణ, సాయి వెంకట్, డిఎస్‌రావు, ప్రముఖ హీరో రమాకాంత్, డిస్ట్రిబ్యూటలర్స్ పార్థురెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, మా హీరోయిన్ అప్సర రాణి ఇప్పటి వరకు చేయని వెరైటీ పాత్రలో



చేస్తారని అన్నారు.. యాఓన్ నేపథ్యంలో ఉంటుందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరేష్ నారదాసి మాట్లాడుతూ,అప్సర రాణివి చూస్తూకశ్మర్ యాపిల్‌లా కన్పిస్తుందని అన్నారు.. మా లాంటి చిన్న సినిమాలకు సరైన షోస్ ఇచ్చి సినిమాలను బతికించాలని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అప్సర రాణి తదితరులు మాట్లాడారు.

# 'తండేల్'.. హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్

నాగచైతన్య అక్కినేని, సాయిపల్లవి జంటగా నటిస్తున్న దేశభక్తి అంశాలతో కూడిన రస్టిక్ లవ్‌స్టోరీ తండేల్.. షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈచిగ్రాన్నిమెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. తండేల్ సెట్స్ నుంచి కొన్ని షూట్‌డైరీస్ ఇపుడు బయటకు వచ్చాయి. నటీనటులు, సాంకేతిక నిపుణుల మధ్య వైబ్, స్నేహపూర్వక అనుబంధాన్ని ప్రతిభింభించాయి.. ఒక ఫొటోలో చందూ మొండేటి అల్లు అరవింద్‌కు ఒక సన్నివేశం గురించి వివరిస్తుండగా, మరో ఫొటోలో బన్నీవాసు, నాగచైతన్య, చందూ మొండేటి మధ్య సరదా సంభాషణనుచూపుతోంది.. నాగచైత్య,



సాయిపల్లవి డీగ్లామరస్‌అవతార్‌లో కన్పిస్తునానననరు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తునాననరు.

==============

# చెమటలో చర్మరక్షణ



అప్పుడే ఎండలు మండిపోతున్నాయి. వేడి, చెమటకు చర్మంపై మొటిమలు, మచ్చలు.. ఇబ్బంది పెడతాయి. వీటికి వాయుకాలుష్యం, ఒత్తిడి, ఆహారపుటలవాట్లు తోడై.. ముడతలు, నల్లటి వలయాలు, నిస్తేజమైన చర్మం మిమ్మల్ని కలవర పెట్టిచ్చు. ఈ సమస్యల్ని పరిష్కరించడానికి ఐస్‌క్యూబ్స్‌తో ఆ ప్రదేశంలో మర్దన చేస్తే సత్వర ఉపశమనం లభిస్తుంది. చర్మం కాంతిమంతంగానూ మెరుస్తుంది.

- ఐస్‌ట్రేలక్ష టొమాటో, కలబంద గుజ్జు, దోసకాయ రసం, గ్రీన్‌టీ, కాఫీ, రోజ్‌వాటర్ వంటి పదార్థాలను ఫ్రీజ్ చేసి ముఖానికి మృదవువుగా వలయాకార పద్ధతిలో మర్దన చేయాలి.
- ఒకవేళ మీ చర్మం సున్నితంగా ఉంటే నేరుగా కాకుండా ఈ ఐస్‌క్యూబ్స్‌ని మెత్తని క్లాత్ లేదా టిష్యూలో చుట్టి రుద్దాలి. ఇది కోల్‌నడ కంప్రెస్ట్‌గా పనిచేస్తుంది.
- జిడ్డు చర్మం ఉన్న కొంతమందిలో ముఖంపై ఉండే రంధ్రాలు పెద్దగా కనిపిస్తుంటాయి. వీటిలో దుమ్మూ, ధూళి చేరతాయి. వీటిని తొలగించడానికి ఐస్‌క్యూబ్స్ బాగా ఉపయోగపడతాయి. ఇవి రంధ్రాల్లో పేరుకున్న మురికీ, మలినాలను తొలగించి శుభ్రం చేస్తాయి. మంచు ముక్కలతో షేషియల్ చేస్తే క్రమంగా రంధ్రాల పరిమాణం తగ్గి చిననవిగా కనిపిస్తాయి.
- ఐస్‌క్యూబ్స్‌తో మసాజ్ చేయడం వల్ల ఆ ప్రాంతంలో రక్త ప్రసరణ జరిగి ముఖానికి ఆక్సిజన్ అంది ఆరోగ్యకరమైఉన మెరుపు సంతరించుకుంటుంది. ఒత్తిడి వల్ల ఏర్పడే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మంబిగుతుగా మారుతుంది.
- మేకప్ వేసుకునే ముందు ఈ ఐస్‌క్యూబ్‌తో మర్దన చేసి తరువాత ప్రైమర్‌ను వేస్తేజిడ్డుతత్త్వం అదుపులో ఉంటుంది. అలంకరణ ఎక్కువ సేపు తాజాగా ఉంటుంది... □

# విజయకెరటాల ఏక్తా కపూర్..



**ఆ అవార్డును అందుకున్న తొలి భారతీయురాలు.. భారతీయ టెలివిజన్ రంగాన్ని మహారాణిలా ఏలుతున్న ఏక్తా కపూర్ చరిత్ర సృష్టించింది. అమెరికా వెలుపల వివిధ దేశాల్లోని టెలివిజన్ కంటెంట్ నుంచి ఎంచి ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డ్సులో ఆమెను 'డైరెక్టరేట్ అవార్డ్' వరించింది. ఆ అవార్డు అదుకున్న తొలి భారతీయురాలు ఏక్తా.**

ఏక్తా కపూర్ (48)కు ముందు అభినందనలు చెప్పాలి. టెలివిజన్ రంగంలో సుదీర్ఘకాలం నిలిచినందుకు, ధక్కామొక్కీలు తిని విజయం సాధించినందుకు, వేల మందికి ఉపాధి కల్పించినందుకు, టెలివిజన్ చానల్స్ ప్రైమ్‌టైమ్‌ను ఏదో ఒక కాలక్షేపంతో నింపినందుకు, ఇంకా కొనసాగుతున్నందుకు, ఇప్పటివరకూ ఆమె 17,000 గంటల టెలివిజన్ కంటెంట్‌ను ప్రొడ్యూస్ చేసిందంటే దాని వెనుక శ్రమను, ప్యాషన్‌ను, వ్యాపార శ్రద్ధను అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు. 45 సినిమాలను కూడా ఆమె ప్రొడ్యూస్ చేసింది. వ్యాపార ఎత్తుగడల్లో భాగంగా నాసిరకం/సరసమైన కంటెంట్‌ను తయారు చేసి విమర్శలు ఎదుర్కొన్నా అన్ని రకాల జానర్స్‌లో కంటెంట్ తయారు చేస్తాను. దేనికి తగ్గ ప్రేక్షకులు దానికి ఉంటారు అనే ధోరణిలో ముందుకు దూసుకుపోతోందామె. అందుకే ఆమె కృషికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది.

**అంతర్జాతీయ గుర్తింపు..** అమెరికాలోని ఇంటర్నేషనల్ అకాడెమీ ఆఫ్ టెలివిజన్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ప్రతి సంవత్సరం అమెరికా బయటి దేశాలలో టెలివిజన్ రంగంలో విశేష కృషి చేసిన వారికి ఇంటర్నేషనల్ ఎమ్మీ అవార్డులను బహుకరిస్తుంది. ఇవి టెలివిజన్ ఆస్కార్స్‌లాంటివి. ఈ అవార్డులు భారతీయులకు వరించడం తక్కువ వివిధ కేటగిరీల్లో ఇచ్చే ఈ అవార్డుల్లో విశిష్టమైన డైరెక్టరేట్ అవార్డును ఈ సంవత్సరానికి ఏక్తా కపూర్‌కు ఇచ్చారు. ఈ అవార్డు అందుకున్న ఏక్తా ఈ అవార్డు నా మాతృ దేశం కోసం అంటూ భవోద్వేగానికి గురైంది.

**విభిన్న వ్యక్తిత్వం....**

ఏక్తా కపూర్ టెలివిజన్ రంగంలో (1995) అడుగు పెట్టే సమయానికి అదంతా పురుష ప్రపంచం. తండ్రి జితేంద్ర (నటుడు) దగ్గర 50 లక్షలు తీసుకొని బాలాజీ టెలి ఫిల్మ్స్' కింద కొన్ని పైలట్ ప్రాజెక్ట్స్ తీస్తే అన్నీ రిజెక్ట్ అయ్యాయి. దాంతో 50 లక్షలూ వృథా అయ్యా యి. ఆ తర్వాత ఆమె మానో యా మనో, 'హమ్ పాంచ్' సీరియల్స్‌తో హిట్స్ మొదలుపెట్టింది. 2000 సంవత్సరంలో 'కె' అక్షరం సెంటిమెంట్‌తో మొదలెట్టిన 'క్యూంకి సాస్‌భీ కభీ బహుథీ' టెలివిజన్ చరిత్రను తిరగరాసింది. ఇది పొందినంత టిఆర్‌పి మరే సీరియల్ పొందలేదు. కహానీ ఘర్ ఘర్ కీ, పవిత్ర రిష్టా, కుంకుమ భాగ్య లాంటి 134 సీరియల్స్ ఇప్పటి వరకూ తీసింది. పెద్ద పెద్ద సెట్లు, మహిళా పాత్రదారులకు ఖరీదైన చీరలు, ఆభరణాలు, కుటుంబ రాజకీయాలు ఇవన్నీ ఏక్తా మొదలుపెట్టి మొత్తం దేశంలో అదే ట్రెండ్ ఫాలో అయ్యేలా చేసింది.

**సరోగసీ ద్వారా ...**

ఏక్తా వివాహం చేసుకోలేదు. కాని 2019లో సరోగసి ద్వారా కుమారుడికి జన్మనిచ్చింది. కొడుక్కి తండ్రి పేరు 'రవి కపూర్' అని పెట్టుకుంది. అవార్డు వేదిక మీద ఏక్తామాట్లాడుతూ 'మా నాన్నకు, నేనిక్కడ ఉంటే నా కొడుకు కోసం బేబీ సిట్టింగ్ చేస్తున్న మా అన్నయ్య తుషార్‌కపూర్‌కు కృతజ్ఞతలు అంది ప్రస్తుతం సొంత ఓటిటి ప్లాట్‌ఫామ్ ఆల్ట్ బాలాజీ కోసం ఏక్తా ఎక్కువగా కంటెంట్‌ను తయారు చేస్తోంది. □

# ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఊదారంగు





అమ్మాయిలకు ఇష్టమైన కలర్ అనగానే పింక్ అని చెప్పేస్తారు. కానీ ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో మహిళలు సాధించిన విజయాలకు సంకేతంగా ముచ్చటగా మూడు రంగుల్ని ఎంపికచేసింది ఐక్యరాజ్యసమితి. స్త్రీల స్వచ్ఛమైన మనసుకు తెలుపు రంగునీ, ఆశావాద దృక్పథానికి ఆకుపచ్చనీ, స్త్రీల వ్యక్తిత్వాన్నీ గౌరవాన్నీ పోరాటాన్నీ ప్రతిబింబించేలా ఊదానీ ఎంపిక చేశారట. ఈ రంగులన్నీ 1908లో బ్రిటన్‌లోని విమెన్స్ సోషల్ అండ్ పొలిటికల్ యూనియన్ జరుపుతోన్న ఉద్యమం నుంచే పుట్టుకొచ్చాయి. సమానత్వం కోసం నాటి మహిళలు చేసిన పోరాటంలో ప్రదర్శించిన ప్లకార్డులూ జెండాలూ ధరించిన దుస్తుల నుంచే ఈ రంగుల్ని ఎంపికచేశారట. అయితే ఈ మూడింటిలోనూ ఊదా రంగులోనే పోస్టర్లని డిజైన్ చేయడం, ఆ కలర్ దుస్తుల్ని ధరించడం చేస్తున్నారు. ఎందుకంటే పర్పుల్ ఓ మ్యాజిక్ కలర్. ఆత్మవిశ్వాసాన్నీ నారీ శక్తినీ ప్రతిబింబిస్తుంది. న్యాయాన్నీ సమానత్వాన్నీ సూచిస్తుంది. రాయల్‌గానూ, అందంగానూ కనిపిస్తుంది. అంతెందుకు.. కార్ల ప్రపంచంలో రోల్స్ రాయిస్‌ని ఎంత గొప్పగా భావిస్తారో రంగుల ప్రపంచంలో పర్పుల్‌కీ అంతే ప్రత్యేకత ఉంది. అందుకే ఐక్యరాజ్యసమితి పర్పుల్ ఈజ్ ద మోస్ట్ పవర్‌ఫుల్ కలర్.










# సాధనతోనే నైపుణ్యాలు

**కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలంటే సాధన చేయాలి. మరి ఆ నేర్చుకున్న విషయాలు గుర్తుండాలంటే ఏం చేయాలో తెలుసా!**

సాధారణంగా వాద్యకారులు, సర్జన్లు.. వంటి వారికి చేతివేళ్లు చురుగ్గా స్పందించాలి. వారి నియంత్రణలో ఉండాలి. నిజానికి వారికే కాదు, ఏవైనా కొత్త స్కిల్స్ నేర్చుకోవాలనుకుంటే, మనలోనూ ఫైన్ మోటార్ స్కిల్స్ మెరుగుపడాలి. అందుకు వ్యాయామం చాలా ముఖ్యమట. ఫిజికల్‌గా యాక్టివ్‌గా ఉండడం వల్ల త్వరగా నేర్చుకోవడమే కాదు ఎక్కువకాలమూ అవిగుర్తుంటాయని యూనివరిసటీ ఆఫ్ కొపెన్‌హెగన్ చేసిన పరిశోధనలు చెబుతున్నాయి. ఇంకా చెప్పాలంటే ఏదైనా స్కిల్ నేర్చుకునే ముందూ, తర్వాతా వ్యాయామం చేస్తే మెరుగైన ఫలితాలు అందుకోవచ్చుట. ఎక్సర్‌సైజ్ చేసిన వారికీ, అసలు చేయని వారికీ, కొద్దిగా చేసిన వారికీ, చేతివేళ్లతో ఆపరేట్ చేసే తేలికైన ఓ కంప్యూటర్ గేమ్‌ను ఇచ్చి పరీక్షించారట. అందులో వ్యాయా మం చేసేవారి సామర్థ్యం 10 శాతం పెరిగి నట్లు గుర్తించా రు. పిల్లలు, పెద్దలూ, వయసు పైబడిన వారిలోనూ ఇవే ఫలితాలు కనిపించాయట. ముఖనయంగా రిహాబిలిటేషన్ తీసుకుంటున్నా వారికి వ్యాయామం బాగా ఉపయోగపడుతుందట. మరి ఇంకేం మీరూ సిద్ధంకండి! □



**చెలి చిట్కా**

- ఫ్రిజ్‌లో నుంచి తీసిన వెన్న వెంటనే మెత్తబడాలంటే చల్లని గిన్నెలో వేయండి.
- బీట్‌రూట్‌ను సన్నగా తురిమి ఎండబెట్టి మెత్తటిపొడరుగా చేసుకొని ఫుడ్‌కలర్‌గా ఉపయోగించవచ్చును. □

# పిల్లల్లో దురలవాట్లు -4

**ఆరోగ్య భాగ్యం**



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరం ట్రిఫిల్లినం :** పెదవులు వాచి ఎర్రబడే వరకు, రక్తంకారే వరకు కొరకడం, లోపలికి పీల్చడం చేసే వారికిది మంచి మందు.

**టివి సెల్, కంప్యూటర్, వీడియోగేమ్స్ ఎక్కువగా ఆడడం:** 38% మంది టివి చూస్తూ తినడం, చదవడం, హోంవర్క్ చేయడం చేస్తే 90% మంది సెల్‌లో వీడియోగేమ్స్ ఆడడం, కంప్యూటర్ ఎక్కువగా వాడడం ఎక్కువైంది. వీటి వెలుతురు కంటి రెటీనాపై ప్రభావం చూపడం వల్ల దృష్టిలోపాలు, కండ్లు పొడి బారడం, తలనొప్పి, నరాల బలహీనత, ఆహారం ఎక్కువగా లేదా తక్కువగా తినడం వల్ల పోషణ లోపం వంటి అనేక కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. వీటిని సరైన దూరంలో ఉంచి కొంత టైమ్‌లో వాళ్ళకి ఇవ్వాలి. ఎడ్యుకేషన్ కోసమే కంప్యూటర్, సెల్ ఇవ్వాలి.

**. రూటా:** ఐస్ట్రెయిన్, కండ్లు అలిసిపోయి నొప్పులు,నీళ్ళు కారడం, కళ్ళ మంటలు, కండ్లు వీక్‌గా ఉండడం, కళ్ళారకుండా కంటిన్యూగా చూడడం వల్ల ఇరిటేషన్, మంట, కండ్లలో వత్తిడి, తలనొప్పి, చూపు మసకగా ఉండే వారికిది ముఖ్యమైన మందు.

**బెల్లడోనా:** కండ్లు పొడిగా, బిర్రబిగిసి మంటగాను, వేడిగాను ఉండి వెలుతుర్ని చూడలేకపోవడం, కండ్ల వాపు, నీరు కారుటను తగ్గించే మందు.

**యుఫ్రేషియా :** కనురెప్పలు ఉబ్బి మంటగా కండు దురదగాను, ఎర్రగా ఉండి నీళ్ళు కారడం, దురదగాను, సెల్,టివి, కంప్యూటర్ కాంతి వలన (కండ్లని చికిలించి చూడడం) సాయం కాలం, ఇంటి లోపల ఎక్కువవుతుంది.

**ఫిసోస్టిగ్మా:** సెల్, టివి, కంప్యూటర్స్ ఎక్కువగా చూసేవారిలో కండ్లు నొప్పి, నరాలు లాగడం, నీళ్ళు కారడం, చూపు మసకగా ఉండి దృష్టి లోపాలేర్పడే వారికిది మంచి మందు.

**స్కూల్ ఫోబియా : 5%** పిల్లల్లో స్కూల్ ఫోబియా ఉంటుంది. క్రొత్త వాతావరణం, క్లాసు రూములో కూర్చొని చదవడం, ఇంటికి దూరంగా ఉండడం, ఫ్రెండ్స్ కామెంట్స్, టీచర్ల పనిష్మెంటు వంటి అనేక కారణాలతో తలనొప్పి, కడుపునొప్పి, వికారం, మైకం అంటూ స్కూల్‌కి పోకుండా ఎగరకొడతారు. దీనివల్ల వీరిలో ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, చదువులో వెనకబడి పోవడం, టెన్షన్ వంటి సమయలతో బాధపడతారు. కాబట్టి వారికి ముందే టాయిలెట్ ట్రైనింగ్ ఆహారం వారంతట వారే తినడం, చదువు పట్ల ఆసక్తి రేకెత్తించేలా నచ్చచెప్పడం ప్రీ స్కూల్‌లోనే అలవాటు చేస్తే ఏ సమస్య ఉండదు. తిట్టి, కొట్టి బలవంతం చేసేకొద్ది పిల్లలు మొండికేస్తారు.



**కాల్కేరియా కార్బ్:** వీరికి తెలివితేటలున్నా బద్ధకం, ఏకగ్రతాలోపం వల్ల క్లాసులో ఇచ్చిన హోమ్‌వర్క్ మెల్లగా పూర్తిచేస్తారు. బస్సు ప్రయాణం, స్కూల్ వాతావరణం నచ్చదు.వారి పనులు తోందరగా చేయాలని ఒత్తిడి చేస్తే మొండిగా తయారవుతారు.

**లైకోపొడియా :** కొత్త చోటన్నా, కొత్త మనుషులన్నా భయం, స్కూల్‌కి వెళ్ళాలంటే భయంతో ఏడ్చి హడావిడి చేసే పిల్లలు, మూతి ముడుచుకొని చిరాకుగా ఉంటారు సున్నితమైన చురుకైన పిల్లలు ఎప్పుడూ తల్లికొంగు పట్టుకొని తిరుగుతారు.

**బైరాట్రాకార్బ్:** ఏకాగ్రతాలోపం, జ్ఞపకశక్తి తక్కువ. కొత్తవాళ్లన్నా, కొత్తచోటన్నా భయం, సిగ్గు, పిరికి తనంతో దాక్కొంటారు. స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, చదువు సరిగా అబ్బని వారికిది మంచిమందు.

**బిస్మత్ :** పిల్లలు ఇంట్లో వాళ్లని వదిలి స్కూల్‌కి వెళ్ళాలంటే భయం, అజీర్ణవ్యాధితో కూడిన తలనొప్పి వస్తుంది. విరేచనాలు, తలత్రిప్పు, నిస్త్రాణతో ఏడిసి పడుకుంటారు. కారణాన్ని బట్టి పిల్లలకి నచ్చచెప్పి స్కూల్ వాతావరణాన్నికి అలవాటు చేయాలి. □

# గ్యాస్‌స్టౌవ్‌తోనూ సమస్యే..

ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం వరకూ మన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలుగుతూ ఉండాల్సిందే. అయితే గ్యాస్ స్టవ్ వెలిగించి, వంటచేసేటప్పుడు దాన్నుంచి వెలువడే నానో పార్టికల్స్ మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగించే ప్రమాదం ఉందని పర్డ్యూ యూనివర్సిటీ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. అధిక సంఖ్యలో గాల్లోకి విడుదలయ్యే ఈ నానో పార్టికల్స్ మనలో, ముఖనయంగా పిల్లల్లో ఆస్తమా లాంటి అనేక రకాల జట్టులకు కారణమవుతున్నాయట. ఈ ప్రయోగం కోసం ఓ చిన్న ఇంటిని ఏర్పాటు చేసుకుని, అందులో రోజు వారీ పనలు చేశారట. ఇంట్లో సెన్సార్లను అమర్చి, గాలి నాణ్యతను నిశితంగా పరిశీలించారట. కారు పొగగొట్టం నుంచి విడుదలయ్యే కాలుష్యం కంటే 10-100 రెట్లు ఎక్కువగా ఏరోసాల్ నానో క్లస్టర్స్ ఈ మంట వల్ల విడుదలవు తాయట. కంటికి కనిపించని ఇవి, శ్వాసకోశ వ్యవస్థలోకి తేలిగా చేరి, వాటి పనితీరుని దెబ్బతీస్తాయట. కేవలం 20 నిమిషాలు నీళ్ళు చాలు.. ట్రిలియన్ల కొద్దీ పరమాణువులు బహిర్గతమవుతాయట. అందుకే వంట చేసేటప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తప్పనిసరిగా ఆన్ చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అది లేని సమయంలో వంట గదిలోకి గాలీ, వెలుతురూ వచ్చేలా చూసుకోవాలి. లేదా విండో ఫ్యాన్, ఎయిర్ ఫిల్టర్ లాంటివి ఉపయోగిస్తే మేలు □



# రాముని పాలనలో..



త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి పరిపాలనా కాలంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచేదంటారు. ఆ విషయాన్ని బలపరిచే ఉదంతాలు అనేకం రామాయణ మహాకావ్యంలో చూస్తాం. ఆదికవి వాల్మీకి విరచిత సంక్షిప్త రామాయణంలో నపుత్ర మరణం కించిద్రక్ష్యం పురుషాఃక్వచిత్ అన్నారు. రామరాజ్యంలో తండ్రి కంటే ముందు పుత్రులు మరణించడం అన్నది లేదు. రషివాక్యం సత్యదూరం కాదు కదా!

నిర్దస్యుర భవల్లోకో నానర్థం కశ్చిదస్పృశత్
నచస్మవృద్ధా బాలానాం ప్రేత కార్యాణి కుర్వతే

వాల్మీకి రామాయణం యుద్ధకాండలోని ఈ శ్లోకానికి రామరాజ్యంలో దొంగలు లేరు. పిల్లలకు ప్రేతకార్యం చేసే అవసరం ఎన్నడూ ఎక్కడా కలగలేదు అనేది భావం. ఆ కాలంలో ప్రజలెవ్వరినీ అకాలమృత్యువు హరించలేదంటూ తలసీదాసు రామాయణంలోనూ లిఖితమైంది. కంకంటి పాపరాజు ఉత్తర రామాయణంలో సుతులు లేక కలంగు సుదతు లెక్కడ లేరు అంటూ భరతుడు శ్రీరామచంద్రుడికి తెలియ జేయడం కనిపిస్తుంది. ఇందులోనే ధర్మాభిదానమంత కదు నిక్కమొనర్చె ముదుసల్లనైనను గడియబోక అనే ప్రయోగం ఉంది. రామరాజ్యంలో ప్రజలెవ్వరూ బాధపడలేదు. లోకం ధర్మబద్ధంగా నడిచింది. అకాల మరనాలు సంభవించవు అనేది భావం. □



ఆధ్యాత్మికం

# కాకరతో కేన్సర్ దూరం!



**కాకరకాయ అనగానే అబ్బో చేదు అనేస్తాం. కానీ ఇందులో ఉన్న పోషకాల విలువ తెలిస్తే మాత్రం ఔరా అనడం ఖాయం. మరి అవి మీకందించే ప్రయోజనాలేంటో చూద్దామా.**

- రక్తంలోని చక్కెర స్థాయిరలను అదుపులో ఉంచడంలో కాకరకాయ ఔషధంలా పనిచేస్తుంది. అలానే పొటాషియం రక్తపోటు సమస్య రానివ్వదు. ఐరన్, ఫోలిక్ యాసిడ్‌లు హృద్రోగాలను దూరం చేస్తాయి. ఇందులోని విటమిన్లు, ఐరన్, జింక్ వంటివి పోషకాల లేమిని తీరుస్తాయి.
- ఇందులోని యాంటీఆక్సిడెంట్లు ఎ,సి విటమిన్లు, జింక్, బయోటిన్ వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మెరిసేలా చేస్తాయి. ముఖంపై వృద్ధాప్య ఛాయలను త్వరగా రానివ్వవు.
- కాకరకాయలో తక్కువ కెలొరీలు ఉండి, పీచుమెండుగా ఉండటంతో తిన్న వెంటనే కడుపునిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయదు. జీర్ణశక్తి మెరుగుపడి, అధిక బరువు అదుపులోకి వస్తుంది.
- వ్యాధికారకాలైన వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడే శక్తినిచ్చే యాంటీ ఆక్సిడెంట్లు కాకరలో పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక కణాల పెరుగుదలను అడ్డుకోవడంతో పాటు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లను రానివ్వవు. □

# ఐపిఎల్‌కు వీళ్లు చాలా స్పెషల్

## అందరి కళ్లు వారిపైనే



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** మండు వేసవిలో కోట్ల మంది క్రికెట్ అభిమానులను ఉత్కంఠభరింతంగా, అలరించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజన్ 17 హై టెన్షన్ జట్ల మధ్య ప్రారంభం అయింది. ముఖ్యంగా ఐపీఎల్ అంటే దుమ్ము రేపుతూ చెలరేగిపోయే ఇండియన్ క్రికెటర్లు ఈ సారి ఎలాంటి ఆటతీరు కనపరుస్తారో అని కోట్ల కళ్లు ఎదురు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ 17వ సీజన్‌లో ఇండియన్ టీమ్‌లో ప్రధానంగా కొందరు ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అటువంటి ఆటగాళ్ల గురించి తెలుసుకుంటే ఐపీఎల్‌లో అందరి చూపు మహేంద్రసింగ్ ధోనీ మీద ఉంటాయి. ఈ లెజెండ్‌కి ఇదే చివరి ఐపీఎల్ అన్న అనుమానలకు తోడుగా, చాలా కూల్‌గా తన కెప్టెన్సీ వదిలేసి మరింత షాక్‌కు గురి చేశాడు. ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో ధోనీని చూడలేమన్న భావనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు ఉన్నారు. ముఖ్యంగా ఇండియా ఫ్యాన్స్ ధోనీ కోసమే ఈ సారి చెన్నై మ్యాచ్‌లు చూస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక ముంబయ్ ఇండియన్స్ ఆటగాడు, టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మపైనే అభిమానులు ఎంతో ఆశలు పెట్టుకున్నారు. రికార్డు స్థాయిలో తమ జట్టుకు 5 టైటిళ్లు అందించిన రోహిత్‌ను కాదని ముంబై ఇండియన్స్ యాజమాన్యం ఈ సారి హార్ధిక్ పాండ్యాని కెప్టెన్‌ను చేశారు. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుండి పక్కన పెట్టడంతో నెట్టింట్లో మీమ్స్ బాగా వైరల్ అయ్యాయి. కానీ ప్రాక్టీస్‌లో అందరితో కలిసి పాల్గొనడం, ప్రధానంగా హార్ధిక్‌తో మామూలుగానే ఉండటంతో రోహిత్ మీద కెప్టెన్సీ తొలగింపు ప్రభావం ఏమీ లేదని అభిమానులు నమ్ముతున్నారు. కానీ మ్యాచ్‌లు జరిగే కొద్దీ రోహిత్ శర్మ వ్యవహారం ఎలా ఉంటుందనేది మాత్రం. ఆసక్తికర అంశంగా తయారయింది. మరోపక్క టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టన్నుల కొద్దీ పరుగులు తీసిన రికార్డు ఉన్నా చాంపియన్‌గా నిలవలేదనే లోటు బెంగుళూరు ఆటగాళ్లతో పాటు, అభిమానులను కలవరపరుస్తోంది. దీంతో ఈ సారి ఎలాగైనా కప్ కొడతాం, అందుకు ఏం చేయాలో అంతా చేస్తాం అన్న విరాట్ మాటలతో, అలాగే బెంగుళూరు అమ్మాయిలు విమెన్ టైటిల్ సాధించడంతో మరి మెన్స్ క్రికెట్ టీం ఏం చేస్తుందో అన్న చర్చ ఊపందుకుంది. ఈ పరిస్థితుల్లో రాయల్ చాలెంజర్స్ ఈ సారి మరింత కసిగా కప్ వేటలో బిరిలోకి దిగనుందనేది అర్థమవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే అభిమానుల కళ్లు విరాట్‌తో పాటు, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మీద ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. కాగా గత ఏడాది రోడ్డు ప్రమాందంలో గాయపడి కోరుకుని ఈ ఐపీఎల్‌కి అందుబాటులోకి వచ్చిన రిషబ్ పంత్ ఈ సారి ఎట్రాక్షన్ ప్లేయర్‌గా ఉన్నాడు. వికెట్ కీపర్‌గా తన ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి కలుగుతోంది. దాదాపు 15 నెలలు క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ ప్రాక్టీస్‌లో ఫిట్‌గానే కనిపించాడు.

అలాగే ముంబై పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మళ్లీ లీగ్‌లో కనపించనున్నాడు. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో దుమ్ము రేపే ప్రదర్శన ఇచ్చిన ఈ రేసుగుర్రం ఈసారి ముంబయ్‌కి బలం అవ్వనున్నాడు. ఇక కోల్‌కతా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, గాయంతో గతంలో లీగ్ మధ్యలో దూరమైన కేఎల్ రాహుల్ ఈ సారి అందుబాటులోకి రావడంతో అందరి కళ్లూ అతనిమీదే ఉన్నాయి. వీరితో పాటు అందరి చూపు ముఖ్యంగా టీమిండియా సెలెక్టర్ల చూపు ఉన్న ఆటగాళ్లు జితేశ్ శర్మ, సంజు శాంసన్‌లు ఉన్నారు. టీ-20 ప్రపంచ కప్‌నకు రిషబ్ పంత్ పూర్తి ఫిట్‌నెస్ సాధించని పక్షంలో పంజాబ్ కింగ్స్‌కు ఆడుతున్న జితేశ్ శర్మ, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ టీమిండియా వికెట్ కీపర్ల జాబితాలోముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే పంత్ గైర్హాజరీలో కొన్ని మ్యాచ్‌లు ఆడిన జితేశ్, సంజూ ఈ ఐపీఎల్ ప్రదర్శనని బట్టి టీమిండియా ప్రపంచ కప్ విమాన మెక్కే ఆటగాళ్లలో ముందుంటారు.



## టీమిండియాలో వికెట్‌కీపర్ కోసం

# ఆరుగురు పోటీ

### ఐపిఎల్‌లో చూపిన ప్రతిభతోనే వరల్డ్ కప్‌కు ఎంపిక

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** క్రికెట్ లవర్స్ ఎంతగానే ఎదురు చూస్తున్న అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్ 17 ప్రారంభమైంది. ఈ టోర్నీ క్రికెట్ అభిమానులకు పూర్తి స్థాయిలో ఎంటర్‌టైన్మెంట్ అందించనుంది. అయితే దీని తర్వాత కూడా ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూన్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ20 ప్రపంచ కప్ ప్రారంభం నుంది. అయితే అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్‌లో చూపిన ప్రతిభ ఆధారంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) టీ20 వరల్డ్ కప్‌కు ప్లేయర్లను ఎంపిక చేయనుంది. అయితే వికెట్ కీపర్‌గా ఎవరికి అవకాశం వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. దీనికిగాను ఆరుగురు ప్లేయర్లు పోటీ పడుతున్నారు. వీరిలో రిషబ్ పంత్, ఇషాన్ కిషన్, జితేష్ శర్మ, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, సంజూ శాంసన్‌లు ఈ స్థానం కోసం పోటీపడుతున్నారు. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు టీమిండియా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్ట్రాంగ్ ప్లేయర్లను ఎంపిక చేస్తుంది. కానీ వికెట్ కీపర్ స్లాట్ ఫిల్ చేయడమే కష్టంగా మారుతుంది. మే 2వ తేదీతో టీ 20 వరల్డ్‌కప్ సెలక్షన్ పూర్తవుతుంది. అయితే సెలక్టర్ల దృష్టిలో పడాలంటే వికెట్ కీపర్ బ్యాటర్లు అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్-2024లో అద్భుతమైన కీపింగ్ స్కిల్స్‌ను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఒక్క అవకాశం వీరిలో ఎరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా రిషబ్ పంత్ బెస్ట్ వికెట్ కీపర్ అని చెప్పుకోవచ్చు. యాక్సిడెంట్ తర్వాత కొన్ని నెలుగా క్రికెట్‌కు దూరమైన ఈ టాలెంటెడ్ ప్లేయర్ ఐపీఎల్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ కమ్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. లీగ్‌లో పంత్ ఆట తీరును బట్టి అతన్ని టీ 20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసే అవకాశం ఉంది. సెలక్టర్లు వికెట్ కీపర్ స్థానం కోసం మరికొంత మందిని కూడా పరిశీలిస్తున్నారు. వారిలో జితేష్‌శర్మ ఒకరు. ఈ ప్లేయర్‌కు ఇటీవల టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడిన అనుభవం ఉంది. సంజు శాంసన్, ధృవ్ జురెల్ కూడా ఈ స్థానం కోసం పోటీ పడుతున్నారు. కానీ వారిని తీసుకుంటారా లేదా అనే దానిపై అనిశ్చితి నెలకొంది. వీరిద్దరిలో వరల్డ్ కప్ మ్యాచ్‌ల్లో ఎవరు ఆడాలనేది రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ నిర్ణయిస్తాడు. అదే జట్టులో వికెట్ కీపర్ ధృవ్ జురెల్‌కూడా ఉన్నాడు. జురెల్ ఎంత వరకూ వికెట్ కీపర్‌గా ఆడతాడనే సందేహం ఉంది. ఎందుకంటే ఈ టీమ్‌లో శాంసన్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తాడు.

ఫలితంగా అంతర్జాతీయ ప్రీమియర్ లీగ్ సమయంలో జురెల్ వికెట్, కీపింగ్ స్కిల్స్ చూపించే అవకాశం రాకపోవచ్చు. మరో పోటీదారుడు కెఎల్ రాహుల్ గాయం నుండి పూర్తిగా కోలుకోవాల్సిన అవసరం ఉంది. అతడు ఐపీఎల్ ఆడేందుకు ఫిట్‌గా ఉన్నా, కీపింగ్ చేయవద్దని వైద్యులు చూచించడంతో తన ప్రయత్నాలు ఎంత వరకూ నెరవేరతాయనేది సందిగ్ధమే అవుతుంది. డీల్ ఆర్డర్ ఆప్షన్లు టీ20 వరల్డ్ కప్‌కు మిడిల్‌ఆర్డర్ సెలక్షన్ కూడా మేనేజ్‌మెంట్‌కు సవాలుగానే ఉంది. టాప్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ ఆడవచ్చు. వికెట్ కీపర్‌కూడా బలమైన మిడిల్ లేదా లోయర్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ అయిఉండాలి. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌ను ప్రపంచ కప్‌కు సెలక్ట్ చేసే అవకాశాలు బహు అరుదుగా ఉన్నాయి. ఎందుకంటే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డులో యాక్టివ్‌గా ఉండే ఆటగాళ్లకే ప్రాధాన్యతన ఉంటుంది.

## ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో

# రష్యా అథ్లెట్లపై నిషేధం



**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** పారిస్‌లో త్వరలో ప్రారంభం కాబోతున్న ఒలింపిక్స్ ఆరంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనకుండా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రష్యాతో పాటు, బెలారస్ అథ్లెట్లపై నిషేధం విధించింది. జూలై 26వ తేదీన జరిగే ఈ ప్రారంభ వేడుకల్లో అథ్లెట్ల పరేడ్‌ను గతానికి భిన్నంగా స్టేడియంలో కాకుండా సీన్ నదిలో నిర్వహించనున్నారు. వేలాది మంది అథ్లెట్లు ఐఫిల్ టవర్ దిశగా పడవలపై వెళ్తూ పరేడ్ చేయనున్నారు అయితే విశ్వక్రీడల్లో తటస్థ అథ్లెట్లుగా పాల్గొంటున్న రష్యా, బెలారస్ ప్లేయర్లను వీక్షకులుగా మాత్రమే అనుమతిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ స్పష్టం చేసింది. ఈ వేడుకల్లో ఆ రెండు దేశాల క్రీడాకారులను భాగస్వాములం చేయబోమని వెల్లడించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా ఈ రెండు దేశాలపై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిషేధం విధించినట్లు తెలిపింది. ఇక సస్పెండ్ చేసిన అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)తో రష్యా, బెలారస్ దేశాల జాతీయ సమాఖ్యలు సంబంధాలు తెంచుకోవాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సూచించింది.



## బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రౌండ్‌లో

# సింధు ఓటమి

**హైదరాబాద్, మార్చి 22, ప్రభాతవార్త:** స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ క్రీడాకారిణి పివీ సింధు రెండో రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఉమెన్స్ సింగిల్స్ రెండో రౌండ్‌లో సింధు 21-16, 19-21, 16-21 తేడాతో జపాన్ షట్లర్ టోమోకా మియాజాకి చేతిలో పరాజయం పాలైంది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో పోరాడి ఓడింది. తొలి గేమ్‌ను నెగ్గి శుభారంభం చేసిన ఆమె చివరి రెండు గేమ్‌లను కోల్పోయింది.

నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రత్యర్థిని నిలువరించలేకపోయిన సింధు మ్యాచ్‌ను జపాన్ క్రీడాకారిణికి సమర్పించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. రెండో రౌండ్‌లో ప్రియాన్ష్ 21-14, 21-13 తేడాతో చైనా ఆటగాడు లీ లాంక్సీని చిత్తు చేశాడు. మరో షట్లర్ కిరణ్ జార్జ్ 21-18, 21-19 తేడాతో జపాన్‌కు చెందిన టకుమా ఒబయాషిపై గెలుపొంది రెండో రౌండ్‌కు చేరుకున్నాడు.

ఉమెన్స్ డబుల్స్‌లో గాయత్రి గోపిచంద్-ట్రీసా జాలి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. రెండో రౌండ్‌లో గాయత్రి జోడీ 21-10, 21-12 తేడాతో మరో భారత జంట ప్రియా-శ్రుతిపై గెలుపొందింది. మరో భారత జంట తనీషా క్రాస్టో-అశ్విని పొన్నప్ప జోడీకి రెండో రౌండ్‌లోనిరాశ తప్పలేదు. జపాన్‌కు చెందిన రుయ్ హిరోకామి-యునా కాటో జోడ చేతిలో 21-17, 21-16 తేడాతో అశ్విని జోడీ పరాజయం పాలైంది.

# 8.3%గా భారత్ ఆర్థికవృద్ధి

### నీతి ఆయోగ్ మాజీ సిఇఒ

**న్యూఢిల్లీ, మార్చి 22:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ రానున్న కాలంలో జపాన్, జర్మనీ దేశాలను దాటిమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలుస్తుందని నీతి ఆయోగ్ మాజీ సిఇఒ అమితాబ్‌కాంత్ చెప్పారు. వచ్చే ఐదేళ్ల లో భారత్ వృద్ధిపెరుగుతూనే ఉంటుందన్నారు. భారత్ ఆర్థికవృద్ధి గడచిన మూడు త్రైమాసికాలలో 8.3శాతంగా ఉందని ఐఎంఎఫ్ స్వయంగా వెల్లడించిందని కాంత్ అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ఆర్థిక విస్తరణకు గాను వచ్చే దశాబ్దకాలంలో భారత్ 20శాతం వాటాను సమకూరుస్తుందని అన్నారు. 2047 నాటికి భారత్ 35 లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారేందుకు దక్షిణాది భారత్ కూడా కీలకం అవుతుందన్నారు. ఇందుకుగాను భారత్ ముందుగా నైపుణ్య శిక్షణ, సామర్థ్యం పెంపుపై దృష్టిసారించిందన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ 30శాతం నైపుణ్యం ఉన్న మానవవనరులను అందిస్తోందన్నారు. 2047 నాటికి మరింత పెరుగుతుందని, భారీ కంపెనీలు భారత్‌లో మరింతవృద్ధి నమోదుచేయడంతోపాటు



ఎంఎస్ఎంఇలు, ఎస్ఎంఇలకు కూడా చేదోడువాదోడుగా నిలుస్తాయని, పరిశోధన అభివృద్ధి రంగం మరింతగా పెరుగుతుందని జిడిపిలో ప్రస్తుతం ఉన్న 0.7శాతం నుంచి కనీసం 2.5 నుంచి మూడుశాతం వరకూ వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. భారత్‌లో ప్రస్తుతం అమలవుతున్న జిఎస్టీ వల్ల భారీ డివిడెండ్లు అంటే ఆదాయవనరులు అందుతున్నాయన్నారు. అలాగే దివాలా స్మృతిని అమలులోకి తీసుకువచ్చామని, రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ చట్టంవల్ల ఇన్వెస్టర్లకు భద్రత పెరిగిందని అన్నారు. అంతేకాకుండా ఈ చట్టంవల్ల రియాల్టీలో క్రమశిక్షణ, క్రమబద్ధీకరణ పెరుగుతూ వచ్చిందని మాజీ సిఇఒ వెల్లడించారు.

# ఐటి కంపెనీలకు యాక్సెంచర్ షాక్

**వాషింగ్టన్, మార్చి 22:** యుఎస్ ఆధారిత టెక్ దిగ్గజం యాక్సెంచర్ ఆర్థిక అనిశ్చితి కారణంగా 2024 ఆర్థిక సంవత్సరానికి తన రాబడి అంచనాను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. సవరణ ఫలితంగా ప్రీమార్కెట్ ట్రేడింగ్ షేర్లలో 5.6శాతం క్షీణత ఏర్పడింది. గతంలో 2024 కాలానికి కంపెనీ తన వృద్ధిని 2-5శాతంగా అంచనా వేయగా, ప్రస్తుతం దానిని 1-3 శాతం మధ్యకు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. ఆర్థిక అనిశ్చితులతో క్లయింట్లు కన్సల్టింగ్ సేవలపై ఖర్చులను తగ్గించే సవాలుతో కూడిన పరిస్థితుల మధ్య తాజా గ్రోత్ అంచనాల సర్దుబాటు నెలకొంది. ప్రస్తుతం యాక్సెంచర్ ఐటి కన్సల్టింగ్ సేవల్లో దిగజారిన డిమాండ్‌తో పోరాడుతోంది. దీనికి తోడు ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణ పరిస్థితుల దృష్ట్యా సెంట్రల్ బ్యాంకులు అధిక వడ్డీరేట్లను కొనసాగించడంతో తీవ్రమైన పరిస్థితులను చూస్తున్నాయి. టెక్ పరిశ్రమలో డీల్స్ మందగించడంతో యాక్సెంచర్ ఉద్యోగుల తొలగింపులను ప్రారంభించింది. ఉద్యోగులకు తొలగింపుల పరిహారం ఈ యేడాది 450 మిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కంపెనీ అంచనా వేస్తోంది. గత యేడాదిలో ఇది 1.1 బిలియన్ డాలర్లుగా ఉన్న విషయం విదితమే. ఈ సమయంలో కంపెనీ దాదాపు 19వేల మంది ఉద్యోగులను తగ్గించింది. ఇక దేశీయ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కూడా ఈ యేడాది ప్రారంభంలో నిరుత్సాహకమైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు వెచ్చిస్తున్న ఖర్చులో తిరోగమనాన్ని ప్రతిబింబిస్తుంది. గత ఆరు త్రైమాసికాలుగా పరిశ్రమ వృద్ధి క్షీణిస్తున్నట్లు బైర్డ్ ఈక్విటీ విశ్లేషకులు గుర్తించారు. యాక్సెంచర్ మళ్లీ బలమైన వృద్ధి బాట పెట్టేందుకు కొన్ని సంవత్సరాలు అవసరమయ్యే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఇతర భారతీయ టెక్ కంపెనీల పరిస్థితులు కూడా కష్టతరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రఖ్యాత టెక్ కంపెనీల భవిష్యత్తు ఆర్డర్ బుక్ చాలా వీక్ గ్రోత్ కలిగి ఉన్నాయి. యాక్సెంచర్ కొత్త బుకింగ్‌లు రెండవ త్రైమాసికానికి 2శాతం క్షీణించి 21.58 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ విభాగం నుంచి వచ్చే ఆదాయం సంవత్సరానికి 8శాతం తగ్గింది.




## ఎన్‌ష్యూజ్ సొల్యూషన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 22:** ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్స్ ఐపిఒ ర్యాలీ చేసింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇలో రూ.115కి లిస్టయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత కంపెనీ షేర్లు ఇంట్రాడేలో గరిష్టంగా ఒక్కోటి రూ.120 మార్కుకు చేరాయి. ఇంట్రాడేలో ఈ షేరు 2శాతానికిపైగా క్షీణించి రూ.12 మార్కుకు పడిపోయాయి. ఎన్‌ఫ్యూజ్ సొల్యూషన్ లిమిటెడ్ ఐపిఒ తాజా ఇష్యూ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.22.44 కోట్లుగా ఉంది. ఐపిఒ కోసం కంపెనీ 23.38 లక్షల తాజా షేర్లను జారీ చేసింది. మార్కెట్లో జాబితా చేయబడిన ఐపిఒ మార్చి 15 నుంచి 19 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కోసం తెరిచి ఉంది. ఈ క్రమంలో ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.91-96గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200 షేర్లుగా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కొనుగోలు కోసం రూ.1,15,200 వెచ్చించారు. మార్చి 14న యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.6.37 కోట్లను విజయవంతంగా సమీకరించింది. 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ సమయంలో ఐపిఒ మొత్తంగా 400 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది.




# వాణిజ్యం

## రూ.9.4 లక్షల కోట్ల ఆపిల్ సంపద ఆవిరి!

**వాషింగ్టన్, మార్చి 22:** స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో ఏకఛత్రాధిపత్యంతో అపారలాభాలు గడిస్తున్న ఆపిల్‌పై వివిధ దేశాలు కన్నెర్ర చేస్తున్నాయి. మార్కెట్‌లో పోటీ అనేదే లేకుండా గుత్తాధిపత్యం కొనసాగిస్తున్నందుకు ఆపిల్‌పై యాంటీ ట్రస్ట్ చట్టాల ఉల్లంఘన కింద అమెరికా న్యాయశాఖ కేసు దాఖలు చేసింది. ఇప్పటికే ఐరోపా దేశాల్లో ఇలాంటి కేసులు ఎదుర్కొంటున్న ఆపిల్‌కు సొంత దేశంలో కూడా ఇదే పరిస్థితి ఎదురవడంతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఆపిల్ ఇన్వెస్టర్లలో టెన్షన్ పెరుగుతుండడంతో కంపెనీ షేరు ధర భారీగా తగ్గింది. ఆపిల్ షేరు 4.1శాతం మేర క్షీణించడంతో దాని మార్కెట్ విలువలో 113 బిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.9.41 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయాయి. ఫలితంగా ఈ యేడాది ఇప్పటివరకు నష్టాలు 11శాతానికి చేరుకున్నాయి. మూడు లక్షల కోట్ల సంపదతో ఒకప్పుడు ప్రపంచంలో అత్యంత విలువైన సంస్థగా పేరు పడ్డ ఆపిల్ తాజాగా నాస్‌డాక్, ఎస్అండ్‌పి సూచీల్లో నిరాశాజనకంగా కనిపించింది. తాజాగా అమెరికా న్యాయశాఖ ఆపిల్‌పై సంచలన ఆరోపణలు చేసింది. మార్కెట్‌పై గుత్తాధిపత్యంలో కస్టమర్ల నుంచి డబ్బులు దండుకుంటోందని ఆరోపించింది. 'ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగనిస్తే మార్కెట్‌పై ఆపిల్ పట్టు మరింత బిగుసుకుంటుంది. కంపెనీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నందుకు కస్టమర్లు అధిక ధరలు చెల్లించే పరిస్థితి రాకూడదు' అని న్యాయశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. తన గుత్తాధిపత్యం ఆధారంగా ఆపిల్ కస్టమర్లు, డెవలపర్లు, కంటెంట్ క్రియేటర్లు, ఆర్టిస్టులు, పబ్లిషర్లు, చిన్న వ్యాపారుల నుంచి అధిక మొత్తం వసూలు చేస్తోందని అమెరికా ప్రభుత్వం ఆరోపించింది. మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం, యాప్ స్టోర్ ద్వారా ఆపిల్ అద్భుత లాభాలు గడిస్తోంది. డెవలపర్ల నుంచి యాప్ స్టోర్ 30 శాతం వరకూ కమిషన్ వసూలు చేస్తోంది.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడుదుడుకుల మధ్య లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ సూచీలపై ప్రభావం చూపించాయి. అటు ఐటి షేర్లలో నష్టాలు మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీశాయి. శుక్రవారం ఉదయం 72,231 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ కాసేపటికే 72,172 పాయింట్లకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్న సూచి ఒక దశలో 73వేల మార్క్‌ను దాటింది. ఆ తర్వాత మళ్లీ అమ్మకాల ఒత్తిడికి గురైంది. చివరికి 190.75 పాయింట్లు పెరిగి 72,831.94 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.80 పాయింట్లు పెరిగి 22,096.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 72,172పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.34 పైసలు క్షీణించి రూ.83.47గా ముగిసింది. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్ రంగాల సూచీలు రాణించాయి. ఐటి షేర్లు 2శాతానికిపైగా కుంగాయి. నిఫ్టీలో యుపిఎల్, మారుతి సుజుకి, హీరో మోటార్స్, బజాజ్ ఆటో, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, ఇన్ఫోసిస్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టిసిఎస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## స్పైస్‌జెట్ క్రెడిట్ సూయిస్ బకాయిలు చెల్లింపు

**ముంబై, మార్చి 22:** దేశీయ విమాన సంస్థ స్పైస్‌జెట్ తన బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ బ్యాంకు శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. బ్యాంక్ రిక్వెస్ట్ మేరకు ఈ కేసు విచారణను జులై నెలాఖరుకు వాయిదా వేసింది. ఈ వివాదం నవంబర్ 2011 నాటి నుంచి సాగుతుంది. అప్పటి కళానిధి మారన్ యాజమాన్యంలోని స్పైస్‌జెట్, ఎస్ఆర్ టెక్నిక్స్‌తో 10 సంవత్సరాల ఎయిర్ క్రాఫ్ట్ సర్వీసింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. అయితే ఒప్పందం ప్రకారం చెల్లింపులను స్వీకరించడానికి అన్ని హక్కులను క్రెడిట్ సూయిస్‌కు అప్పగించగా, స్పైస్‌జెట్ దాదాపు రూ.200 కోట్లకుపైగా చెల్లింపులు చేయకపోవడంతో సూయిస్ బ్యాంకు పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసులో భాగంగా గత విచారణలో చెల్లింపులను ఆలస్యం చేయవద్దని కోర్టు స్పైస్‌జెట్‌ను ఆదేశించింది. అయితే కోర్టు ఆదేశాలను సంస్థ ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగా పాటించడం లేదని ఆరోపిస్తూ ధిక్కార చర్యలను తీసుకోవాలని క్రెడిట్ సూయిస్ మార్చి 2023లో పిటిషన్ దాఖలు చేసింది. ఫిబ్రవరి 15 నాటికి చెల్లించాల్సిన 15 మిలియన్ డాలర్లలో 13.75 మిలియన్ డాలర్లు మాత్రమే అందుకున్నట్లు క్రెడిట్ సూయిస్ కొద్ది కాలం క్రితం కోర్టుకు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న బకాయిలను మార్చి 15 లోగా చెల్లించాలని కోర్టు ఎయిర్ లైన్‌ని ఆదేశించగా, తాజాగా స్పైస్‌జెట్‌బకాయిలను క్లియర్ చేసిందని క్రెడిట్ సూయిస్ సుప్రీంకోర్టుకు తెలపడం విశేషం.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.